


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :222 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 15 - ఫబ్రవరి - 2026

## జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామన్న జనసేన



330కి పైగా అభ్యర్థులు తెలంగాణలో బరిలో నిలిచారన్న జనసేన

భవిష్యత్తు ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతామని వ్యాఖ్య

హైదరాబాద్ : తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో రెండు చోట్ల గెలవడం సంతోషకరమని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని జనసేన పార్టీ తెలంగాణ విభాగం ప్రకటించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో జనసేన ఉనికిని చాటుకున్న విషయం తెలిసిందే. ఆ పార్టీ రెండు చోట్ల విజయం సాధించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలలో 330 పైగా అభ్యర్థులు పోటీలో నిలిచారని తెలిపారు. మిగతా..2లో

## నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లను మేమే కైవసం చేసుకుంటాం



కొత్తగూడెం కార్పొరేషన్ విషయంలో సరైన నిర్ణయం తీసుకుంటామన్న మహేశ్ గౌడ్

ఈ ఎన్నికలు కవితకు సంతోషాన్ని ఇచ్చి ఉంటాయని వ్యాఖ్య

రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభావం ఉండదన్న పీసీసీ ప్రెసిడెంట్

హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఎన్నికల ఫలితాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంతృప్తిని వ్యక్తం చేశారు. నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లను కూడా తామే కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొత్తగూడెం కార్పొరేషన్ విషయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఈరోజు సమావేశమవుతానని... ఈ భేటీలో కార్పొరేషన్లపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ ఎన్నికలు కల్వకుంట్ల కవితకు సంతోషాన్ని ఇచ్చి ఉండవచ్చని మహేశ్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రోజురోజుకు పతనమవుతోందని... మిగతా..2లో

## తెలంగాణ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు



- మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తమకు సంతోషాన్ని ఇచ్చాయన్న కవిత
- ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకున్నామన్న జాగృతి అధ్యక్షురాలు
- తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తామని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంతోషాన్ని వ్యక్తం చేశారు. కవిత మద్దతుదారులు పలు ప్రాంతాల్లో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఆమె జాతీయ మీడియాతో మాట్లాడుతూ... భవిష్యత్తులో మిగతా..2లో

## మంత్రులు, కాంగ్రెస్ సీనియర్ నేతలతో
# సీఎం రేవంత్ రెడ్డి భేటీ

- మంత్రులతో జూబ్లీహిల్స్ క్యాంపుకార్యాలయంలో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి
- కార్పొరేషన్లు, మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలపై చర్చ
- మేయర్, చైర్మన్ పీఠాల కైవసానికి కార్యాచరణపై నేతలకు దిశా నిర్దేశం




హైదరాబాద్: : తెలంగాణ మున్సిపల్, కార్పొరేషన్ల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో తదుపరి కార్యచరణపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. ఈ క్రమంలోనే మంత్రులు, సీనియర్ నేతలతో జూబ్లీహిల్స్ లోని క్యాంపు ఆఫీస్ లో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేషన్లు, పురపాలక సంఘాల ఫలితాలపై చర్చిస్తున్నారు. హంగ్ వచ్చిన పురపాలికలను చేజిక్కించుకునేందుకు ఎలాంటి వ్యూహాలు అనుసరించాలి అనే దానిపై ప్రధానంగా చర్చిస్తున్నారు. మేయర్ , ఛైర్మన్ పీఠాలు కైవసం చేసుకునేందుకు సంబంధించిన కార్యచరణపై ఆయన నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఎక్స్ అఫీషియో ఓటర్ల నమోదుపై ప్రజాప్రతినిధులకు సీఎం సూచనలు చేయనున్నట్లుగా తెలుస్తోంది.

## కుట్రలు చేస్తే... మీ అందరినీ
# రాజకీయ సమాధి చేస్తా




- కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీదే అన్న బండి సంజయ్
- మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటున్నాయని మండిపాటు
- ఆ రెండు పార్టీలు ఒకటే అనే విషయం కరీంనగర్ వేదికగా బయటపడుతోందని విమర్శ

హైదరాబాద్: కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు ఒకటేనని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఆ మూడు పార్టీలకు ప్రేమికుల రోజు శుభాకాంక్షలు

## అమెరికా ఒప్పందంపై ప్రధాని, మంత్రులు భ్రమలు కల్పిస్తున్నారు




- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై మరోసారి రాహుల్ విమర్శలు
- వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆరోపణ
- ప్రధాని, ఆయన మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని విమర్శ
- ఎక్స్‌లో వీడియో విడుదల చేసిన రాహుల్

ఢిల్లీ : అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ,

## ఉగ్రదాడులకు కాంగ్రెస్
# జవాబివ్వలేదు
### మోదీ ప్రభుత్వం వాళ్ల ఇంటికెళ్లి కొట్టింది

- కాంగ్రెస్ పాలనలో ఉగ్రదాడులకు సరైన సమాధానం దొరకలేదు
- మోదీ ప్రభుత్వం హయాంలో సర్జికల్ స్ట్రైక్స్ , ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదులకు గట్టి సమాధానం చెప్పారు



ఢిల్లీ : కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఉగ్రదాడులకు సరైన సమాధానం దొరకలేదని, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సర్జికల్ స్ట్రైక్స్ , ఆపరేషన్ సిందూర్ తో ఉగ్రవాదులకు గట్టి సమాధానం చెప్పిందని వ్యాఖ్యానించారు. 2019 ఫిబ్రవరి 14 జరిగిన పుల్వామా ఉగ్రదాడిని ఉటంకిస్తూ, ప్రతీకారం తీర్చుకునే కొత్త సంప్రదాయానికి మోదీ శ్రీకారం చుట్టారని షా పేర్కొన్నారు. మిగతా..2లో




## శ్రీశైలంలో పాగాలంకరణ సేవ




- బ్రహ్మోత్సవాల్లో భాగంగా పాగాలంకరణ క్రతువు
- పాగాలంకరణతో దర్శనమిచ్చే మల్లన్న ఆలయానికి నమస్కరించుకొని భక్తుల ఆధ్యాత్మిక తన్మయత్వం

అమరావతి : శ్రీశైలం మహాక్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీశైలం మహాక్షేత్రంలో మల్లికార్జున స్వామి ఆలయానికి చేసే పాగాలంకరణ ప్రత్యేకమైనది. మల్లన్న పాగాలంకరణను వీక్షించి జన్మ ధన్యం చేసుకోవాలని శివ భక్తులు పరితపిస్తారు. ఆలయ విమాన గోపురం,






మొదటి పేజి తరువాయి

## మంత్రులందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ స్థాయిలో ఫలితాలు

మున్సిపాలిటీలకు కొత్త రూపం..
ఎన్నికల విజయం కేవలం ఆరంభం మాత్రమేనని, అసలైన అభివృద్ధి ఇప్పుడే మొదలవ్వాలని మంత్రులకు సీఎం సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు, మంత్రులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను, సంక్షేమ ఫలాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్నికలనూ ఎదుర్కోవాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అనిత

వాటికి బడ్జెట్ లో చేసిన కేటాయింపులను వివరించారు. బడ్జెట్ కేటాయింపులు: 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వివిధ సంక్షేమ పథకాలు, వివిధ కార్యక్రమాలకు నిధులు కేటాయించారు. ఎన్టీఆర్ భరోసా పథకానికి రూ.27,719 కోట్లు, దీపం 2.0 - రూ.2,601 కోట్లు, వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతుకి రూ.2,320 కోట్లు, స్త్రీశక్తి రూ.1,420 కోట్లు, వీకర్ సెక్షన్లకు సబ్సిడీ, ఉచిత విద్యుత్ - రూ.600 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలో రూ.450 కోట్లు, తల్లికి వందనం రూ.9,668 కోట్లు, స్త్రీ, శిశు సంక్షేమం రూ.4,581 కోట్లు, ఉపకారవేతనాలు రూ.3,836 కోట్లు, రూ.సమగ్ర శిక్ష 2,946 కోట్లు, రూ.ఉన్నత విద్య 2,566 కోట్లు కేటాయించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.2,161 కోట్లు, మన బడి, మన భవిష్యత్ రూ.1,500 కోట్లు, నైపుణ్యాభివృద్ధి రూ.1,232 కోట్లు, పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా రూ.707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర రూ.654 కోట్లు, యువత, క్రీడలకు రూ.438 కోట్లు, వీబీజీ రామ్‌జీకి రూ.8,365 కోట్లు, గృహ నిర్మాణం రూ.5,451 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవ రూ.4,000 కోట్లు, జల్‌జీవన్ మిషన్ రూ.4,000 కోట్లు, స్వచ్ఛభారత్ మిషన్ రూ.1,037 కోట్లు, ఆయుష్మాన్ భారత్ రూ.838 కోట్లు కేటాయించారు. వ్యవసాయ బడ్జెట్: వ్యవసాయ బడ్జెట్ ను శాసన మండలిలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శాసన మండలిలో ప్రవేశపెట్టారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు కేటాయించిన నిధులు, ప్రాధాన్యతలను వివరించారు. వ్యవసాయ అనుబంధ శాఖలకు బడ్జెట్ లో రూ.53,752.12 కోట్లు కేటాయించినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఆర్థిక, వ్యవసాయ బడ్జెట్లు ప్రవేశపెట్టాక మండలి సమావేశాలను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేస్తూ ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు ప్రకటించారు.

## కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుంది
## హస్తం పార్టీపై మోదీ విమర్శలు

మారిందని దుయ్యబట్టారు. అందుకే కాంగ్రెస్ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. అలాగే భయం గుప్పిట్లో ఉందన్నారు. అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ. 10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు.

## కుట్రలు చేస్తే... మీ అందరినీ రాజకీయ సమాధి చేస్తా

అని వ్యంగ్యంగా అన్నారు. కరీంనగర్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి ఎక్కువ స్థానాలు వచ్చినప్పటికీ... మేయర్ పీఠం దక్కించుకుంటామని కాంగ్రెస్, బీఆర్ఎస్ చెబుతున్నాయని... ఏ విధంగా దక్కించుకుంటాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రెండు పార్టీలు ఒకటే అనే విషయం కరీంనగర్ వేదికగా బయటపడుతోందని చెప్పారు. కరీంనగర్ మేయర్ పీఠం తమదేనని బండి సంజయ్ అన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేస్తే... కరీంనగర్ నుంచే యుద్ధాన్ని ప్రారంభిస్తానని హెచ్చరించారు. వారందరినీ రాజకీయ సమాధి చేస్తానని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ కార్యకర్తల శక్తి, దమ్ము మీకు తెలియదు అని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్లో బీజేపీకి కేవలం 13 సీట్లే వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంటెలిజెన్స్ విభాగం నివేదిక ఇచ్చిందని సంజయ్ తెలిపారు. అందుకే, ఈ విజయాన్ని ఇంటెలిజెన్స్ కే అంకితమిస్తున్నామని అన్నారు. మేయర్ పదవి కోసం గుంటనక్కలన్నీ ఏకమయ్యాయని మండిపడ్డారు. బీజేపీ సింహమని, సింగిల్ గానే వస్తుందని చెప్పారు. మరోవైపు, కరీంనగర్ కార్పొరేషన్లో మొత్తం 66 డివిజన్లు ఉండగా... బీజేపీ 30 డివిజన్లలో జయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ 14, బీఆర్ఎస్ 9 స్థానాలకే పరిమితమయ్యాయి. ఈ నెల 16న కార్పొరేటర్ల ప్రమాణస్వీకారం ఉంటుంది.

## జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామన్న జనసేన

మంచిర్యాల్ కార్పొరేషన్‌లో 34వ డివిజన్ నుండి జనసేన కార్పొరేటర్ అభ్యర్థి అగ్గు సాగర్ 31 ఓట్ల మెజార్టీతో, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలో 14వ వార్డు నుండి 29 ఓట్ల మెజారిటీతో ఆరూరి విజయలక్ష్మి నాగేశ్వరరావు విజయం సాధించారని తెలిపారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో పార్టీకి ఓటేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల కోసం పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, వీర మహిళలు అందరూ ఎంతో కష్టపడి పనిచేశారని అన్నారు. తక్కువ సమయంలోనే పార్టీ గెలుపు కోసం ఎంతో శ్రమించిన వారందరికీ ఆయన పవన్ కల్యాణ్ తరఫున, రాష్ట్ర నాయకుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ పార్టీ ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ, రెండు చోట్ల గెలవడం సంతోషకరమని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో పవన్ కల్యాణ్ పార్టీని స్థాపించారని పార్టీ రాష్ట్ర నాయకులు రాజలింగం అన్నారు. పవన్ కల్యాణ్ ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేస్తామని సీనియర్ నాయకుడు ఆర్కే సాగర్ అన్నారు. తెలంగాణలో జనసేన బోణీ కొట్టిందని మరో నాయకుడు ప్రేమ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని అన్నారు.

## తెలంగాణ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు

తాము ఒక రాజకీయ పార్టీగా అవతరించబోతున్నామనే విషయాన్ని ఇప్పటికే ప్రకటించామని తెలిపారు. తమ పార్టీని అధికారికంగా ప్రకటించక ముందే... మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేద్దామని చివరి నిమిషంలో తమ కార్యకర్తలు కోరారని... వారి కోరిక మేరకు తాము ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై ఎన్నికల బరిలోకి దిగామని వెల్లడించారు. సొంత పార్టీ తరఫున పోటీ చేయకపోయినప్పటికీ... తెలంగాణ ప్రజలు తమను మంచి ఫలితాలతో ఆదరించారని తెలిపారు. ఎన్నికల్లో తాము ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకున్నామని, మరో మున్సిపాలిటీలో వైస్ ఛైర్మన్ పదవిని దక్కించుకోబోతున్నామని కవిత చెప్పారు. మరో 40 చోట్ల తమ కార్యకర్తలు దాదాపుగా గెలుపు అంచుల వరకు వచ్చారని అన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు తమ పార్టీ భవిష్యత్తుపై భరోసాను కల్పించాయని చెప్పారు. అహంకారం లేని, అత్యంత పారదర్శకమైన రాజకీయాలను అందిస్తామని తాము పదేపదే చెబుతున్నామని... ప్రజలు తమను విశ్వసించారని తెలిపారు. భవిష్యత్తులో కూడా తమకు ప్రజల మద్దతు ఇలాగే కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో తాము ప్రధాన భూమికను పోషిస్తామని తెలిపారు.

## నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లను మేమే కైవసం చేసుకుంటాం

రాబోయే రోజుల్లో ఆ పార్టీ ప్రభావం ఉండదని చెప్పారు. మతాన్ని రెచ్చగొట్టినా మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఏమీ సాధించలేకపోయిందని ఎద్దేవా చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, ఈ ఎన్నికల ఫలితాలతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో తన పట్టును మరింత పెంచుకున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## దెబ్బతీసిన రెబెల్స్ - బరిలోకి దిగి సత్తా చాటిన స్వతంత్ర అభ్యర్థులు

ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలో పలు చోట్ల రెబెల్స్ సత్తా చాటారు. తమకు వార్డు సభ్యుడిగా పోటీ చేసేందుకు సీటు కావాల్సిందేనని కొందరు పట్టుబట్టారు. ప్రధాన పార్టీలు ససేమిరా అనడంతో వారు తమ బాధ్యతలను వదులుకుని స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలా పోటీ చేసిన అభ్యర్థులుగా బరిలోకి దిగారు. కొన్నిచోట్ల బీజేపీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. జగిత్యాలలో మొత్తం 9 మంది కాంగ్రెస్ రెబెల్స్ విజయం పతాకం ఎగురవేశారు. వారందరు ఎవరా అని ఆరాతీయగా మంత్రి జీవన్ రెడ్డి అనుచరులే కావడం గమనార్హం. అక్కడ బీజేపీ రెబెల్స్ మరో ముగ్గురు విజయఢంకా మోగించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో 6 మంది, కోదాడలో ముగ్గురు, హుజూరాబాద్ లో ఇద్దరు, కామారెడ్డిలో ముగ్గురు కాంగ్రెస్ రెబెల్స్ సత్తా చాటారు. 2వ డివిజన్ లో బీఆర్ ఎస్ రెబెల్ కారణంగా అక్కడ ఆ పార్టీ ఓటమికి గురయ్యింది. బీఆర్ ఎస్ అభ్యర్థి చంద్రయ్యకు 938 ఓట్లు రెబెల్ అభ్యర్థి దాసరి సాగర్ కు 1,535 వచ్చాయి. దాంతో అక్కడ 1,703 ఓట్లు పొందిన బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ విజేతగా నిలిచారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో 114 వార్డుల్లో కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థుల కారణంగా రెండు చోట్ల ఓడిపోయింది. ఒకటో వార్డులో కేవలం తొమ్మిది ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి కాంతయ్యపై బీజేపీ అభ్యర్థి సిద్ధార్థ గెలిచాడు. 14 వార్డులో ఇద్దరు కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థులు 290 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి అడ్డగూరి

# 16న బిల్ గేట్స్ అమరావతి వస్తున్నారు 3సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత నాదే

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ లో ఒకప్పుడు జూబ్లీహిల్స్ దాటితే మొత్తం అడవిలా ఉండేదని, 1982లో జూబ్లీహిల్స్ లో ఇప్పుడు బాలకృష్ణ ఉంటున్న ఇంటి స్థలంలో తనకు ఇల్లు కట్టిస్తానని ఎన్టీఆర్ చెప్పారని గుర్తుచేశారు. అప్పుడు తాను మంత్రిగా ఉండి స్థలం చూసేందుకు వెళ్తే మొత్తం అడవిలా ఉందని తెలిపారు. ఇక్కడికి ఆటోలు కూడా రావని పెద్దాయనతో సున్నితంగా వద్దని చెప్పానన్నారు. ఆ తర్వాత అక్కడ బాలకృష్ణకు ఇల్లు కట్టించి ఇచ్చారని, నాలుగేళ్లలోనే అక్కడి పరిస్థితులు చాలా మారిపోయాయని చంద్రబాబు వివరించారు. సినీ హీరోగా బిజీగా ఉంటూ బాలకృష్ణ చెన్నైలో ఉంటే తాను 4ఏళ్లు అదే ఇంటిలో ఉన్నానని చెప్పారు. జూబ్లీహిల్స్ లో అక్కడికి సమీపంలో తన ఇల్లు పూర్తయ్యాక అప్పుడు అక్కడికి మారానన్నారు. అమరావతి అభివృద్ధిలోనూ ఇలాంటి గణనీయ మార్పులే ఉంటాయని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబుతో కీలక భేటీ! : బిల్ గేట్స్ ఫిబ్రవరి 16న ఆంధ్రప్రదేశ్ ‌కు రానున్నారు. మొదట ఈ పర్యటన ఈనెల 18వ తేదీన ఉంటుందని అందరు భావించినా 2రోజుల ముందుగానే ఆయన రాష్ట్రానికి వస్తున్నారు. గేట్స్ పర్యటన రాష్ట్రంలో ఒక్క రోజే ఉంటుందా? లేక రెండు రోజులు? ఉంటారా? అనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. బిల్ గేట్స్ ఏపీ పర్యటనలో భాగంగా పలు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగే సమీక్షలో పాల్గొంటారని సమాచారం. రాష్ట్రంలో విద్య, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలకు~× పరిజ్ఞానాన్ని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో బిల్, మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఇప్పటికే ఓ ఒప్పందాన్ని సైతం కుదుర్చుకుంది. అదేవిధంగా అత్యుత్తమ సాంకేతికత ద్వారా ప్రజల ఆరోగ్య అంశాలను పర్యవేక్షించేలా ప్రాజెక్టును కూడా చేపట్టింది. అంతేగాక బిల్ గేట్స్ ఫౌండేషన్ చేయూతతో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేయనుంది. ఇప్పటికే చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇలాంటి విషయాలతో పాటు మరికొన్నివాటిపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగే సమావేశంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ చర్చిస్తారని సమాచారం. అలాగే రాజధాని అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీలో మైక్రోసాఫ్ట్ పెట్టే పెట్టుబడులపైనా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అనంతరం ఫిబ్రవరి 19వ తేదీన ఢిల్లీలో జరిగే~× సమిట్‌లో బిల్ గేట్స్ పాల్గొంటారు. సీఎం చంద్రబాబు సైతం ఈ సదస్సుకు హాజరవుతారు. అమరావతిలో భారీ క్వాంటమ్ కంప్యూటర్ : ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి టెక్నాలజీలో సరికొత్త గుర్తింపుని తీసుకొచ్చేందుకు క్వాంటమ్ కంప్యూటింగ్ విప్లవానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఐటీ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ రాష్ట్రంలో రూ.1,772.08 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదించింది. ఇందులో భాగంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిట్ సామర్థ్యమున్న (50 లాజికల్ క్యూబిట్స్) భారీ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులతో అధికారులు జరిపిన సంప్రదింపులు కొలిక్కి వచ్చాయి. మైక్రోసాఫ్ట్ కోసం క్వాంటమ్ వ్యాలీలో 4 వేల చ.అ. విస్తీర్ణంలో భవనాన్ని నిర్మించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

# శ్రీశైలంలో పాగాలంకరణ సేవ

మొదటి పేజి తరువాయి

ముఖ మండపాల నందులకు పాగాలంకరణ: శ్రీశైలం మహాక్షేత్రంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ విమాన గోపురం, ముఖ మండపాల నందులకు పాగాలంకరణ చేయడం అనాదిగా కొనసాగుతోంది. బాపట్ల జిల్లా హస్తినాపురం గ్రామానికి చెందిన చేనేతలు బ్రహ్మోత్సవాల్లో పాగాలంకరణ క్రతువు చేపట్టడం సంప్రదాయంగా వస్తోంది. కొన్నేళ్ల కిందటి వరకు హస్తినాపురం గ్రామానికి చెందిన పృథ్వీ వెంకటేశ్వర్లు అనే వృద్ధుడు మల్లికార్జున స్వామి ఆలయానికి పాగాలంకరణ చేసేవారు. ఆయన శివైక్యం చెందిన తర్వాత ఆయన కుమారుడు పృథ్వీ సుబ్బారావు పాగాలంకరణ చేస్తున్నారు. కార్తీక మాసం నుంచి మొదలుపెట్టి మాఘమాసంలో వచ్చే మహా శివరాత్రి వరకు కొన్ని రోజుల ముందు నుంచే ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో చేనేత మగ్గాల ద్వారా నూలుతో కూడిన పాగా వస్త్రాన్ని పృథ్వీ సుబ్బారావు కుటుంబ సభ్యులు తయారుచేస్తారు. మూడు మూరల వెడల్పు, 300 మూరల పొడవుతో పాగా వస్త్రాన్ని సిద్ధం చేశారు. పాగ ఉండలను ఇప్పటికే శ్రీశైలానికి తీసుకు వచ్చారు. పృథ్వీ సుబ్బారావుతో పాటు మరికొందరు చేనేతలు సైతం పాగా వస్త్రాన్ని తయారుచేసి శ్రీశైలం దేవస్థానానికి అప్పగించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీశైలంలో పాగాలంకరణ సేవ: శివరాత్రి నాడు ప్రత్యేక క్రతువు మేము ప్రతీ సంవత్సరం మహా శివరాత్రి పర్వదినం రోజున శ్రీశైలంలో కొలువైన స్వామివారి ఆలయానికి పాగాలంకరణ చేస్తాం. మా తండ్రి సుమారు 60 సంవత్సరాలు పాగాలంకరణ చేశారు. సుమారు మూడు సంవత్సరముల నుంచి మా పూర్వీకులు పాగాలంకరణ చేస్తున్నారు. మా తండ్రి గత సంవత్సరం శివైక్యం చెందారు. భక్తి శ్రద్ధలతో నేను ఈ పాగాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తాను. శివరాత్రి రోజు రాత్రి సమయంలో 10 నుంచి 12 గంటల వరకు మల్లన్న ఆలయానికి పాగాలంకరణ చేస్తాం. మూడు మూరల వెడల్పు, 300 మూరల పొడవుతో పాగా వస్త్రాన్ని సిద్ధం చేస్తాం. స్వామివారిని పెళ్లి కుమారుడిగా అలంకరించడమే ఈ పాగాలంకరణ కార్యక్రమం.-పృథ్వీ సుబ్బారావు. మల్లన్న ఆలయానికి పాగాలంకరణ చేసే చేనేత భక్తుడు పాగాలంకరణ చూసేందుకు భక్తుల అమితాసక్తి: రేపు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయానికి చేసే పాగాలంకరణను చూసేందుకు భక్తులు అమితమైన ఆసక్తి చూపిస్తారు. రేపు రాత్రి 10 నుంచి 12 గంటల వరకు మల్లన్న ఆలయానికి పాగాలంకరణ జరుగుతుంది. ఆ సమయంలో ఆచార సాంప్రదాయాలను అనుసరించి ఆలయం లోపల విద్యుత్ దీపాలను ఆర్పి వేస్తారు. పృథ్వీ సుబ్బారావు దిగంబరుడై, మల్లికార్జున స్వామి బంగారు విమాన గోపురం పై భాగాన ఉన్న త్రిశూలం వద్ద నుంచి కింద వైపున ఉన్న నందుల వరకు పాగాలంకరణ చేయనున్నారు. అదే సమయంలో ఆలయంలో లోపల శ్రీ మల్లికార్జున స్వామికి దేవస్థానం అర్చకులు లింగోద్భవకాల మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. పాగాలంకరణ పూర్తయిన తర్వాత విద్యుత్ దీపాలను వెలిగిస్తారు. ఆ సమయంలో భక్తులు పాగాలంకరణతో దర్శనమిచ్చే మల్లన్న ఆలయానికి నమస్కరించుకొని ఆధ్యాత్మిక తన్మయత్వం చెందుతారు. ఆ తర్వాత నిత్య కళ్యాణ మండపంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి బ్రహ్మోత్సవ కళ్యాణం



జరగనుంది. శివుడు తలపాగా ధరించినట్లు: బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన పాగాలంకరణను తిలకించడానికి భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. మహా శివరాత్రి రోజున లింగోద్భవ సమయంలో ఆలయంపై నవ నందులను కలుపుతూ తెల్లని వస్త్రాన్ని చుట్టడమే పాగాలంకరణ. ఈ అలంకరణతో శివుడు తలపాగా ధరించినట్లు భక్తులు భావిస్తారు. స్వామివారిని పెళ్లి కుమారుడిగా అలంకరించడంలో భాగంగానే ఈ క్రతువు చేపడతారు. పాగా తయారీకి ఏటా కార్తిక మాసంలో అంకురార్పణ చేసి, సంక్రాంతికి నేత పూర్తి చేస్తారు. సుమారు 3 నెలల పాటు అత్యంత నియమ నిష్ఠలతో సొంత మగ్గంపై 300 మూరలు నేస్తారు. నేతపని పూర్తయ్యే వరకు మాలధారణ భక్తులు పాటించే అన్ని నియమాలు పాటిస్తారు.

# ఉగ్రదాడులకు కాంగ్రెస్ జవాబివ్వలేదు

మొదటి పేజి తరువాయి

యూపీఏ పాలనలో పాకిస్థాన్ ఉగ్రవాదులు, భారత సైనికులపై తీవ్ర స్థాయిలో దాడులు జరిపారని ఆరోపించారు. కానీ మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన సైనికులు, శత్రువుల భూభాగంలోకి చొచ్చుకెళ్లి ఉగ్రవాదులను అంతమొందించారని చెప్పారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని కారైకల్‌లో జరిగిన బీజేపీ బహిరంగ సభలో అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పుల్వామా ఉగ్రదాడిలో మరణించిన 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లకు నివాళు లర్పించారు. "పుల్వామా ఉగ్ర దాడిలో ప్రాణాలు అర్పించిన సైనికులకు నివాళులు అర్పిస్తున్నాను. కాంగ్రెస్ పాలనలో, పాకిస్థాన్ ఉగ్రవాదులు ప్రతిరోజూ మన సైనికులపై దాడి చేసేవారు. దీనిపై దేశ ప్రధానమంత్రి, హోంమంత్రి లేదా రక్షణ మంత్రి నుంచి ఎటువంటి స్పందన ఉండేది కాదు. కానీ పుల్వామా దాడికి ప్రతీకారంగా మోదీ ప్రభుత్వం వైమానిక దాడులు చేసింది. పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించి, ఉగ్రవాద స్థావరాలను మట్టికరిపించింది. ప్రధాని మోదీ హయాంలో మొదట సర్జికల్ స్ట్రైక్, ఆపరేషన్ సిందూర్ పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చింది"

**- అమిత్ షా, కేంద్ర హోంమంత్రి**



మీ ముందు రావడానికి రెండు కారణాలు ఉన్నాయి: అమిత్ షా
మరోవైపు, పుదుచ్చేరిలోని బీజేపీ బహిరంగ సభలో పాల్గొన్న అమిత్ షా ఆ ప్రాంత అభివృద్ధి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు రావడానికి రెండు లక్ష్యాలు ఉన్నాయని షా పేర్కొన్నారు. అందులో మొదటిది మోదీ, రంగ స్వామి నాయకత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచడానికని, రెండోది అవినీతి శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న కూటమిల ముసుగును బయటపెట్టడానికని షా వ్యాఖ్యానించారు. "ఐదు సంవత్సరాల క్రితం, పుదుచ్చేరి ప్రజలు ప్రధాని మోదీ, రంగస్వామి నాయకత్వంలో ఇక్కడ ఎన్ డీఏ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు. భారత్ ను సుసంపన్నంగా, సురక్షితంగా మార్చడానికి ప్రధాని మోదీ కృషి చేశారు. పుదుచ్చేరి ప్రజలు ఎన్ డీఏ, బీజేపీ, రంగస్వామి, ప్రధాని మోదీపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో, పుదుచ్చేరి ప్రజలు 44% ఓట్లను గెలుచుకుంది. కానీ ఈసారి బీజేపీ, ఎఐఎన్ ఆర్ సీ, ఎఐఎడీఎంకే కూటమి 60% ఓట్లతో సీట్లను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే పుదుచ్చేరిలో ఎన్ డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధానంగా మూడు పనులు చేసింది. అందులో మొదటిది అవినీతిని అంతం చేయడం, రెండోది పుదుచ్చేరిని స్వయంప్రతిపత్తి కలిగిన కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం, మూడోది పుదుచ్చేరికి రాజకీయ స్థిరత్వాన్ని తీసుకురావడం వంటి పనులు చేసింది." అని అమిత్ షా పేర్కొన్నారు.

**జవాన్ల ప్రాణ త్యాగాలను భారత్ ఎన్నటికీ మరచిపోదు!**

ఇదిలా ఉండగా, 2019 ఫిబ్రవరి 14న జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా ప్రాంతంలో సీఆర్పీఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. జవాన్ల ప్రాణ త్యాగాన్ని భారత్ ఎన్నటికీ మరిచిపోదన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి తమ ప్రాణాలు సైతం పణంగా పెట్టే మన భద్రతా దళాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద శత్రువని, దానిని పూర్తిగా నిర్మూలించేందుకు భారత్ కట్టుబడి ఉందని మోదీ పేర్కొన్నారు.

# అమెరికా ఒప్పందంపై ప్రధాని, మంత్రులు భ్రమలు కల్పిస్తున్నారు

మొదటి పేజి తరువాయి

పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధాని, ఆయన కేబినెట్ మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఎక్స్‌లో దుయ్యబట్టారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు. "భారత్‌లోని టెక్స్‌టైల్ రంగం 5 కోట్ల కుటుంబాలకు ఉపాధినిస్తోంది. నరేంద్ర మోదీ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత టెక్స్‌టైల్ రంగాన్ని అంతం చేస్తుంది. ఈ విషయం నరేంద్ర మోదీకి, మొత్తం భారతదేశానికి తెలుసు. అదే నేను పార్లమెంటులో చెప్పాను. బంగ్లాదేశ్‌కు 0% పన్ను, భారత్‌కు 18% పన్ను విధిస్తున్నారు. అందువల్ల భారత టెక్స్‌టైల్ పరిశ్రమను బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతీస్తుంది. మనకు కూడా ఆ రాయితీ కావాలంటే అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్రమంత్రి ఒకరు చెప్పారు. కానీ అసలు నిజం ఏమిటంటే మన పత్తి బంగ్లాదేశ్‌కు వెళ్తుంది. మన పత్తి ద్వారానే భారత్‌లో టెక్స్‌టైల్ మిల్లులు నడుస్తున్నాయి. ఒకవేళ మనం బంగ్లాదేశ్ లాగా అమెరికా పత్తిపై ఆధారపడితే మన దేశంలో పత్తి రైతులు, వస్త్ర పరిశ్రమ నాశనమైపోతాయి. ఒకవేళ మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకపోతే మన టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. ఇదే అసలు నిజం. పీయూష్ గోయల్ అబద్ధాలు చెప్పవద్దు. అందుకే 'సరెండర్' అంటున్నాను. ఎందుకంటే ఈ ఒప్పందం వల్ల పత్తి రైతు నష్టపోతాడు."రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత మోదీ ప్రభుత్వం పత్తి, వస్త్ర రంగాలకు నష్టం కలిగించింది! ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్ గాంధీ విమర్శించారు.

**భారత్ - అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం!**

గత వారం భారత్ -అమెరికా మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. అయితే, ఈ ఒప్పందంలో యూఎస్ పారిశ్రామిక వస్తువులు, విస్తృత శ్రేణి ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తొలగించడం లేదా తగ్గించడం వంటివి ఆ ఒప్పందంలో ఉన్నాయి. వీటిలో పశుగ్రాసం కోసం ఎర్ర జొన్న, చెట్ల గింజలు, తాజా ప్రాసెస్ చేసిన పండ్లు, సోయాబీన్ నూనె, వైన్, స్పిరిట్స్, అదనపు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రతిగా, యునైటెడ్ స్టేట్స్ వస్త్రాలు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు, సేంద్రీయ రసాయనాలు, గృహాలంకరణ, చేతివృత్తుల ఉత్పత్తులు వంటి ఎంపిక చేసిన భారతీయ వస్తువులపై 18 శాతం సుంకాలను వర్తింపజేయనుంది. అయితే ఒప్పందం పూర్తిగా అమల్లోకి వచ్చిన తర్వాత, జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, వజ్రాలు, విమాన భాగాలు వంటి వస్తువులపై అమెరికా విధించిన సుంకాలు తొలగిపోనున్నాయి.

# ఈశాన్యంలో చారిత్రక ఘట్టం- తొలి 'ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ'

ఈశాన్య భారతంలో తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ హైవే ప్రారంభం
ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై సీ130 జే విమానంలో దిగిన ప్రధాని- చైనా సరిహద్దుల్లో కీలకంగా మారనున్న ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ఈశాన్య రాష్ట్రం అసోం చారిత్రక ఘట్టానికి సాక్షిగా నిలిచింది. అసోంలో ఏర్పాటు చేసిన తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీలీ(జుాఖీ)ను శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. దిబ్రూగఢ్‌లోని మోరాన్ బైపాస్ వద్ద తీర్చిదిద్దిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై సీ130జే విమానంలో మోదీ ల్యాండయ్యారు. తొలుత చబువా ఎయిర్‌ఫీల్డ్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడ సీ 130 జే విమానం ఎక్కి మోరాన్ బైపాస్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిలో దిగారు. అదే ఈఎల్ ఎఫ్ పై ఆధునిక యుద్ధ విమానాలైన రఫేల్, సుఖోయ్-30, హెలికాప్టర్ల విన్యాసాలను ఆయన తిలకించారు. దాదాపు 40 నిమిషాలు పాటు ఈ విన్యాసాలు జరిగాయి. అంతకుముందే ఈ ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ గురించి ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. క్లిష్ట సమయంలో సహాయ కార్యకలాపాలకు, అత్యవసర ప్రతిస్పందనకు ఈ ఈఎల్ఎఫ్ కీలకమని పేర్కొన్నారు. చైనా సరిహద్దులకు సమీపంలో దేశ రక్షణకు ఈ ఈఎల్ ఎఫ్ కీలకం కానుంది. 4.2 కిలోమీటర్ల పొడవైన ఈ హైవే కోసం దాదాపు 100 కోట్లు ఖర్చు చేశారు. అత్యవసర సమయాల్లో సైనిక, పౌర విమానాల ల్యాండింగ్, టేకాఫ్ కోసం భారత వైమానిక దళం(ఐఏఎఫ్) సమన్వయంతో ఈ ఈఎల్ ఎఫ్ ను ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు. దీని వల్ల సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు జరిగినప్పుడు భారత వాయుసేన వేగంగా స్పందించేందుకు అవకాశం ఉంటుంది. 40 టన్నుల వరకు యుద్ధ విమానాలను, 74 టన్నుల గరిష్ఠ టేకాఫ్ బరులవు గల రవాణా విమానాలను నిర్వహించగలదు. టేకాఫ్, ల్యాండింగ్ కు అనుకూలంగా దీనిని రూపొందించారు. ఇప్పటికే పశ్చిమ, ఉత్తర, మధ్య భారత్ లో ఈ ఈఎల్ ఎఫ్ లు ఉన్నాయి. రూ. 5,450 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇవి ఈశాన్య ప్రాంతంలో కనెక్టివిటీ, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉన్న విద్య వంటి అంశాలను బలోపేతం చేసే లక్ష్యంగా ఉన్నాయి. శనివారం మధ్యాహ్నం బ్రహ్మపుత్ర నదిపై వంతెనను, ఈశాన్య ప్రాంతానికి డేటా సెంటర్ సహా అసోంలోని పలు ప్రాజెక్టులను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించనున్నారు. బ్రహ్మపుత్రపై దాదాపు రూ.3,030 కోట్ల వ్యవయంతో నిర్మించిన కుమార్ భాస్కర్ వర్మ సేతును ప్రధాని ప్రారంభిస్తారు. 2019 ఫిబ్రవరి 9న ఈ వంతెనకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అలాగే పీఎం-ఈబస్సు సేవా కింద 225 ఎలక్ట్రిక్ బస్సులను కూడా ప్రారంభించనున్నారు. మరోవైపు ప్రధాని మోదీ అసోం పర్యటనపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. ఉద్రికత్తలు జరుగుతున్న మణిపూర్ కాకుంకడా మోదీ అసోం పర్యటించడాన్ని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా విమర్శించారు. అసోం నుంచి మణిపూర్ కు కేవలం గంటలో వెళ్లొచ్చని అన్నారు. మణిపూర్ కు వెళ్లాలని, ప్రధాని హామీ ఇస్తే ప్రజలు నిర్భయంగా ఉంటారని తెలిపారు. తాము ప్రధానికి విమానం టికెట్ కూడా బుక్ చేశామని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేశారు. '2023 నుంచి మణిపూర్ లో అల్లర్లు జరుగుతూనే

# భారీగా మురిగిపోతున్న కేంద్ర నిధులు!

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

**విజయత, హైదరాబాద్ ప్రతినిధి :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ చేతిలో ఉన్నా ఖర్చుచేయని రూ. 6,260 5 కోట్లు ఉపాధి హామీ, రోడ్లు, ఇళ్లు, విద్య వ్యయాల్లో నిర్లక్ష్యం అమరావతి: నిధులు ఇవ్వడంలో కేంద్రం ఒకవైపు కోతలు పెడుతుంటే, మరోవైపు వచ్చిన కొద్ది పాటీ నిధులను ఖర్చు చేయడంలోనూ నిర్లక్ష్యం చోటుచేసుకుంటోంది. ఫలితంగా కేంద్ర నిధులు పెద్ద ఎత్తున మురిగిపోయే పరిస్థితి ఏర్పడుతోంది.. తాజా గణాంకాల ప్రకారం వివిధ శాఖల వద్ద ఏకంగా ఆరు వేల కోట్లకుపైగా నిధులు మురిగిపోయినట్లు తేలింది. ఇందులో అత్యంత కీలకమైన శాఖలు కూడా ఉండడం విశేషం. రాష్ట్రంలో అమలు చేసే దాదాపు 66 పథకాలకు కేంద్రం నుంచి నిధులు వస్తాయి. వీటికి రాష్ట్రం కూడా కొంత నిధులు జతచేసి పథకాలను కొనసాగించాల్సి ఉంటుంది. ఈ పథకాలను అమలు చేసేందుకు ఒక్కో పథకానికి ఒక్కో సింగిల్ నోడల్ ఏజెన్సీ ఖాతాలను తెరిచి వచ్చిన నిధులను ఆ ఖాతాలద్వారానే ఖర్చు చేయాలి. రాష్ట్రంలో ఇలా అనేక పథకాలకు ఎస్ఎన్ఏ ఖాతాలను కూడా తెరిచారు. అయితే ఈ నిధుల్లో చాలావరకు ఇంకా ఎస్ఎన్ఏ ఖాతాల్లోనే మురిగి పోతుండగా, మరికొన్ని కొన్ని శాఖల వద్దనే ఉండిపోయినట్లు సమాచారం. మొత్తం 6,260 కోట్ల రూపాయలు ఖర్చు కాకుండా మిగిలిపోగా, అందులో రు1,277 కోట్లు ఎస్ఎన్ఏ ఖాతాల్లో, రు.4,983 కోట్లు వివిధశాఖల వద్ద ఉండిపోయినట్లు తేలింది..

**ఉపాధి నిధులే అత్యధికం:**

ఇలా ఖర్చు కాకుండా మిగిలిపోయిన నిధుల్లో అత్యధికంగా అత్యంత కీలకమైన ఉపాధి హామీ పనులకు సంబంధించినవే ఉండడం గమనార్హం. మొత్తం రు. 784 కోట్ల వరకు ఉపాధి హామీ పథకంలో మురిగిపోయినట్లు లెక్కలు చెబుతున్నాయి. తరువాత ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింత గృహ నిర్మాణాలకు కేటాయించిన నిధుల్లో రు.649 కోట్లు, కృషి వికాస్ యోజనలో రు.452 కోట్లు, గ్రామ సడక్ యోజన కింద రు.442 కోట్లు, వైద్య విద్యలో రు. 389 కోట్లు చొప్పున ఇంకా ఖర్చు కాకుండా మిగిలిపోయినట్లు తేలింది. మరో 11 శాఖల్లో వంద కోట్లకు పైగానే నిధులు ఖర్చు కాకుండా మిగిలిపోయినట్లు తేల్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి 17,893 కోట్లు కేటాయింపులు జరిగాయి. ఇందులో రాష్ట్రానికి కేవలం 56 శాతంతో రు.10,107 కోట్లు మాత్రమే వచ్చాయి.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు. పాత నిధులు, రాష్ట్ర ప్రభుత్వ వాటా కలుపుకొని పథకాలు అమలు చేసే శాఖల వద్ద రు. 20,652 కోట్లు అందుబాటులో ఉండగా, అందులో రు.14,096 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు తేలింది. అంటే అందుబాటులో ఉన్న నిధుల్లో కేవలం 68 శాతమే ఖర్చు చేసినట్టయింది.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.



# మహాశివరాత్రి





మునిజనంబులు, దేవగణంబులు పొగడగ ఒంటికి తోలుచుట్టి నుదుట విభూతి ధరించి నిరాడంబరంగా నిష్కల్మషంగా బతకడం లో అర్థం,పరామార్థముందని గ్రహించి నడవాలిని చెప్పకనే చెప్పిన మోక్ష పద్రాత..! స్త్రీశక్తివిశిష్టతను తెలియచెప్పేందుకు అర్ధనారీశ్వర రూపంలో అవతరించి ఆచరణలోనూ, ఆలోచనలోనూ కర్మలలోను, ఒకటిగా చెరిసగముగా ఉండాలని చెప్పిన ఓ వరపద్రాత.. పప్రంచ మేలు కోసము కాలకూటం విషాన్ని గళంలో దాచిన గరళ కంఠుడా..! మంగళానికే మంగళకరుడైన దేవ అందుకో అందుకో మా వందనాలు..! దివి నుండిపెద్దశబ్దం చేసుకుంటూ వస్తున్న గంగమ్మను పుడమి ముక్కలు కాకుండా జటాజూటాల నుండి భువికి దింపిన గంగాధర..! మంగళానికే మంగళకరుడైన దేవ అందుకో అందుకో మా మంగళహారతులు..! లింగోద్భవం జరిగిన మహాశివరాత్రి పర్వదినాన శివుని ఆశీస్సులు మీకు, మీ కుటుంబ సభ్యులకు ఉండాలని కోరుకుంటూ.. మహాశివరాత్రి శుభాకాంక్షలు 2026 శ్రీమతి మంజుల పత్తిపాటి(కవయిత్రి) మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218

## సెల్ ఫోన్ ను బాధితుడికి అప్పగించిన ఎస్సై శైలేందర్






**విజేత, బాల్కొండ :** బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన వ్యక్తికి సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి బాల్కొండ ఎస్సై శైలేందర్ శనివారం సెల్ ఫోన్ ను అప్పగించారు. మండల పరిధిలోని శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన వికలాంగుడైన శ్రీనివాస్ తన సెల్ ఫోను గత డిసెంబరు 16న పోగొట్టుకున్నాడని ఎస్ఐ శైలేందర్ తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సాంకేతిక ఆధారంతో అట్టి సెల్ ఫోనును కనుగొన్నామని అయన అన్నారు.బాధితుడికి పోలీస్ స్టేషన్ పిలిపించి సెల్ ఫోన్ ను అప్పగించామని ఎస్ఐ శైలేందర్ తెలిపారు.

## టీపీసీసీ చీఫ్ సొంత మండలం భీంగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం



**విజేత, బాల్కొండ :** నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ నియోజకవర్గం కేంద్రంలోని భీంగల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి జయకేతనం ఎగురవేసింది.టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సొంత మండలమైన భీంగల్ లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ వార్డుల్లో విజయం సాధించడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.భీంగల్ మున్సిపాలిటీ ప్రజలు అభివృద్ధి,పారదర్శక పాలన,సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన తీర్పు ఇచ్చారని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ విజయం ప్రజల ఆశయాల గెలుపు అని ఆయన పేర్కొన్నారు. భీంగల్ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని,మున్సిపాలిటీపరిధిలో తాగునీరు, పారిశుద్ధ్యం,రోడ్లు, కాలువలు,వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. భీంగల్ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తానని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. భీంగల్ పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన తెలిపారు.ఎన్నికల సమయంలో కష్టపడి పని చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన భీంగల్ ప్రజలకు మహేష్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయంతో నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆనంద ఉత్సవాలు చేసుకున్నారు

## ధర్మానికి ప్రతిరూపం గోమాత



**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ వైదిక ధ్యానయోగఆశ్రమంలో మూడవరోజు శనివారం అథర్వ వేద పారాయణ మహా యజ్ఞాన్ని శాస్త్రబద్ధంగా నిర్వహించారు. తదనంతరం శ్రీధరానంద భారతి స్వామి,వేద పునీతానంద భారతి స్వామి భక్తులతో సత్సంగం చేశారు.తమ ఆధ్యాత్మిక ప్రసంగంలో అన్ని ప్రాణుల్లో మానవుడు శ్రేష్టుడు కానీ అతని శ్రేష్టతకు ఆధారం గోమాత మాత్రమే.ఆవు పాలు, పెరుగు,వెన్న,నెయ్యి, జున్ను,మీగడ మొదలైనవి వాడుకొనకపోతే సప్త ధాతువులు శుద్ధి కావు. బుద్ధి కూడా పవిత్రం కాదు.ఇవన్నీ గో ఉత్పత్తులతోటే సాధ్యం.భూమ్మీద ముక్కోటి దేవతలు కొలువున్న నడిచే ధర్మదేవత ఆవు కానీ భారతదేశంలో గోరక్షణ పరంపర నశించి గోభక్షకులు, గోవ్యాపారులు పెరిగిపోయారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా గోహత్య నిషేధం మాత్రం జరగడం లేదు. ప్రపంచానికి జగద్గురువుగా మళ్లీ భారతదేశం కావాలంటే గోరక్షణ,పోషణ అత్యవసరం. మానవత్వం బ్రతికి బట్టకట్టాలన్నా, దైవత్వం పుష్పించి ఫలించాలన్నా గోమాత ఆశ్రయమే శరణ్యం. ప్రజలంతా గోఉత్పత్తులను ఎక్కువ మొత్తంలో వాడి గోశాలలు పెరిగేందుకు సహాయపడాలి.ఇదే భారతీయుల కర్తవ్యం అని అన్నారు.ఈ మహత్కార్యంలో నిజామాబాద్,ఆర్మూర్, అంకాపూర్,భీంగల్ ప్రాంతాలకు చెందిన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాల్కొండ మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**విజేత, బాల్కొండ :** బాల్కొండ మండల కేంద్రం లో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సహకారం తో మంజురైనా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముగ్గురు బాధితులకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బద్దం ప్రవీణ్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులు పంపిణి చేయడం జరిగింది.బాల్కొండ గ్రామానికి చెందిన సల్ల నర్సయ్య 45000 గోడీకే సందీప్ 21000 నర్సింగోజీ సంతోష్ 19000,రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ సాగర్ యాదవ్,బాల్కొండ సర్పంచ్ గాండ్ల రాజేష్, చిన్న బాల రాజేశ్వర్, కన్నా పోశెట్టి,ప్రసాద్ గౌడ్,న్యావనంది సాయన్న,ఎర్రం నరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదమే నా గెలుపుకు కృషి..

### మూడో వార్డు కౌన్సిలర్ దమయంతి గోవర్ధన్ రెడ్డి.



**విజేత దేవరకద్ర :** దేవరకద్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదమే గెలుపుకు కృషి అని మూడో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ దమయంతి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. మూడో వార్డు ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు. మూడో వార్డుల ఏ సమస్యలున్న వాటిని పరిష్కరించి ప్రజల సమస్యలకు తీర్చేందుకు కృషి చేస్తానన్నారు. త్రాగునీరు డ్రైనేజీ సిసి రోడ్డు. వంటి పనులను తీరుస్తున్నారు. మీకు ఎలాంటి పనులు సాయం కావాలన్నా కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే..

**విజేత:జయ శంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రముఖ పుణ్య క్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని (శనివారం) ఉదయం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించుకుని, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. ప్రజలందరి సుఖసంతోషాలు, నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర శ్రేయస్సు కోసం స్వామివారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్వామి వారి కృపతో రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి చేకూరాలని ఆకాంక్షించారు. దర్శనానంతరం ఎమ్మెల్యేకు ఆలయ ప్రధాన అర్చకులు వేదాశీర్వచన మండపంలో వేద ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు.



## కౌన్సిలర్ గా భారీ మెజారిటీ అందించిన వార్డు ప్రజలకు ధన్యవాదాలు

### ఎన్నికల సమయంలో వాగ్దానం చేసిన ప్రకారం వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### 4వ వార్డ్ కౌన్సిలర్ సయ్యద్ షబ్బీర్ హుస్సేన్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని నాల్గవ వార్డు ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని నూతన కౌన్సిలర్ సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ అన్నారు. శనివారం 4వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ విజేత ప్రతినిధితో మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. మా అన్నయ్య సయ్యద్ ఇక్బాల్ నేతృత్వంలో వార్డులో మౌలిక సదుపాయాలను కల్పిస్తానని అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటు, రైతులు పొలాలకు వెళ్లేందుకు ఫార్మేషన్ రోడ్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 4వ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజారిటీ అందించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ పట్టణంలోని తన నివాసంలో నూతనంగా ఎన్నికైన బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిల్లర్లతో వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కౌన్సిల్లర్లకు శుభాకాంక్షలు తెలిపి, వారిని డాక్టర్ మెతుకు ఆనంద్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కోట్ పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్, ధారూర్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి,వివిధ మండలాల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షంలో ఉన్న నాయకులు ప్రజా జీవితములో నిలదొక్కుకుంటారు

### ప్రజాసేవకు అధికారమే పరమావధి కాదు – మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

### నాయకుల కష్టాలు పంటికింద బిగపట్టుకోవాలి



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులను ఇంటింటికి తిరిగి ఆప్యాయంగా పలకరించి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు .గౌరవ మాజీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. నాయకుల కష్టాలు పంటికింద బిగపట్టుకోవాలని, పదిమందిలో ప్రదర్శించరాదని, మనోధైర్యంతో ముందుకు సాగాలని హితవు పలికారు.

**రాబోయే ప్రభుత్వం కె.సి.ఆర్ ది నిరంజన్ రెడ్డి**

రాజకీయాలలో మహానుభావులు ఎందరో ఓడిపోయి నిరాశ చెందకుండా ఎంతో ఎత్తుకు ఎదిగారని అన్నారు. అధికారంలో ఉన్నపుడు అందరూ ఉంటారు, ప్రతిపక్షములో నా వెంట ఉన్నవారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటా అని భరోసా కల్పించారు. పార్టీని, నాయకుణ్ణి నమ్ముకున్న వాళ్లకు భవిష్యత్తు ఉంటుందని, అందరికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలు: శ్రీ బ్రహ్మరాంభ వల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** శానాయిపల్లి గ్రామంలో (రేవల్లి మండలం, వనపర్తి జిల్లా) మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ బ్రహ్మరాంభ వల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 15 నుండి 18, 2026 వరకు నిర్వహించబడనున్నాయి.

**ఉత్సవ వివరాలు:**

ఫిబ్రవరి 15, 2026 (మాఘ బి. త్రయోదశి): ఉదయం 8:00 గంటలకు స్వాగతం, అభిషేకం, అంకురారోహణం, గణపతి పూజ, నవగ్రహ పూజ, వాస్తు పూజ, పార్వతి పూజ జరుగుతాయి. ఉదయం 11:30 గంటలకు శివపార్వతుల కళ్యాణం. ఫిబ్రవరి 16, 2026 (మాఘ బి. చతుర్దశి): ఉదయం 8:30 గంటలకు అభిషేకం, దర్శనాలు. సాయంత్రం 5:51 గంటలకు అమావాస్య గిడిదలు ప్రారంభం. ఫిబ్రవరి 17, 2026 (మాఘ బి. అమావాస్య): ఉదయం 8:00 గంటలకు అభిషేకం, భజనలు. సాయంత్రం 6:00 గంటలకు అమావాస్య ఉండును. ఫిబ్రవరి 18, 2026 (బుధవారం): బిందే సేవ పూజ జరుగుతుంది. ఈ ఉత్సవాలకు కావలసిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కృపకు పాత్రులు కాగలరు.

**సంప్రదింపులకు:**

గ్రామ పంచాయతీ, శానాయిపల్లి: 7660827847, 9948475801, 9553861862. అభినందనలతో: చిదిరె నరేష్, శాంతినికేతన్ మాడల్ స్కూల్, నాగర్‌కర్నూల్: 9848899089.

# రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

### సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్ శ్రీనివాస్ రాజ్

**విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న ఆలయ విస్తరణ పనులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలన. రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలని సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్ ఆదేశించారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వేములవాడకు రాగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పుష్పగుచ్చం అందజేసి, స్వాగతం పలికారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో అర్చకులు సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్ కు స్వస్తితో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందజేసి, ఆశీర్వచనం అందించారు.

**ఆలయ విస్తరణ పనుల పరిశీలన:**

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే ఎస్ శ్రీనివాస్ రాజ్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించిన ఫోటోలు పరిశీలించారు. పనులపై పలు సూచనలు చేశారు.

**ఉచిత బస్సు సర్వీసులు ప్రారంభం.**

వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆలయం దాకా భక్తులను ఉచితంగా తరలించే ఆర్టీసీ బస్సులను సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కె. ఎస్ శ్రీనివాస్ రాజ్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు.



**ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి.**

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్ శ్రీనివాస్ రాజ్ ఆదేశించారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ఆర్ అండ్ బీ, ఆలయ అధికారులు, ఆర్కిటెక్ట్ మూర్తి, కాంట్రాక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధాన ఆలయ విస్తరణ, ఇతర ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన పనివారి సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని సమన్వయంతో పరిష్కరించాలని తెలిపారు. నాణ్యతతో పనులను పూర్తి చేయాలని సూచించారు. నూతన గోశాల నిర్మాణం, ఇతర అంశాలపై చర్చించారు. ఇప్పుడు ఉన్న గోశాలలో ఎన్ని కోడెలు ఉన్నాయని ఆరా తీశారు. వాటి సంరక్షణ తదితర అంశాలపై



వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు, బద్దీ పోచమ్మ ఆలయ విస్తరణ, గుడి చెరువు బండ్ పార్క్ పనులపై సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్ కు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఏర్పాటు చేసి వివరించారు. ఈ సమావేశంలో ఆర్అండ్ బీ సీఈ రాజేశ్వర్, ఎస్ఈ రాములు ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల జాగా వచ్చేవరకు ఇంచు జాగా కూడా కదలొద్దు

### పేదల జాగా కోసం పోరుకు సిద్ధం

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**విజేత, చేవెళ్ల :** పేదల జాగా కోసం పోరుకు సిద్ధం కావాలని. ఇండ్ల జాగా వచ్చేవరకు ఇంచు కూడా కదలకుండా ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య పిలుపునిచ్చారు శనివారం నాడు చేవెళ్ల పట్టణం లోని 75వ సర్వే నంబర్ లో గల భూ పోరాట కేంద్రంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జికి కే రామస్వామి అధ్యక్షతన జరిగిన మూడు సంవత్సరాల వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ వార్షికోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం నాడు తెలంగాణ సాయుధ రైతన్న పోరాటం చేసిన చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ నేడు పేదల కోసం బడుగు జీవుల కోసం జానెడు జాగ కోసం ఎర్రజెండా పార్టీ పేదల తరపున పోరాడుతున్నదని జంగయ్య తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీలను ఎర్రజెండాను గొప్పగా కీర్తించడం



సంతోషం కానీ అదే పార్టీలు పేదల తరపున పోరాడుతుంటే పోలీసు కేసులు పెట్టించడం లేదా భూ పోరాటాలు నిర్వహిస్తున్న మహిళలపై దౌర్జన్యాలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు చేవెళ్ల పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలుగా పేదలు జానెడు జాగా కోసం ప్రభుత్వం భూమి సర్వే నెంబర్ 75 లో గుడిసెలు వేసుకొని అక్కడే జీవిస్తున్నారు అక్కడ కరెంటు సౌకర్యం లేకపోయినా మంచినీళ్ల సౌకర్యం లేకపోయినా అవస్థలు పడుతూ పేదలు పోరాడుతుంటే ప్రభుత్వ అధికారులు కానీ స్థానిక ఎమ్మెల్యే గాని వారిని పట్టించుకోకపోవడం బాధాకరమని ఆయన విమర్శించారు సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు వార్షికోత్సవ సందర్భంగా పార్టీ పతక ఆవిష్కరణ చేశారు ఈ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి జిల్లా సమితి సభ్యులు మంజుల జే అంజయ్య సుధాకర్ గౌడ్ స్వామి కార్యకర్తలు బాబురావు యాదగిరి నర్సింలు శ్రీను రవి లలిత పెంటయ్యా వెంకటమ్మ యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొనసాగిన శ్రీ కృష్ణని వార్షికోత్సవం





**విజేత, బాల్కొండ :** తొమ్మిది ఏతైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ,వల్లకొండ, బాల్కొండ అనే గ్రామంలో సృష్టి మహా యోధుదైనా శ్రీ కృష్ణని ప్రతిమ ప్రతిష్టించ బడినది.నిజామాబాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ కృష్ణ దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా శనివారం రోజున అభిషేకం హోమంతో పాటు శ్రీ రుక్మిణి కృష్ణ ల వివాహన్ని వేద మంత్రోచ్చావా లచే శ్రీ శ్రీ హరచారారి హరి పంతులు కల్యాణాన్ని ఘనంగా నిర్వ హించారు.అనంతరం హాజరైనా భక్తులందరికి అన్నదానంతో పాటు శ్రీ రుక్మిణి కృష్ణ ల వివాహన్ని ఆలయ సేవాకులైన కత్రాజీ నరేందర్,అరెపల్లి పోతారాజు,గుంద్రతు పోశన్న ,సల్లగరిగే ఉషన్న,కిషన్,సమూర్త లింబన్న,మైస రాజేశ్వర్ రెబ్బతి రాజేశ్వర్, మరియు ఆలయ సేవకులందరిచే ఘనంగా నిర్వ హించారు.అలాగే ఈ రోజు జరిగిన పూజ కార్యక్రమంలో నిజామాబాదు,నిర్మల్ ప్రాంతాల భక్తులు హాజరైనారు. ఆ ఆదిమూర్తి అనుగ్రహంతో బాల్కొండ లోని శ్రీ కృష్ణ భక్త మండలికి బాల్కొండ లోని శ్రీ నిమిషంభ దేవి ఆలయ సేవకులు బి.ఆర్. నర్సింగ్ రావు కృతజ్ఞ తలు తెలిపారు.నేడు కలియిగా ప్రభావంతో శక్తి స్వరూపమైన స్త్రీలు హిందూసంప్రదాయాలతో కనపడటం లేదు, పూర్వం రోజుల్లో మన నారి మణులు నుదుటన గుండ్రటి ఆకారంలో కుంకుమ బొట్టు,కల్లకు కాటిక, తలలో పూలు,అంద మైన వాలు జడ, చేతులకు గాజులు, ఒళ్ళు నిండా చీర, చేతినిండా జాకెట్, కాళ్లకు మట్టేలు, ఉండేదని,నేటి స్త్రీలు కనిపించని చిన్న టికిల్ బొట్టు,పెదవులకు లిప్టిక్,తల విర బూసిన వెంట్రు కలు,ఒళ్ళు కనిపించే విధంగా రెడీ మేడ్ వస్త్రాలను ధరించి బాల్కొండ లోని ఆలయాల్లోకి వస్తే ఏ



ఆలయంలోకి ప్రవేశం కల్పించవద్దని శ్రీ నర్సింగ్ రావు శ్రీ కృష్ణ ఆలయం వారికి విజ్ఞప్తి చేసారు.ఈ క్షేత్రానికి ఏలా చేరుకోవాలి,నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కొలువై ఉన్న శ్రీ రాధా కృష్ణ దేవాలయం బాల్కొండ లోని మార హన్మండ్లు రైస్ మిల్ వద్ద ఉందని, హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరాబాద్ నాగపూర్ జాతీయ రహదారి పై బాల్కొండ ఉంది.అతి సమీపంలో ఆసియ ఖండంలోనే వెడల్పు అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 8 కి.మీ దూరంలో కలదు. శ్రీ రాధా కృష్ణ లను దర్శించుకుని జీవన ముక్తి పోదాలని ఆసిద్ధం.

# ఓరుగల్లు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉత్సవాన్ని నిర్వహిస్తాం..

### ప్రపంచంలో అత్యంత

### వైభవమైంది మన ఓరుగల్లు సంస్కృతి

**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా శివరాత్రి -2026 ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం నిర్వహించే హయగ్రీవాచారి గ్రౌండ్స్ సభా ప్రాంగణాన్ని ఇండస్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ప్రముఖ యోగ సాధకులు జిల్లా ప్రభు చైతన్య , హిందువాహిని ఉమ్మడి జిల్లా నేతలు శ్రీ రామ్ ఉదయ్, కార్పొరేటర్ రవి నాయక్, హిందువాహిని రాష్ట్ర సంపర్క ప్రముఖ్ సూర్య ప్రకాష్ రెడ్డి, సాయి, ఇండస్ ఫౌండేషన్ సభ్యులు సభా ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగింది.

**ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ...**

ప్రతీ సంవత్సరం లాగే ఈసారి కూడా ఓరుగల్లు ఆధ్యాత్మికత, శివతత్వం, కళలు, సంస్కృతి ఉట్టిపడేలా శివరాత్రి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం 5 గంటలకు శివపార్వతుల కళ్యాణం తో కార్యక్రమం ప్రారంభం అవుతుంది. పేరిణి శివతాండవం, లింగోద్భవ సమయంలో సప్తహారతీ, కూచిపూడి, భరత నాట్యం, వంటి సాంప్రదాయ నృత్యాలు, దేశభక్తి ప్రదర్శనలు ఉంటాయి. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఇస్కాన్ స్వామీజీ రాధామనోహర్ దాస్ ప్రవచనం, పద్మశ్రీ



కిన్నెర మిగిలయ్య గారి కిన్నెర కళారూప ప్రదర్శన, ఆర్పీ పట్నాయక్, నల్గొండ గద్దర్, కాసర్ల శ్యామ్, స్వరాభిషేకం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.వివిధ రంగాల్లో విశేషమైన సేవలందిస్తున్న ప్రముఖులకు కాకతీయ పురస్కారాలు కూడా ప్రధానం చేయడం జరుగుతుంది. కాబట్టి, ఇది మన ఓరుగల్లు ఉత్సవం కాబట్టి ప్రతీ ఇంటి నుండి ఈ ఉత్సవానికి రావాలని పిలుపునిచ్చారు.

**యోగా సాధకులు, జిల్లా ప్రభు చైతన్య మాట్లాడుతూ..**

ప్రస్తుత కాలంలో జెన్ జీ యువత వ్యసనాల వైపు మల్లుతున్న తరుణంలో ఆధ్యాత్మికత వైపు, సంస్కృతికి, కళల వైపు ఇండస్ ఫౌండేషన్, ఏనుగుల రాకేష్ రెడ్డి మళ్లిస్తున్న తీరు ఎంతో గొప్పదని అన్నారు.

**వీహెచ్పీ నేత శ్రీ రామ్ ఉదయ్ మాట్లాడుతూ..**

గత ఆరేళ్లుగా దిగ్విజయంగా నడుస్తున్న ఈ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం కేవలం ఒక ఇండస్ ఫౌండేషన్ కార్యక్రమం లాగా కాకుండా ఒక కాకతీయుల ఉత్సవంగా, ఓరుగల్లు ప్రజల పండగగా, మినీ కుంభమేళా గా జరుగుతుంది.మన ప్రాంత విశిష్ఠతను ఈ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం జాతీయ స్థాయిలో ఇనుమడింపచేస్తుందని అన్నారు. ఈ నెల 15 హన్మకొండ, హయగ్రీవాచారి గ్రౌండ్స్ లో ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ ను కత్తిల అభిషేక్, ఇండస్ ఫౌండేషన్ కార్యదర్శి పురుషోత్తం యాదవ్, కార్యక్రమం కోఆర్డినేటర్ లు సుకాంత్, దీపక్, అఖిల్ రెడ్డి, వంశీ, చిర్ర సుమన్, శానబోయిన రాజ్ కుమార్, దేవయ్య, కొమురయ్య, రాజేందర్, కొడారి రవి, లక్ష్మణ్, భాస్కర్, నరేష్, తిలక్ రెడ్డి, రమేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాటమరాజు ధైర్యం, న్యాయం, స్వాభిమానానికి ప్రతీక

### సిద్ది రమేష్ యాదవ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు

**విజేత,చెన్నూరు :** చెన్నూరు మండలంలోని కత్తెరసాల మల్లన్న ప్రాంగణంలో కాటమరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యాదవ జేఏసీ అధ్యక్షులు సిద్ది రమేష్ యాదవ్ మాట్లాడుతూ...కాటమరాజు భారత చరిత్రలో చిరస్మరణీయమైన ప్రజానాయకుడు. ధైర్యం, న్యాయం, స్వాభిమానం ఆయన జీవితానికి ప్రాణం. ప్రకృతి ప్రేమికుడిగా, గో సంరక్షకుడిగా, యదు వంశానికి చెందిన రాజు ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించారు. కాటమరాజు పాలన ప్రజాహితం కేంద్రంగా సాగింది. సమానత్వం, సామాజిక న్యాయం, మానవ విలువలు ఆయన పరిపాలనకు పునాది అయ్యాయి.ప్రకృతితో అనుబంధం కలిగిన పాలన ఆయన ప్రత్యేకత. అడవులు, పశుసంపద, ముఖ్యంగా గో సంరక్షణకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత అప్పటి సమాజానికి దిశానిర్దేశం చేసింది. ప్రజల జీవనోపాధి, భద్రత, గౌరవం ఆయన పాలనలో ప్రధానంగా నిలిచాయి. ధైర్యసాహసాలతో పాటు సామాజిక చైతన్యాన్ని ప్రజల్లో రగిలించిన మహానుభావుడు కాటమరాజు. కాటమరాజు జీవిత చరిత్ర యువతకు ఆదర్శం. స్వాభిమానం కోసమే కాదు, సమాజ హితార్థం కోసం పోరాడాల్సిన బాధ్యతను ఆయన మనకు నేర్పించారు. యుగయుగాల పాటు ఆయన త్యాగం, పోరాటం, ప్రజాసేవ స్ఫూర్తిగా నిలుస్తాయి. కాటమరాజు జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, న్యాయం, ప్రజాహితం కోసం ప్రతి ఒక్కరం కృషి



చేయాలని పిలుపునిస్తున్నాం.ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టి - జేఏసీ నిట్టూరి సారయ్య, రామటెంకి లక్ష్మణ్ శంకర్ గౌడ్, అక్కల రాజన్న యాదవ్,నరిగే మొండి యాదవ్, మేకల రాజన్న యాదవ్, వీరబోయిన శ్రీనివాస్ యాదవ్, అక్కల కిట్టేష్ యాదవ్, ములకల సత్యం యాదవ్, నరిగే బాపు యాదవ్, కాటవేన గంగేష్ యాదవ్, అంగ పవన్ యాదవ్, కాటవెన మల్లేష్ యాదవ్, బూసరి పవన్ కళ్యాణ్ యాదవ్, మల్లెవేన మల్లేష్ యాదవ్, వీరబోయిన సమ్మయ్య యాదవ్, కాటవేన మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు

### కాంగ్రెస్ పార్టీకి భారీ విజయం అందించిన ప్రజలు..

### మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ..



**విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు,7 కార్పొరేషన్లలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించడం చూస్తుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనకు ప్రజల అపూర్వ మద్దతే నిదర్శనమన్నారు.ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు,చేపడుతున్న అభివృద్ధికి ప్రజలు అండగా నిలిచారని అన్నారు.దాదాపు 90 పై చిలుకు మున్సిపాలిటీలు,నాలుగు కార్పొరేషన్లలో సంపూర్ణం మెజారిటీ అందించి కాంగ్రెస్ పార్టీ పట్ల తమ అభిమానాన్ని చాటిన ప్రజలందరికీ నా కృతజ్ఞతలు తెలిపారు.గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో,నేటి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లోనూ అఖండ మెజారిటీతో గెలిపించి ప్రజలు కాంగ్రెస్ పార్టీపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీమార్గదర్శకంలో మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# గ్రీన్ హోమ్స్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

### నాదర్ గుల్ అక్రమ కట్టడాలపై కమిషనర్ కు కాంగ్రెస్ నేతల ఫిర్యాదు





**విజేత మహేశ్వరం :** గత కార్పొరేటర్లు, పాలకుల నిర్వాహణలో నాదర్ గుల్ డివిజన్లలో విపరీతంగా అక్రమ కట్టడాలను ప్రోత్సాహించారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆగ్రహం వ్యక్తం చేశారు. నాదర్ గుల్ గ్రామంలో గ్రీన్ హోమ్స్ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ సరస్వతికి పలు విజ్ఞప్తులు చేశారు, కాలనీ వాసులు. బిల్డర్ సహా అక్రమ నిర్మాణాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు, లక్ష్మారెడ్డి. వానాకాలంలో ఇండ్ల మధ్యలో పారే వరద నీరుతో ముప్పు పొంచి ఉందని కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. ప్రజలకు, కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను చెప్పారు.నాదర్ గుల్ లో అక్రమ లేఅవుట్స్, నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కె.ఎల్.ఆర్, అధికారుకులను ఫోన్లో సంప్రదించారు.జిహెచ్ఎంసి డివిజన్ కాలనీ సమస్యలపై వెంటనే నివేదికలు తయారు చేయాలని అధికారులకు తెలిపారు . ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం నాదర్ గుల్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# సాగు భూములన్నిటికి రైతు భరోసా ఇవ్వాలి



**విజేత కృష్ణ :** తెలంగాణ ప్రభుత్వం ఖరీఫ్,రబీ సీజన్ అనకుండా సకాలంలో రైతులకు పెట్టుబడి సాయం రైతు భరోసా డబ్బులు వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయాలని కృష్ణ బీజేపీ మండల మాజీఅధ్యక్షుడు జి శ్రీనివాసులు కోరారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఎకరాలు 15000 ఇవ్వాలి కానీ 12000 వేలు మాత్రమే ఇస్తున్నారు.అప్పుడు అలా మోసం చేసి 3000 తక్కుచేస్తే ఇప్పుడు కొత్తగా యాసంగిలో పంటలు వేసిన వారికి శాటిలైట్ ఆధారంగా రైతు భరోసా ఇస్తాం అనడం సరి అయినది కాదు అని అన్నారు.పంటలు సాగు చేసే భూములన్నిటికి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది కావున వెంటనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసి ఆదుకోవాలని వారు తెలిపారు

# రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు జడ్పీ హెచ్ఎస్ ల్యాబర్తి విద్యార్థి సంకినేని జయచంద్ర



**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** ఈనెల10వ తేదీన వరంగల్ ఓసిటీ క్రీడా ప్రాంగణంలో జరిగిన వరంగల్ జిల్లా స్థాయి సీఎం కప్ బేస్ బాల్ ఎంపిక పోటీలో వర్ధన్నపేట మండలం జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాల విద్యార్థి సంకినేని జయచంద్ర (9 వ తరగతి) పాల్గొని తన క్రీడా ప్రతిభతో గచ్చిబౌలి క్రీడా ప్రాంగణం హైదరాబాద్ లో ఈనెల 17 నుండి 20 తేదీ వరకు జరుగు రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలలో పాల్గొనే వరంగల్ జట్టుకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగం శైలజ, వ్యాయామ ఉపాధ్యాయులు జలగం రఘువీర్ తెలిపారు తన క్రీడా ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎస్. జయచంద్ర ను గ్రామ సర్పంచ్ మన్నూరు శారద సోము, ఉప సర్పంచ్ సంకినేని గంగరాజు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పబ్బోజు సునీత మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు

# వరంగల్ ఎంజీఎం లో దారుణం

మృతదేహాన్ని చేతులపై తీసుకెళ్లిన కుటుంబ సభ్యులు



**విజేత,హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** వరంగల్ ఎంజీఎంలో దారుణం చోటుచేసుకుంది. ఖమ్మంకు చెందిన కాంతారావుకు గుండెపోటు రావడంతో శుక్రవారం ఎంజీఎంకు తీసుకొచ్చారు. సాయంత్రం మృతి చెందగా మృతదేహాన్ని బయటకు తీసుకురావడానికి సిబ్బంది నిరాకరించారు. కనీసం స్ట్రెచర్ కూడా ఇవ్వలేదు. దీంతో చేసేది లేక కుటుంబ సభ్యులే మృతదేహాన్ని చేతుల మీదుగా తీసుకెళ్లి అంబులెన్స్లో ఎక్కించారు. మానవత్వం మరిచిన ఆస్పత్రి సిబ్బంది, అధికారుల తీరుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# అనాధ ఆశ్రమ గూడు కోసం 10 లక్షలు విరాళం ఇచ్చిన కె ఎల్ ఆర్

మాతృదేవోభవ అనాధశ్రమానికి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చేయూత





**విజేత మహేశ్వరం :** నాదర్ గుల్ గ్రామంలో సమస్యలపై పర్యటన అనాధలకు పండ్లు పంపిణీ చేసిన కె ఎల్ ఆర్ ట్రస్ట్ ఛైర్మన్,అభాగ్యుల గూడు కోసం పేదల పెన్నిధి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మానవత్వం చాటుకున్నారు. జిహెచ్ఎంసి పరిధి నాదర్ గుల్ డివిజన్ పరిధిలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కేఎల్ఆర్ , క్షేత్రస్థాయిలో పర్యటించారు.నాదర్ గుల్ లోని మాతృదేవోభవ అనాధ ఆశ్రమాన్ని సందర్శించారు. మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న వారిని, అభాగ్యులను చేరదీస్తున్న ఆశ్రమ నిర్వాహకులు గట్టు గిరిని అభినందించారు. నూతన భవన నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. కె.ఎల్.ఆర్ ట్రస్ట్ నుంచి రూ. 10లక్షల భవన నిర్మాణానికి మెటీరియల్ ఇస్తామని ఛైర్మన్ లక్ష్మారెడ్డి, చెప్పటంతో నాదర్ గుల్ కాంగ్రెస్ నేతలు, అనాధాశ్రమ నిర్వాహకులు, స్థానిక ప్రజలు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. పేదలకు పండ్లు పంపిణీ చేసిన తన జీవితాంతం బడుగు, బలహీన వర్గాలు, పేదలు, అభాగ్యులకు సేవ చేసేందుకే కెఎన్ఆర్ ,ట్రస్ట్ స్థాపించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాదర్ గుల్ డివిజన్ నాయకులు, ఆశ్రమ నిర్వాహకులు, అభాగ్యులు, స్థానికులు పాల్గొని లక్ష్మారెడ్డికి,ఘన స్వాగతం పలికారు.

# శరవేగంగా సాగుతున్న సీసీ రోడ్డు పనులు





**అక్షరవిజేత,రాయికోడ్:** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని ప్రధాన రహదారి నుండి ప్రాథమికోన్నత పాఠశాల మీదుగా అంగన్వాడీ కేంద్రం,ఉర్దూ మీడియం పాఠశాల వరకు ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద 25 లక్షల నిధులతో మంజూరు అయిన సీసీ రోడ్డు పనులు బిరాద్దార్ సంగమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో శరవేగంగా సాగుతున్నాయి.మండల నాయకులు, సర్పంచ్ బలమ్మోళ్ల రాధ తుకారం,అధికారుల సమన్వయంతో బిరాద్దార్ సంగమేశ్వర్ పాటిల్ దగ్గరుండి పనులను చేయిస్తున్నారు.ఈ సీసీ రోడ్డు పనులను ఏఈ దేవయ్య,వీరభద్రేశ్వర ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్) పలువురు గ్రామస్తులు శనివారం పరిశీలించారు.

# మహాశివరాత్రి సందర్భంగా రామలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకాలు




**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయుల నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో అర్చకులు ముసునూరు నరేష్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఈనెల 15 ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పునరస్కరించుకొని రామాలయంలో కొలువుతీరిన శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ఉదయం ఐదు గంటల నుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ప్రత్యేక అర్చనలు అభిషేకాలు నిర్వహించబోతున్నామని ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్, బటిక స్వామి, మాదాసు అర్జున్, మాదాసు మొగిలి, బూర రాజగోపాల్, ఉయ్యాల బిక్షపతి, దయ్యాలభద్రయ్య, పాండవుల భద్రయ్య, మోటుపోతుల రాజన్న గౌడ్ తదితర సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అబద్ధాలకు సరైన సమాధానం

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అబద్ధాలకు మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు అసలైన సమాధానం చెప్పారని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రెండేళ్లుగా రెండు రూపాయలు కూడా తేలేని ఎమ్మెల్యే 200 కోట్లు మున్సిపల్ అభివృద్ధికి తెచ్చానని పదేపదే చెప్పడం, ఆర్భాటపు ప్రచారం చేయడం ప్రజలకు నచ్చలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎమ్మెల్యేగా తీసుకువచ్చిన నిధులతో కూడా పనులు చేయకుండా రెండేళ్లుగా పెండింగులో పెట్టిన ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల ముందు హడావుడి చేసి బోర్లా పడ్డారని ఆయన విమర్శించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఆక్టోపస్ వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు 60 కోట్లు, చెరువు కట్ట సుందరీకరణ పనులకు 18.90 కోట్లు, వంద పడకల ఆసుపత్రికి 37.50 కోట్లు, మినీ స్టేడియం నిర్మాణానికి 2.50 కోట్లు, బైపాస్ రోడ్డు నిర్మాణానికి 3.60 కోట్లు, కాలనీలు, బస్తీలలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి 20 కోట్లు, చేపల అభివృద్ధి భవనానికి రెండు కోట్లు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి 4.50 కోట్లు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణానికి 1.50 కోట్లు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మంజూరు చేయించారని ఆయన వివరించారు. మంచిరెడ్డి హయాంలో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే చెప్పుకున్న గొప్పలు ప్రజలకు రుచించలేదని అన్నారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, పూల మార్కెట్ వినియోగంలోకి తేవడానికి కూడా ఆలోచన లేదని, వీళ్లు నిధులు తెస్తామంటే నమ్మడానికి ప్రజలు అమాయకులు కాదని ఆయన చెప్పారు. ఇప్పటికైనా నిజాలు మాట్లాడడం, నిజాయితీగా పని చేయడం కాంగ్రెస్ నాయకులు అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీకి ఇంతటి గొప్ప విజయం అందించిన మున్సిపల్ ప్రజలకు, కష్టపడిన కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కోటగుళ్ళ శివ కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం







**విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళు లోఈ నెల 15న నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి గణపురం మండల కేంద్రంలోని దేవాలయాలు మండల అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వాన పత్రికలను శనివారం అందజేశారు. మండల కేంద్రంలోని గ్రామదేవతలు, పోచమ్మ తల్లి, శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయం,దక్షిణముఖ ఆంజనేయ స్వామి సాయిబాబా దేవాలయాల్లో వేద పండితులు గోవర్ధన దుర్వాస ఆచార్యులు, వేణుగోపాలచార్యులు వినయ్ లకు గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ స్థానిక సిఐ కరుణాకర్ రావు, తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్,ఎస్ఐ రేఖ ఆశోక్, రెండవ ఎస్ఐ గైకవాడ అమూల్య , గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష,విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణలకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ ఆహ్వాన పత్రికలను అందజేశారు. సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు అందజేశారు.

# గ్రామం లో మాపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు ఖబర్దార్

సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ దయ్యాల కృష్ణవేణి శ్రీను



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామంలో గత కొన్ని రోజుల నుండి గ్రామంలో కొంతమంది వ్యక్తులు గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శ్రీను, గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతుంటే అడ్డు పడుతూ ,మాకు సంబంధం లేని విషయాలలో కావాలని తప్పుడు ప్రచారం చేయడం న్యూస్ పేపర్ కి ఇవ్వడం, నన్ను గానీ మా భర్త శీను ను గాని మా పాలకమండలినీ గాని బ్లాక్ మెయిల్ చేయడం, ఇలాంటి ఎన్నో మాపై తప్పుడు ప్రచారం చేయడం, వాళ్లకు మేము ఒక్కటే చెప్పాలి అనుకుంటున్న ముందు మాజీ సర్పంచ్ కాసుల సురేష్, గత ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా ఉండి సిరిగిరి పురం గ్రామానికి ఏమీ అభివృద్ధి పనులు చేశావు, మళ్లీ ఎలక్షన్లో మా పై సర్పంచ్ గా పోటీ చేసి ఒక వార్డ్ మెంబర్ గా కూడా గెలవలేదు అలాంటిది మేము సర్పంచ్ గా గెలిచిన తర్వాత చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నావ్ కానీ ఇకనుండి ఆ బుద్ధి మానుకో ఎందుకంటే గతంలో మంచి పేరు ఉంది మాజీ సర్పంచ్గా ఉన్నారు, ఇప్పటికైనా మాపై పాలకవర్గం పై తప్పుడు ప్రచారాలు మానుకొని ఉండాలని హెచ్చరిస్తున్నాం. సిరిగిరి పురం గ్రామ సర్పంచ్ దయ్యాల కృష్ణవేణి శ్రీను,

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన పల్లె గోపాల్ గౌడ్





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆదిభట్ల సర్కిల్ పరిధిలోనీ కొంగరకలాన్ డివిజన్ లో శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నాయక్ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.పల్లె గోపాల్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వనం శ్రీనివాస్, నీళ్ళ హరిదాసు గౌడ్, కోల నాగేష్, గ్రామ యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే నివాసం లో కాంగ్రెస్ యువజన నాయకుడి పుట్టినరోజు వేడుకలు





**విజేత/పరకాల :** ఈరోజు పరకాల నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మునిగంటి విష్ణువర్ధన్ పుట్టినరోజు సందర్భంగా పరకాల నియోజవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసం లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఎమ్మెల్యే ఆశీస్సులు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పరకాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుప్పటి సాంబశివుడు ఏ ఎం సి మాజీ డైరెక్టర్ పసుల అన్న స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు దొమ్మటి బాపురావు సుధామల్ల కిషోర్ గూడెల్లి కార్తీక్ మరియు యం డి సల్మాన్గారు పాల్గొన్నారు.

# మొట్లపల్లి గ్రామం లో సైడ్ డ్రైనేజీ శుభ్రం చేయిస్తున్న ఫస్ట్ వార్డ్ మెంబర్ నాగపురి శ్రీనివాస్..



**విజేత:జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో ఫస్ట్ వార్డ్ మెంబర్ గా గెలిచిన నాగపూరి శ్రీనివాస్ గ్రామం పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో తానే రంగంలోకి దిగి సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో సైడ్ డ్రైనేజ్ ను శుభ్రంచేయిస్తూ న్నాడు. అతను మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నాడు.

# కోకో పోటీలలో నియోజకవర్గ మొదటి స్థానంలో నిలచిన బాల్కొండ బాలికల జట్టు



**విజేత, బాల్కొండ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా శుక్రవారం మరియు శనివారం బాల్కొండ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో బాల్కొండ బాలికల జట్టు కోకో లో మొదటి స్థానాన్ని,కబడ్డీ రెండో స్థానాన్ని మరియు వాలీబాల్ రెండో స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ అత్యంత ప్రతిభా కనబరిచిన విద్యార్థులను, మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పిడి రాజ్ కుమార్ ను అభినందించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విజేతలను,ఎంపికైన క్రీడాకారులను ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, ఎంఈఓ బట్టు రాజేశ్వర్ లు అభినందించారు. పిడి రాజ్ కుమార్ ను ప్రత్యేకంగా ప్రశంసించారు.ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి విజయభాస్కర్ రెడ్డి మరియు మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో కూడా బాల్కొండ విద్యార్థినిలు రాణించి మండలానికి పేరు ప్రత్యేకతలు తీసుకురావాలన్నారు.

# కార్పొరేషన్ లో ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం

విలేకరుల సమావేశంలో ఎంపీ అరవింద్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో బిజెపి ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఎంపీ అరవింద్ మాట్లాడుతూ 40 శాతం మైనార్టీలు ఉన్నా బిజెపికి 28 సీట్లు రావడం గర్వకారణం అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుతంత్రాలు పన్నినా ప్రజలు బిజెపికి బ్రహ్మరథం పట్టారన్నారు. ఇందూరు ప్రజలకు బిజెపి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. టిఆర్ఎస్ కార్పొరేటర్ ను ఇంటి నుంచి ఎత్తుకు రావడానికి ఏసిపి, ఎస్ ఐ లు ఎందుకు అని వారికి అందుకే జీతాలు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందని అన్నారు. నా మీద కేసు పెట్టడం కాదు నేనే పోలీసులపై లా అండ్ ఆర్డర్ బ్రేక్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్, ఎంఐఎం ఒకటేనని తాము ముందు నుంచి ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో అదే జరిగిందన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కోర్టులను క్షమించేది లేదని అరవింద్ హెచ్చరించారు. సాంకేతికంగా తాము ఓడినా బీజేపీ పెరిగిందన్నారు. మున్సిపల్ కాలపరిమితి ముగిసే లోగా ఇందూర్ పేరు మారడం ఖాయమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి తదితరులున్నారు.

## పీ ఎం జి యువసేన ఆధ్వర్యంలో జన హృదయ నేత పబ్బ మహేష్ గుప్తకు జన్మదిన వేడుకలు.!!



**విజేత, శివంపేట :** శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా జన్మదినం సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా యువసేన ఆధ్వర్యంలో శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో హోమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం శివంపేట గ్రామ దేవత దుర్గామాత దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి ప బ్బ మహేష్ గుప్తా హాజరవుతున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మాట్లాడుతూ అపర భగీరథుడు స్నేహశీలి నీరడంబరలు అన్నా అంటే నేనున్నా అని పలికే మంచి మనిషి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి అవసరాలను తెలుసుకొని సహాయ సహకారాలను అందిస్తున్న మన మన ప్రియతమ నాయకులు పబ్బ మహేష్ గుప్తా ఉమామహేశ్వర స్వామి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నాము అని పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు అన్నారు.

## శ్రీనివాస హై స్కూల్‌లో పుల్వామా వీరులకు ఘన నివాళి



**విజేత, ఇబ్రహీంపట్నం :** శ్రీనివాస హై స్కూల్‌లో 14 ఫిబ్రవరి 2019న జరిగిన పుల్వామా ఉగ్రదాడిలో వీరమరణం పొందిన 40 మంది భారత సైనికుల జ్ఞాపకార్థం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ "జై జవాన్ – జై కిసాన్" నినాదాలతో దేశభక్తిని ప్రదర్శిస్తూ, "జై జవాన్" ఆకారంలో నిలబడి సైనికులకు ఘన వందనాలు తెలిపారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ లక్కరాజు రాధిక మాట్లాడుతూ... దేశాన్ని కాపాడేందుకు ప్రాణత్యాగం చేసిన వీర సైనికుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని, ప్రతి విద్యార్థిలో దేశభక్తి భావన పెంపొందించాలని, వారి కుటుంబాలకు మన పాఠశాల తరఫున మనోధైర్యం అందించాలని పేర్కొన్నారు. డైరెక్టర్ లక్కరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఫిబ్రవరి 14 యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేయడం ఎంతో అవసరమని, మూడు రంగుల జాతీయ పతాకంతో విద్యార్థులు చుట్టూ నిలబడి సైనికులకు వందనాలు తెలియజేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి దేశభక్తి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నియమితంగా నిర్వహిస్తున్నామని, సైనికుల శ్రమ, త్యాగాలను గౌరవించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, సైనికుల పట్ల గౌరవ భావన మరింతగా పెంపొందినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## భార్య పిల్లలు మిస్సింగ్ : పోలీసుల వేట



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** గోపాల్పేటలోని ఒక కుటుంబంలో వివాహిత మహిళా మిస్సింగ్ కేసు నమోదైంది. గోపాల్పేటకు చెందిన ఈశ్వరమ్మ అనే ఆమె తన కూతురు నీలం యాదమ్మ (30) ఫెబ్రవరి 7, 2026న ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదని ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. నీలమ్మకు పెద్దకొత్తపల్లికి చెందిన రామకృష్ణతో ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఒక పాప, ఒక బాబు కలరు. 20 రోజుల క్రితం ఈశ్వరమ్మ తన కూతుర్ని బోనాల పండుగ సందర్భంగా గోపాల్పేటకు తీసుకొని వచ్చింది. నీలమ్మతో పాటు ఒక మూడు సంవత్సరముల బాబు (కన్నయ్య), ఐదు సంవత్సరముల కూతురు (మనిషా) కలరు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## ఉచిత వృత్తి శిక్షణ తరగతులు ప్రారంభం



**విజేత బెల్లంపల్లి :** మాదారం టౌన్ షిప్ లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత మగ్గం , స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులను బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర్ రెడ్డి , సేవా సమితి అధ్యక్షురాలు ఎం పద్మ విజయ భాస్కర్ రెడ్డి లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి అంత గొప్ప వ్యవస్థ మరొకటి లేదన్నారు. ఉద్యోగులకే కాకుండా ప్రభావిత ప్రాంత ప్రజలకు కూడా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. మహిళలు స్వశక్తి తో ఎదిగేందుకు వృత్తి శిక్షణ లైన జూట్ బ్యాగులు, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీసియన్, డ్రైవింగ్ శిక్షణలు ఇప్పిస్తుందన్నారు. శిక్షణలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా కుటుంబానికి బాసటగా నిలవాలని కోరారు. సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎం పద్మ విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. మార్కెట్ డిమాండుకు తగ్గట్టుగా ఉత్పత్తులు తయారు చేసేలా నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు బయ్య మొగిలి, అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు ఉజ్వల్ కుమార్ బెహెర, నళిని నరేందర్ , పర్సనల్ హెచ్ ఓ డి ఎం శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ అధికారి డి ప్రశాంత్ , శిక్షకులు చంద్రకళ , శైలజ తదితరులు పాల్గొన్నారు..

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పుల్వామా అమరవీరులకు నివాళులు




**విజేత, బాల్కొండ :** బాల్కొండ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పుల్వమా ఘటనలో అమర వీరులయినా జవన్లకు నివాళులు అర్పించడం జరిగింది మరియు సుష్మా స్వరాజ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్కొండ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆరేపల్లి నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి జమిలిగిరి సాయికిరణ్, ఉపాధ్యక్షులు కాల రవి, పట్టణ అధ్యక్షుడు నందిన్,బీజేవైఎం అధ్యక్షులు సేరియల కార్తీక్,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రవి,సీనియర్ నాయకులు సేరియల జగన్,ఠాకూర్ రాము, రాంకిషన్, వినోద్, లింగం, తోట నవీన్, దశరథ్ మరియు బిజెపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చైతన్య కళాశాలలో ఘనంగా వీడ్కోలు పార్టీ









క్రీడలు మరియు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యార్థులు ప్రణాళికతో చదవాలి

నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యలో ఆర్థిక సాయం

కళాశాల కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి

**విజేత తాండూరు :** తాండూరు పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలోని ఘనంగా వీడ్కోలు పార్టీ జోష్... ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము.. చదువులమ్మ చెట్టు నీడలో.. వీడలేమంటు... వీడుకోలంటు వెళ్లిపోతున్నాము చిలిపితనపు చివరి మలుపులో.. వి మిస్ ఆల్ ద ఫన్.. వి మిస్ ఆల్ ద జాయ్.. వి మిస్ యూ.. అంటూ ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు వీడ్కోలు చెప్పుకున్నారు. ఇంతకాలం కలిసి చదువుకున్న స్నేహితులను వదిలి వెళ్లాల్సి రావడంతో గుండె లోతుల్లో నుంచి తన్నుకు వస్తున్న దుఃఖాన్ని దిగమింగుకుంటూ కన్నీటితో ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణ చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు . పరీక్షలు అంటే భయపడకుండా ప్రణాళికబద్ధంగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఎల్లప్పుడూ తాము వెన్నంటూ ఉంటామని పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో మరియు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జగ్జీవన్ రెడ్డి, యాజమాన్య బృందం నిర్మల మధుసూదన్ రెడ్డి, రాము, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడుపాయల జాతరకు భారీ పోలీసు బందోబస్తు

ఎడుపాయల జాతరలో సీసీటీవీ నిఘా, కంట్రోల్ రూమ్ ఏర్పాటు

క్యూలైన్లు, పార్కింగ్ నిబంధనలు

రాత్రంతా ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పోలీసుల నిఘా

భక్తులు పోలీసుల సూచనలు పాటించాలి

మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు





**విజేత,పాపన్నపేట :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు జరిగే ఏడుపాయల వనదుర్గా మాత జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. జాతర ప్రాంగణం మొత్తం సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో ఉంచినట్లు, భక్తుల భద్రత దృష్ట్యా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకుని వెళ్లేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భక్తులు అనుమానాస్పద వస్తువులను తాకవద్దని, పోలీసు సిబ్బంది సూచించిన ప్రాంతాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయాలని సూచించారు. క్యూ లైన్స్ తప్పనిసరిగా పాటించాలని, బారికేడ్స్ దాటి రాకూడదని అన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని కోరారు. విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించవద్దని హెచ్చరించారు. గొడవలు, తగాదాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, షీ టీమ్స్, మహిళా పోలీసు సిబ్బంది, మఫ్టీ టీమ్స్‌ను మోహరించినట్లు తెలిపారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాత్రి వేళల్లో మఫ్టీ పార్టీలు, క్యూఆర్‌టీ పార్టీలతో, ఫుట్ పెట్రోలింగ్ ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు. దొంగతనాలు, ఇతర అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. భక్తులు నీటి లోతు తెలియని ప్రదేశాల్లోకి వెళ్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయల జాతర బందోబస్తును జిల్లా ఎస్పీ స్వీయ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బందోబస్తులో ఒక అదనపు ఎస్పీ, 4గురు డీఎస్పీలు, 19 మంది సీఐలు, 66 మంది ఎస్ఐలు, 150 మంది ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు, 220 మంది కానిస్టేబుళ్లు, 120 మంది మహిళా పోలీసు సిబ్బంది, 266 మంది హోంగార్డులు, బీడీ టీమ్స్, 9 స్పెషల్ పార్టీలు కలిపి సుమారు 900 మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జాతర ప్రాంతాన్ని 4 సెక్టార్లుగా విభజించి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు, భక్తుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ, పోలీసు సిబ్బందికి సహకరించి మహాశివరాత్రి ఉత్సవాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాటనీ ఇంగ్లీష్, తెలుగు, కామర్స్, కంప్యూటర్, జువాలజీ సబ్జెక్టుల్లో ఖాళీలు

ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం

ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న బాటనీ ఇంగ్లీష్, తెలుగు, కామర్స్, కంప్యూటర్, జువాలజీ గెస్ట్ లెక్చరర్ పోస్టులలో ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55% మార్కులతో పాటు(ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం) పీహెచ్డీ అర్హత కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. పీహెచ్డీ లేనిపక్షంలో నెట్ అర్హత కలవారికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నెట్ తర్వాత స్లెట్ లేదా సెట్ అర్హత గల వారిని తీసుకుంటామని స్పష్టం చేశారు. పై అర్హతలు అభ్యర్థులు లేని పక్షంలో సంబంధిత సబ్జెక్టులో పీజీ చేసిన వారిని పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. డిగ్రీ స్థాయిలో బోధన అనుభవానికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించవలసి ఉంటుందని స్పష్టం చేశారు. ఎంపికైన వారికి ఒక్కో పీరియడ్ కు 390 రూపాయల చొప్పున రోజుకు గరిష్టంగా 4 పీరియడ్లను ఇవ్వడం జరుగుతుందని, గరిష్టంగా నెలకు 72 పీరియడ్లకు గాను 28,080 రూపాయల రెమ్యూనరేషన్ లభిస్తుందని వివరించారు. ఇంటర్వ్యూలు మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిల్లా ఐడి కళాశాలలో నిర్వహించడం జరుగుతుంది ఇంటర్వ్యూ నిర్వహించే తేదీ సమయం సమాచారం మీకు ప్రత్యక్షంగా ఫోన్ ద్వారా మరియు మెసేజ్ వాట్సాప్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు

**దరఖాస్తుకు సర్టిఫికెట్లు జతచేయండి**

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు 1వ తరగతి నుంచి డిగ్రీ వరకు బోనఫైడ్ అండ్ కండక్ట్ సర్టిఫికెట్లతోపాటు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, పిహెచ్డి, నెట్, సెట్ తదితర ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లతోపాటు ఆధార్ కార్డు, లోకల్ సర్టిఫికెట్ జిరాక్స్ ప్రతులను దరఖాస్తుతో పాటు జత చేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇట్టి దరఖాస్తులను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కార్యాలయంలో ఈనెల 18వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటల లోపు అందజేయాలని సూచించారు. వివరాలకు సందేహాలకు 9959269975 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు

## శంకర్ తండాలో బోగ్ బండార్ అన్నదాన కార్యక్రమం!!





**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తాండ గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండా లో శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తాండ పెద్దలు యువకుల సమక్షంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గిరిజన సోదరులు తెలిపారు. ఈ సందర్భంగా బాలు నాయక్,గిరిజన సోదరులు మాట్లాడుతూ లంబాడీల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. ప్రజల మేలు కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు. వీటిలో ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం వంటివి ప్రధానమైనవి. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ చేశారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారు. ఊరికి దూరంగా అడవిలో స్థిరమైన తండా వ్యవస్థను పటిష్ఠంగా నిర్మాణం చేశారు. మూఢనమ్మకాలు, హింస, మద్యపానం మొదలైన వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని ఆయన బంజారాలకు హితోపదేశం చేశారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని రాంజీనాయక్ తండాలో జన్మించారు సేవాలాల్. తండ్రి భీమానాయక్, తల్లి ధర్మిణి బాయి సేవాలాల్ పశువులను మేపడానికి వెళ్లే వారు. తల్లి తనకిచ్చిన చద్దిని ఆకలితో ఉన్నవారికి పెట్టి, అడవిలో దొరికే బంకమట్టితో రొట్టెలు చేసి తినేవారాయన. ఈ విచిత్ర ప్రవర్తన తల్లితండ్రులకు, తండాలోని ప్రజలకు ఆశ్చర్యం కలిగించేది. ఆకలితో ఉన్నవాడికి అన్నం, దాహంతో ఉన్నవాడికి మంచి నీళ్ళు ఇవ్వాలని, దారి తప్పిపోయి ఆగమవుతున్న వారికి మంచి మార్గం చూపించాలని, సహాయం కోరిన వారికి అండగా ఉండాలని, ఏడుస్తూ కూర్చుంటే ఉన్నతులు కాలేరని... ఎన్నో జీవిత సత్యాలను తెలియజేశారు. క్షణంలోనే మన మాటలు ఏ ఖండాంతరాలకైనా చేరిపోతాయని, నీళ్ళను సైతం డబ్బుతో కొనాల్సిన రోజు వస్తుందని, ఎడ్లు లేకుండానే బండ్లు నడుస్తాయని... నేడు మన అనుభవంలో ఉన్న సెల్ఫోన్, నీళ్లు, వాహనాలను గురించి ఆనాడే సేవాలాల్ చెప్పారు. ఈయన మహిమలపై అనేక కథనాలున్నాయి. బంజారాల ఆరాధ్యదైవమైన సేవాలాల్ మహరాజ్ జీవితం యావత్ సమాజానికి ఆదర్శప్రాయం. గోర్బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలి, సేవాలాల్ విగ్రహాన్ని పార్లమెంట్లో ప్రతిష్ఠించాలి, ఈయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి. సేవాలాల్ జయంతి రోజైన ఫిబ్రవరి 15ను సెలవు దినంగా ప్రకటించి, జయంత్యుత్సవాలు నిర్వహించాలని బంజారాలు కోరుతున్నారు. ఈ సందర్భంగా శంకర్ తండాలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గిరిజన సోదరులు విజ్ఞప్తి చేశారు.

## జానంపేటలో మాజీ వార్డ్ మెంబర్ పసల నరసింహారావును పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**విజేత, పినపాక :** జానంపేట గ్రామపంచాయతీ ముకుందాపురం బీఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామ మాజీ వార్డ్ మెంబర్ పసల నరసింహారావు అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. కాలులో ముల్లు గుచ్చుకోవడంతో ఇన్ఫెక్షన్ తీవ్రరూపం దాల్చి సెప్టిక్ కావడంతో వైద్యుల సూచన మేరకు మూడు కాలి వేళ్లను తొలగించాల్సి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ పినపాక సీనియర్ నాయకులు, జానంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు, సభ్యులు మరియు కార్యకర్తలు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. నరసింహారావు గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ కాయం శేఖర్, సీనియర్ నాయకులు రవిశేఖర్ వర్మ మాట్లాడుతూ, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో సేవాభావంతో పనిచేసిన నాయకుడిగా నరసింహారావు గారి సేవలను గుర్తు చేశారు. గ్రామ ప్రజలు కూడా ఆయన త్వరితగతిన కోలుకోవాలని కోరుకుంటూ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏడుపాయల జాతరకు సర్వం సిద్ధం






## నేటి నుండే ఏడుపాయల జాతర ప్రారంభం

### భక్తులకు సకళ సౌకర్యాలు-పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**విజేత,పాపన్నపేట :** ఎల్లలు దాటి భక్తజనులను ఆకర్షిస్తూ చెరగని విశ్వాసాలకు ప్రతీకగా తెలంగాణ వాసుల ఆరాధ్యదైవం... భక్తజనుల కొంగుబంగారం...అశేష భక్తజనులకు ఆధ్యాత్మిక కేంద్రంగా ఏడుపాయల వనదుర్గాదేవి ఆలయం భాసిల్లుతోంది.ప్రతియేటా మహాశివరాత్రి ఏడుపాయల్లో అంగరంగ వైభవంగా జరిగే జాతర జీవన సంస్కృతి సాంప్రదాయాలను చాటిచెబుతూ విశిష్ట జానపద వేదికగా ఖ్యాతి నార్జించింది. కష్టాలు కడతేర్చే కరుణ మాతగా, కోర్కెలు తీర్చే కొండ దేవత గా, భక్తజన కోటితో వన దుర్గాదేవి శతాబ్ద కాలంగా ఇక్కడ పూజలందుకుంటుంది. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా ఏడుపాయల వన దుర్గా దేవి ఆలయం పొరుగు రాష్ట్రాల భక్తులను కూడా విశేషంగా ఆకర్షిస్తోంది. ఇరుకైన రాతి గుహలో వెలసిన దుర్గాభవాని ఆలయానికి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఏడు పాయలుగా చీలీ ప్రవహిస్తున్న మంజీరా నది ఒక పాయ ఒడ్డున ఎత్తయిన రాళ్ల గుట్టల మధ్య ఇరుకైన రాతి గుహలో దుర్గాదేవి అమ్మవారు వెలిసింది. ఒక నది ఏడుపాయలుగా చీలి ప్రవహించి మళ్లీ ఒకే చోట కలిసిన దృశ్యం ఇక్కడ అందరినీ ఆకర్షిస్తుంది. ఇలాంటి అత్యంత అరుదైన ప్రదేశంలో ప్రకృతి రమణీయ అందాల నడుమ గల ఆలయానికి ఘనమైన చారిత్రక నేపథ్యం ఉందని ప్రతీతి. ఏడుపాయల జాతర ఆదివారం నుండి ప్రారంభమై మంగళవారం వరకు జరుగుతుంది. వనదుర్గాదేవి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

**ఏడుపాయల ఓ మహాకుంభమేళా**

వన జాతర ఏడుపాయల మహా కుంభమేళ. అది పల్లె కాదు - నగరం అంతకంటే కాదు- అది ఒకప్పుడు దట్టమైన కీకారణ్యం ప్రాంతం అయినప్పటికీ ప్రతి ఏటా మహాశివరాత్రి ఉత్సవాలకు అక్కడ ఓ మహా నగరం వెలుస్తుంది. అది మూడు రోజులపాటు లక్షలాది జనం కనిపించి మాయమయ్యే మహా నగరం -మనకు కు ప్రత్యక్షంగా కనిపించే ఏడుపాయల జాతర. ఏడుపాయల జాతరంటే జనారణ్యం మే గుర్తుకొస్తుంది. ఒకప్పుడు ఏ సౌకర్యాలు ఉండేవికావు. ఇప్పుడు అధునాతన సౌకర్యాలు ఏర్పాటయ్యాయి. బండరాళ్లతో ఉండి ఏడుపాయల ప్రాంతంలో భక్తులు బండరాళ్ళ కు బొట్లు పెట్టి దుర్గాదేవి అమ్మవారిని పూజించి మేకలను కోళ్లను బలిస్తారు. ఒకప్పుడు ఎడ్ల బండ్లు, బండరాళ్లు చెట్లు కోణాల్లో వేసుకున్న గుడారాలే ఇల్లు సౌదాలు. ఇప్పుడు జాయింట్ వీల్ చక్రాలపై నుండి ఏడుపాయల జాతర విశ్వరూపాన్ని చూడొచ్చు. ఏడుపాయల సంస్కృతి సాంప్రదాయాలకు వైభవం. ఏడుపాయల జాతర పదం వింటే ఒళ్ళు పులకరిస్తుంది.

**మహాశివరాత్రి,బండ్లఉరేగింపు,**

రథోత్సవం ఇక్కడ ప్రధాన ఘట్టాలు.ఎక్కడ చూసినా బోనాలు, శివసత్తుల షిగాలు అంతా భక్తితన్మయంతో దుర్గానామస్మరణం.... జాతరలో బొమ్మల దుకాణాలు, స్వీట్ షాపులు ,చిన్న పిల్లలకు కు అవసరమైన వస్తువులు, పూజ అలంకరణ సామాగ్రి దొరికే దుకాణాలు, అత్తర్ సెంట్ దుకాణాలు ,బుక్కా కుంకుమ, పసుపు,దేవతామూర్తుల చిత్ర పఠాలు మొదలగు ఇతర దుకాణాలు పెద్ద ఎత్తున వెలిసాయి .రంగులరాట్నం, వీల్ చైర్ చక్రాలు, మోటార్ సైకిల్ ఫీట్లు చేసే షోలు, గుడారాలు కరెంటు అమ్మాయిలు, బేబీ డాన్స్ డాన్స్ బేబీ డాన్స్ ,ఇతరత్రా సర్కస్ సినీ చిత్రాలు మూవీ ఎన్నో యాత్రికులను జనరంజకం చేసేవి వెలిశాయి.

**ఏడుపాయల జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు**

నేటి నుండి ప్రారంభమయ్యే ఏడుపాయల జాతరకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించినట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీఓ రమాదేవి, ఆలయ ఈఓ వీరేశం లు తెలిపారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ల ఆధ్వర్యంలో పలుమార్లు వివిధ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ఏర్పాట్ల విషయంలో తగు సూచనలు ఇస్తూ చర్యలు తీసుకుంటున్నారు.జాతరలో అధికారులు అప్రమత్తంగా ఉండి తమతమ సేవలు అందించాలని అధికారులకు



సూచించారు.

**ముఖ్యంగా పోలీసు, రెవెన్యూ,**

దేవాదాయశాఖ, వివిధ శాఖల అధికారుల సహకారంతో సమన్వయంతో పనిచేసి ఏడు పాయల జాతరను విజయవంతం చేయాలని కోరారు.జాతరలో భక్తులకు నిరంతరం వైద్య సేవలు అందించేందుకు డిఎం అండ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో 350 మంది వైద్య ఆరోగ్య సిబ్బంది సేవలందించనున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ తరపున వివిధ ప్రాంతాల నుండి ఏడుపాయలకు సుమారు 400 బస్సులను నడిపేందుకు ఏర్పాట్లు చేశారు. జాతరలో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా 160 కెవి రెండు ట్రాన్స్ఫార్మర్లు, 100 కేవీ 15 ట్రాన్స్ ఫార్మర్స్ ను ఏర్పాటు చేసి మూడు రోజుల పాటు విద్యుత్ సేవలు అందించేందుకు విద్యుత్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జాతరలో మద్య నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకుని తమ సిబ్బందితో చర్యలు చేపట్టారు. జాతర ప్రాంతంలో పారిశుద్ధ్యాన్ని చక్కగా అమలు చేసేందుకు 400 మంది శానిటేషన్ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జాతరలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ఎస్పీ శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో డిఎస్పీ వివిధ విభాగాల పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వేంకటాద్రి కి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**విజేత ఎదులాపురం మున్సిపాలిటీ :** వరంగల్ క్రాస్ రోడ్ పరిధిలోని 30 వ వార్డు మదర్ థెరిసా కాలనీ కి చెందిన ఆశా వర్కర్ అన్నామణి తండ్రి వేంకటాద్రి అనారోగ్య సమస్యల కారణంగా ఉదయం తుదిశ్వాస విడిచారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కొట్టం శిరీష రెడ్డి వారి స్వగృహం నందు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం శిరీష రెడ్డి తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెంశేష్ రెడ్డి, ఇమ్మాన్యేలు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌరారం గ్రామంలో అఖండ హరినామ సప్తకు శ్రీకారం




**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లాలోని పిట్లం మండల పరిధిలో గౌరారం గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద అఖండ హరినామ సప్త కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మొత్తం ఏడు రోజులపాటు భక్తి శ్రద్ధలతో కొనసాగనుంది. ఈ సందర్భంగా మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుండి పలువురు మహారాజులు హాజరై హరినామ సంకీర్తనలు, భజనలు నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కీర్తనల్లో పాల్గొంటున్నారు. ఆలయ ప్రాంగణం భక్తి గీతాలతో మార్మోగుతోంది. ఈ కార్యక్రమాన్ని మాడపోచయ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంత్ రావు గ్రామ కమిటీ మరియు భజన మండలి సభ్యులు విట్టల్, అంజయ్య, రాములు, శంకర్, సంతు, రమేష్, సాయిలు తదితరులు కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. గ్రామ ప్రజల సహకారంతో అఖండ హరినామ సప్త కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

## వేంకటాద్రి కి నివాళులు అర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**విజేత ఎదులాపురం మున్సిపాలిటీ:** వరంగల్ క్రాస్ రోడ్ పరిధిలోని 30 వ వార్డు మదర్ థెరిసా కాలనీ కి చెందిన ఆశా వర్కర్ అన్నామణి తండ్రి వేంకటాద్రి అనారోగ్య సమస్యల కారణంగా ఉదయం తుదిశ్వాస విడిచారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కొట్టం శిరీష రెడ్డి వారి స్వగృహం నందు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం శిరీష రెడ్డి తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మా కమిటీ డైరెక్టర్ ఎన్. పి. చారీ,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెంశేష్ రెడ్డి, ఇమ్మాన్యేలు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జన హృదయ నేత పబ్బ మహేష్ గుప్తకు జన్మదిన వేడుకలు.!

### పీఎంజి యువసేన ఆధ్వర్యంలో!!



**విజేత, శివంపేట :** శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా జన్మదినం సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా యువసేన ఆధ్వర్యంలో శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో హోమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం శివంపేట గ్రామ దేవత దుర్గామాత దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి ప బ్బ మహేష్ గుప్తా హాజరవుతున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మాట్లాడుతూ అపర భగీరథుడు స్నేహశీలి నీరడంబరలు అన్నా అంటే నేనున్నా అని పలికే మంచి మనిషి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి అవసరాలను తెలుసుకొని సహాయ సహకారాలను అందిస్తున్న మన మన ప్రియతమ నాయకులు పబ్బ మహేష్ గుప్తా ఉమామహేశ్వర స్వామి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకుంటున్నాము అని పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు అన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో శివాని విద్యార్థుల ప్రభంజనం




**విజేత, హనుమకొండ :** భీమారం స్థానిక శివాని డిగ్రీ కళాశాల విద్యార్థుల ఒక్కటి, మూడు, ఐదు సెమిస్టర్ పరీక్షల్లో శివాని డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు ఈ సందర్భంగా శివాని విద్యాసంస్థల సెక్రటరీ తాళ్లపల్లి స్వామి గౌడ్, కళాశాల డైరెక్టర్ డా"వి సురేష్ కళాశాల ప్రిన్సిపాల్, డా" సంజీవ్, అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను ఉన్నత శిఖరాల వైపు నడిపిస్తుందని తెలియజేస్తూ సెమిస్టర్ ఫలితాల్లో 9.00 పైన సాధించిన సుమారు 20 మంది విద్యార్థులను మరియు కళాశాల అధ్యాపకులను అభినందించారు. కళాశాల డైరెక్టర్ డా " వి సురేష్ మాట్లాడుతూ ఒక స్పష్టమైన ప్రణాళిక, ఆచరణ, ప్రేమ అవసరమని కష్టపడితే ప్రతి ఒక్కరూ విజయాన్ని సాధిస్తారని తెలిపారు కళాశాల ప్రిన్సిపాల్ డా " ఎన్ సంజీవ్ మాట్లాడుతూ నిరంతరం శ్రమ మీ ఆయుధమైతే విజయం నీ సొంతమవుతుందన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తాళ్లపల్లి స్వామి గౌడ్, డైరెక్టర్ డా " వి సురేష్, ప్రిన్సిపాల్ డా " సంజీవ్ తో పాటు, కళాశాల డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## పాపన్నపేట లో అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం

### తిలకించిన అశేష భక్త జనం

**అక్షరవిజేత, పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట లోని శివాలయం లో శనివారం జరిగిన శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు చెరుకుపల్లి విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో శివలింగానికి ప్రత్యక్షంగా అభిషేకాలు, హోమం,నవగ్రహారాధన, శ్రీ ఆంజనేయస్వామికి మన్యు సూక్త సహిత సింధురపూజ, శ్రీ భవాని శంకరస్వామి వారికి రుద్రాభిషేకం, రుద్ర హావనం, అర్చనలు విశేష పూజలు నిర్వహించారు. అంతకుముందు గణపతి పూజ పుణ్యా వచనం ,నవగ్రహ హోమం, అభిషేకం, విశేష పూజలు జరిగాయి. శివపార్వతుల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు శివపార్వతుల కల్యాణోత్సవాన్ని తిలకించి అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని మదిరే సుధాకర్ గుప్త నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు భక్తులకు తమతమ సేవలందించారు.

## ఉప్పాక గ్రామపంచాయతీలో వాటర్ ట్యాంకు లీకేజీ సమస్య పరిష్కారం



**విజేత, పినపాక :** ఉప్పాక గ్రామపంచాయతీ పరిధిలోని రావిచెట్టు గూడెం వాటర్ ట్యాంకు వద్ద ఏర్పడిన నీటి లీకేజీ సమస్యను గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే గుర్తించి మరమ్మతులు చేపట్టారు. లీకేజీ కారణంగా నీటి వృథా అవుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేయగా ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ట్యాంకు సమీపంలోని గేటుకు కూడా కొత్తగా పాలు వేయడం ద్వారా భద్రతా చర్యలు తీసుకున్నారు. దీని వల్ల ట్యాంకు పరిసరాల్లో అనవసరంగా ప్రవేశాలు తగ్గి, పరిశుభ్రత మరియు భద్రత మెరుగుపడనుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట బాబురావు , ఉప సర్పంచ్ కోడం రామ్మోహన్ ప్రత్యక్షంగా పర్యవేక్షించి పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. గ్రామ ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని సహకారం అందించారు.గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని, ఇలాంటి సమస్యలు ఎక్కడైనా ఉన్నా వెంటనే తెలియజేయాలని సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారం అవసరమని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ అరుణ శ్రీ, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి సందర్భంగా గోదావరి స్నానగట్ల వద్ద జాగ్రత్తలు తప్పనిసరి

### ఏడూళ్ళ బయ్యారం ఎస్ఐ సురేష్



**విజేత, పినపాక :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరి స్నానగట్ల వద్ద భారీగా భక్తులు తరలివచ్చే సందర్భంగా చింతల బయ్యారం వద్ద పోలీసు సూచనలు ఏర్పాటు చేశామని ఈ బయ్యారం ఎస్ఐ సురేష్ తెలియజేశారు . శనివారం ఆయన ఈ బయ్యారం పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడారు. శివరాత్రి పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు లోతైన ప్రాంతాలకు వెళ్లవద్దని బయ్యారం ఎస్ఐ సూచించారు.భక్తులు పవిత్ర స్నానాలు చేయడానికి గోదావరి తీరానికి చేరుకునే సమయంలో భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గోదావరి నది లోతు తెలియని ప్రాంతాలకు వెళ్లడం ప్రమాదకరమని, పిల్లలను ఒంటరిగా వదిలేయవద్దని హెచ్చరించారు. హెచ్చరిక బోర్డులను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించండన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అపరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.పవిత్ర శివరాత్రి వేడుకలను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# కాటన్ బేల్స్ లోడ్ తో వెళ్తున్న లారీ బోల్తా



**విజేత: చిగురుమామిడి :** చిగురుమామిడి మండలం లోని సీతారాంపూర్ గ్రామ శివారులో శనివారం ఉదయం సుమారు 3 గంటలకు బండి నెంబర్ అర్ జె 09 జేసీ 1442 గల లారీ కాటన్ బేల్స్ లోడ్ తో రఘునాథపల్లి(జనగాం) నుండి మహారాష్ట్ర కి వెళుతున్న క్రమంలో సీతారాంపూర్ స్టేజ్ దాటిన తరువాత మూల మలుపు వద్దా ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి కంట్రోల్ అవ్వక పోవడం తో కింద పడిపోయింది. ఈ ఘటన లో డ్రైవర్,క్లీనర్ క్షేమంగా బయటపడ్డారని ఎవరికి ఏ హని జరగలేదని పోలీసులు తెలిపారు

# ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయిన పూరిగుడిసె

### బాధిత కుటుంబానికి అండగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి



**విజేత ,గణపురం :** గణపురం మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన అజ్మీర జగ్గులు గుడిసె ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోవడంతో నిరుపేద కుటుంబానికి చెందిన వారి పరిస్థితి గురించి తెలియగానే వెంటనే స్పందించిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి వారికి నిత్యవసర సరుకులు, 25 కిలోల బియ్యం బస్తా, బట్టలను పంపిణీ చేయడం అందచేయడం జరిగింది.అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి మహబూబ్, తన్మికొండ నాగరాజు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయండి.!

### ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్!!



**విజేత,శివంపేట :** శివంపేట మండల పరిధిలోని అన్ని తండల గ్రామపంచాయతీలు తండావాసులు సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు,పెద్దలు,నాయకులు,ప్రతి ఒక్కరు సేవలాల్ మహారాజ్ 287 జయంతిని పురస్కరించుకొని శివంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి తిమ్మాపూర్ సబ్ స్టేషన్ కొత్తగా సేవాలాల్ మహారాజ్ జగదంబ మాత టెంపుల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు తప్పకుండా పాల్గొనాలని ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతి రాథోడ్ ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# అనుమతి లేకుండా చెట్లు తొలగింపు



**విజేత: చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి గ్రామానికి చెందిన వస్తాదుల విజయ్ చెందిన భూమిలో టేకు చెట్లు,ఇతర చెట్లు ను గుర్తుతెలియని వ్యక్తులు వేర్లతో సహా నరికి వేయడం జరిగిందని రైతు ఆరోపించారు.సుమారు 30 నుండి 35 వరకు చెట్లు ధ్వంసం చేశారని అలాగే రోడ్డుకు అనుకొని ఉన్న హరితహారం చెట్లు 10 నుండి 15 చెట్లను ధ్వంసం చేశారని అని రైతు తెలిపారు స్థానికుల సమాచారం మేరకు ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ కి చెందిన వారు చెట్లను నరికి వేసి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు గ్రామపంచాయతీ, ఫారెస్ట్ శాఖ అనుమతులు లేకుండా చెట్లను నరికి వేయడం పై రైతు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ఘటనపై సంబంధిత అధికారులు ఫారెస్ట్ ఆఫీసర్లు వెంటనే విచారణ చేపట్టి బాధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దలు రైతు డిమాండ్ చేశారు అదేవిధంగా రైతు సొంత భూమిలో అతని అనుమతి లేకుండా ఎలక్ట్రిక్ స్తంభాలు ఏర్పాటు చేశారని కూడా రైతు ఆరోపించారు రోడ్డు పక్కన భూమి ఉన్నప్పటికీ రైతు పొలంలో స్తంభం ఏర్పాటు చేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు తనకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు దీనిపై విచారణ జరపాలని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు హరితహారం చెట్లు ను రక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యత అని రైతు తెలిపారు

# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు

### ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి.

### టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి డిమాండ్.

### 17నచలో సమాచార భవన్"కు పిలుపు.



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్‌మెంట్ తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా అధ్యక్షులు అంబటి స్వామి తెలిపారు. ఈ నెల 17న 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం(సమాచారభవన్) ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వహకులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు, ఛానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తోక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న, మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్ల యినా అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారన్నా రు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రెడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# సరదాగా.. సంతోషంగా..



విహార యాత్రలో కొర్విచెడ్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు






**విజేత తాండూరు :** కొర్విచేడ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన, విహార, యాత్రలు , తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం శనివారం (ఎంపీపీఎస్) కొర్విచేడ్ గ్రామం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం విజ్ఞాన విహారయాత్రలో భాగంగా హైదరాబాదులోని గోల్కొండ, నెహ్రూ జూలాజికల్ పార్క్ జంతు ప్రదర్శనశాల, సాలార్జంగ్ మ్యూజియం,చార్మినార్, అంబేద్కర్ స్టాచు, సచివాలయం చూడడం జరిగింది. ఇందులో విద్యార్థులు జంతుప్రదర్శనశాలలో వివిధ రకాల జంతువులను చూసి ఎంతో మానసిక ఆనందాన్ని పొందారు. చరిత్రాత్మక ప్రాంతాలు గోల్కొండ ప్రాంతాన్ని చార్మినార్ని పాఠ్యాంశాలలో ఉన్నది స్వయంగా చూడడం ద్వారా ఎంతో అనుభూతిని పొందడం జరిగింది. ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా జీవితంలో ఉపయోగపడుతుందని ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి తెలపడం జరిగింది. ఈ విజ్ఞాన విహారయాత్రలో ఉపాధ్యాయులు జగదీష్ అనిల్ అంగన్వాడీ వర్కర్స్, స్కావెంజర్స్ పాల్గొనడం జరిగింది

# భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యం....

**విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రముఖ ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వాంకిడి మండలంలోని ప్రసిద్ధ శివాలయం, రెబ్బెన మండలం నంబాల గ్రామంలోని శివాలయం, ఇస్గం మండలంలోని శివ మల్లన్న ఆలయాల వద్ద భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, జనసందోహం నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఆలయాల పరిసర ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బందిని అవసరమైన మేరకు మోహరించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు సురక్షితంగా దర్శనం చేసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.

# అనగనగా పెద్ద కథ!

### తెలుగు సాహిత్య ప్రపంచంలో కథ లేదా కథా సాహిత్యానికి ఒక విశిష్ట స్థానం ఉన్నది. 'కథ'ను అనగనగా అని మొదలుపెట్టి 'కథ కంచికి మనం ఇంటికి' అంటూ కథను ముగించడం తెలుగు కథకుల అలవాటు.




'నిజ జీవితం ఆధారంగా అల్లబడిన సంఘటనల సమాహారం కథ' అని కొందరు, 'కల్పిత ప్రపంచ సమాహారం కథ' అని మరికొందరు కథకు రకరకాల నిర్వచనాలను ఇచ్చారు. కథలో ఉండాల్సిన నీతి విస్తృతం, ఎత్తుగడ, సంవేదన, నడక తీరు, ముగింపు, పరిమిత పాత్రలు, పాత్ర స్వభావాలు, ఏక వస్తు స్వరూపతల గురించి బొడ్డపాటి కుటుంబరాయ శర్మ, జె.నాగయ్య, పోరంకి దక్షిణామూర్తి వంటి అనేకమంది పండితులు అనేకరకాల అభిప్రాయాలను తెలియజేశారు. 'అనగనగా..' అంటే నిజంగా 'చాలాకాలం కిందట' అనే అర్థమేనా? కొంచెం తెలివితేటలు కలిగిన విద్యార్థి 'అనగనగా ఒక పిల్లి ఉంది అంటే చాలాకాలం కిందట ఒక పిల్లి ఉంది' అని అర్థం చెప్పుకోవాలా?, అలాగే 'అనగనగా ఒక రాజు అంటే చాలాకాలం కిందట ఒక రాజే ఉన్నాడని చెప్పుకోవాలా' అని ప్రశ్నిస్తే'అది అంతేలేరా' అని కొందరు గురువులు మృదువుగా మందలిస్తే, మరికొందరు గురువులు పిదప కాలం బుద్ధులు. దిక్కుమాలిన సందేహాలు అని విసుక్కుంటారు. ఏదేమైనా 'కథ్' అనే సం స్కృత ధాతువు నుంచి 'కథ' అనే పదం పుట్టింది. 'చెప్పు ట, సంభాషించుట' అని దీనికి అర్థాలుగా చెప్పవచ్చు. కథల్లో ఇతి వృత్తాన్ని బట్టి పురాణ కథలు, శృం గార కథలు, హాస్యకథలు, క్రైం కథ లు, రాజకీయ కథలు, అభ్యుదయ కథలు, స్త్రీవాద కథలు, దళిత కథలు వంటివి అనేకం ఉన్నాయి. ప్రాచుర్యాన్ని బట్టి చందమామ కథలు, పేదరాశి పెద్దమ్మ కథలు, పంచతంత్ర కథలు, విక్రమార్క కథలు, కాశీమజిలీ కథలు, బేతాళ కథలు, తాతమ్మ కథలు, పిట్ట కథలు వంటి వాటితో పాటు తెలుగు సాహిత్యంలో ప్రత్యేకంగా తెనాలి రామకృష్ణ కథల వంటి హాస్య కథలున్నాయి. ఇంకా హరి కథలు, బుర్రకథలు, ఒగ్గు కథలు, సైన్స్ కథలు, పొడు పు కథల వంటి అనేకరకాల కథలున్నాయి. ఈ ఆధుని క కాలంలో సినిమా కథల వంటివి కూడా ఉన్నాయి. తెలుగు కథలకు నిలయమైన 'కథా నిలయం' అనే పేరు గల గ్రంథాలయాన్ని 1997 ఫిబ్రవరి 22న శ్రీకాకుళంలో కాళీపట్నం రామారావు స్థాపించారు. తిక్కన శిష్యుడైన కేతన రాసిన 'దశకుమార చరిత్ర' కథా కావ్యం కాగా ఆధునిక కాలంలో గురజాడ వేంకట అప్పారావు రాసిన 'దిద్దుబాటు' అనే కథ తెలుగులో తొలి కథ అని అంటారు. ఇక బండారు అచ్చమాంబ, ఆచంట వేంకట సాంఖ్యాయన శర్మ వంటి వారు గురజాడ అప్పారావు కంటే ముందే కథా రచనకు శ్రీకారం చుట్టారు. ఆపై వేలూరి శివరామ శాస్త్రి, కొమర్రాజు వెం కటలక్ష్మణరావు, చింతా దీక్షితులు, కాళోజీ, చలం, బోయినపల్లి రంగారావు, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, ముని మాణిక్యం, బోయ జంగయ్య, పులిపాటి గురుస్వామి, అల్లం రాజయ్య, అడవి బాపిరాజు, భమిడిపాటి కామేశ్వరరావు, విశ్వనాథ సత్యనారాయణ, పీవీ, మల్లాది రామకృష్ణ శాస్త్రి, కొడవటిగంటి కుటుంబరావు, గూడూరి సీతారాం, సామల, యశోదారెడ్డి, అఫ్సర్, ముళ్లపూడి వెం కటరమణ, మంజుశ్రీ, చాగంటి సోమయాజులు, కాళీపట్నం రామారావు, రావిశాస్త్రి, హితశ్రీ, కొలకలూరి ఇనాక్, కాలువ మల్లయ్య, వాకాటి పాండురంగారావు, భానుమతి, చెరబండరాజు, ఓల్గా, హుమాయూన్ సం ఫీర్, ధీరజ్ కశ్యప్, వేముగంటి.. ఇలా చెప్పుకొంటూ పోతే తెలుగు కథా రచయితల నామధేయాలే చిన్నపాటి గ్రంథం అవుతుంది. నాడు చిన్న పిల్లలు నిద్రపోవడానికి తల్లిదండ్రులు లేదా నానమ్మ తాతయ్యాదులు చిన్నచిన్న కతలు చెప్పేవారు. తెలుగునాట ఎవరైనా సరే చిన్న పిల్లలకు, పెద్దలకు కథ చెప్పేటపుడు 'అనగనగ..' అని మొదలుపెడతారు. చిన్న పిల్లల్లో కథ అనగానే ముందుగా కథ వినాలనే ఉత్సాహం ఉంటుంది. కానీ, ప్రశ్నించే తత్వం ఉం డదు. ఏది నిజం, ఏది అబద్ధం అనే ఆలోచనా జ్ఞానం ఉండదు. కల్పనా ప్రపంచంలో విహరించాలి అంతే. కొందరికి కథ కునుకు పట్టిస్తుంది కానీ, ఇది నిజం, ఇది అబ ద్ధం అనే ఆలోచనలను పెంచదు. కథ ల్లోని వాస్తవ, అవాస్తవాలను పక్కకు నెట్టేసి మనసును దేవుని మీదికి పోయేటట్టు చేస్తాయి గుడిలోని హరికథలు, బుర్రకథలు, ఒగ్గు కథల వంటి కథలు. ఇక బడిలోని కథల గురించి చెప్పాలంటే.. అవి మంచిని, మానవత్వాన్ని, నీతిని, పెద్దల ఆదర్శాలను, చదువును సంస్కారాన్ని, సృజనాత్మకతను, సశాస్త్రీయ పథాన్ని తెలియజేసేవిగా ఉంటాయా? ఉన్నాయా? ఉండాలా? అంటే సమాధానం ఉండాలనే ఎక్కువగా వస్తుంది. నేడు సినిమా కథలే ఎక్కువగా కోట్ల వ్యాపారాల నడుమ ప్రకాశిస్తున్నాయి. కొందరు సినిమా కథలో ఏదో ఒక నీతి ఉండాలి, లేదా సమాజానికి ఉపయోగపడే ఏదో ఒక సందేశం ఉం డాలంటున్నారు. అయితే మాట ఒకరకంగా ఉంటుంది. చేత మరొకరకంగా ఉంటుంది. సహజంగా ఉపాధ్యాయులు గానీ, పెద్దలు గానీ, పిల్లలు కానీ కథ మొదలు పెట్టేటప్పుడు 'అనగన గా..' అని అంటారు. అనగనగా అంటే ఏమిటంటే పూర్వం, చాలాకాలం కిందట వంటి అర్థాలను చెప్తా రు. ఇంగ్లీష్‌లో కూడా కథ మొదలు పెట్టేటప్పుడు అని అంటారు. అది 'అనగనగా' కు ఆంగ్ల రూపం అనే చెప్పవచ్చు. నిజానికి కథ మొదలు పెట్టేటప్పుడు ముందుగా అనవలసింది 'అనగనగా?' అని కాదు, 'అనఘనఘ' అని అనాలి. వాడుకలో మహా ప్రాణాక్షరం ఘ..గ..గ మారిపోయి అనగనగా అయ్యింది. దానికి చాలాకాలం కిందట అనే అర్థం ఊహించి చెప్పబడింది. నిజానికి అనగనగా అంటే పదబంధం ప్రకారం చెప్పగ చెప్పెగ అనే అర్థాన్ని చెప్పాలి. కానీ అలా చెప్ప డం లేదు. నిజానికి అఘం అంటే పాపం అని అర్థం. అనఘం అంటే పాపం కానిది పుణ్యం అని అర్థం. అనఘ అంటే ఓ పుణ్యాత్ముడని అర్థం. అనఘనఘ అంటే ఓ ఓ పుణ్యాత్ముల్లారా అని అర్థం. హరికథలు, బుర్రకథలు వంటివి చెప్పేటప్పుడు మాన్యులు, మహనీయులు, మహానుభావులు, పుణ్యాత్ములని సంబోధిస్తుంటారు. అలాగే కథ చెప్పేటప్పుడు కూడా 'ఓ ఓ పుణ్యాత్ముల్లారా' అని కథ చెప్పేవారు వినేవారిని సం బోధిస్తారు. ఆ ఉద్దేశంతోనే అనఘనఘ అనే పదబంధాన్ని పూర్వం సృష్టించారు. కానీ, ఉచ్ఛారణ ఆ పద బంధ అర్థానికే ప్రమాదం తెచ్చింది. ఎందరెందరో మహానుభావులు కథలు రాశారు, చెప్పారు. మంచి పేరు తెచ్చుకున్నారు. కథలు చెప్పేది పెద్దలు, వినేది పిల్లలు అంతే అనే దృష్టితో 'అనఘనఘ'ని 'అనగనగ' చేసి 'లాంగ్ లాంగ్ ఎగో' అని ఆంగ్ల భాషా పండితుల చేత కూడా మన పండితులు అనిపించేశారు. హరికథలు, బుర్రకథలు చెప్పేవారు ఇప్పటికీ వినేవారిలో చిన్నారులున్నా, పెద్దలున్నా, ఎవరున్నా మాన్యులు మహనీయులు, మహానుభావులు, పుణ్యాత్ములు అనే పదాలనే ప్రయోగిస్తుంటారు. కథ చెప్పేటప్పుడు కూ డా అనఘనఘ అనే కథ ప్రారంభించాలి. అంటే ఓ ఓ పుణ్యాత్ముల్లారా అని కథ వినేవారిని సంబోధించడం. తెలుగు సాహిత్యం లో మంచి మంచి అర్థాలతో ఇలాంటి పద ప్రయోగాలు కొన్ని ఉన్నాయి. వాటి అర్థం తెలుసుకొని ప్రయోగిస్తే మనం చెప్పే విష యం మహా అర్థవంతంగా ఉంటుంది.

## భూతల స్వర్గం భూటాన్ తక్కువ బడ్జెట్‌లో వెళ్లొద్దామా



ఇండియా పక్కనే ఓ అందమైన ప్రపంచం. చుట్టూ కొండలు, మధ్యలో సుందరమైన ఆవాసాలు. ఇంకా అంతరించిపోని రాచరిక పాలన.. సుందర వనాలకు, ప్రసిద్ధిగాంచిన దేవాలయాలకు నిలయం. అదే భూటాన్ దేశం. చిన్న దేశమే కానీ చింతలేని ప్రజలు. ప్రపంచంలోనే అత్యంత సంతోషకరమైన జీవితం గడుపుతున్న ప్రజలు వీరే కావడం మరో విశేషం. ఈ అందమైన టూర్ కోసం ఐఆర్ సీటీసీ కొత్త ప్యాకేజీని ప్రకటించింది. ఇందులో ప్రయాణ చార్జీలు, భోజన సౌకర్యాలు, వసతి కూడా ఉన్నాయి. రాయల్ భూటాన్ ఇంటర్నేషనల్ ప్యాకేజీ పేరుతో దీనిని తీసుకొచ్చింది.

**భూతల స్వర్గం.. భూటాన్**

ఒకప్పుడు ప్రపంచానికి దూరంగా విసిరేసినట్టుగా ఉండే ఈ దేశం ఇప్పుడిప్పుడే ఇంటర్నెట్ సాయంతో అభివృద్ధి చెందుతోంది. ఇక్కడి ప్రజలు ఎక్కువగా బౌద్ధ మతాన్ని అనుసరిస్తారు. వీరి సంప్రదాయ వేషధారణ ప్రతిఒక్కరినీ ఆకట్టుకుంటుంది. హిందూ మతం రెండో అతిపెద్ద మతంగా ఉంది. కలుషితం కాని ప్రకృతి వనరులు ఈ దేశానికి మరో ప్రత్యేకత. నిత్యం పర్యాటకులతో సందడిగా ఉండే ఈ దేశం సహజ అందాలతో కనువిందు చేస్తోంది.

**భూటాన్ టూర్ ప్యాకేజీ వివరాలు..**

**తక్కువ బడ్జెట్ లోనే..**

కోల్ కతా నుంచి ఈ ప్రయాణం మొదలవుతుంది. 9 రాత్రులు, 10 పగళ్లు ట్రిప్ ఉండనుంది. ప్రతి శనివారం సీల్దా నుంచి ట్రైన్ బయలుదేరి వెళ్తుంది. ఇందుకు సంబంధించి భూటాన్ అందాలను చూపుతూ ఐఆర్ సీటీసీ విడుదల చేసిన వీడియో ఒకటి కనువిందు చేస్తోంది. టికెట్ ప్రారంభ ధర రూ. 63,900గా తెలిపింది. ఈ ప్యాకేజీ వివరాలు తెలుసుకోవాలనుకునేవారు ముందుగా ఐఆర్ సీటీసీ వెబ్ సైట్ కు వెళ్లి దానిలో బుక్ నౌ అనే ఆప్షన్ ద్వారా తెలుసుకోవచ్చు.

## ఊపిరితిత్తుల ఆరోగ్యం కోసం టాప్ 10 టిప్స్..! ఇవి ఫాలో అయ్యి చూడండి ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి



గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామం చేయవద్దు. వాకింగ్, జాగింగ్ లేదా శ్వాస వేగాన్ని పెంచే ఇతర వ్యాయామాలు చేయడం వల్ల గాలిలోని హానికరమైన కణాలు లోపలికి వెళ్లే అవకాశం ఉంది. తగినంత నీరు తాగడం వల్ల మీ శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపించవచ్చు. ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి రోజు కనీసం 8 నుండి 10 గ్లాసుల నీరు తాగడం మంచిది. గాలి కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను ఎదుర్కోవడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి మీ రోగనిరోధక శక్తిని పెంచడం. దీని కోసం విటమిన్ సి, విటమిన్ ఇ వంటి ముఖ్యమైన పోషకాలు బాగా ఎక్కువుగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం. మీ శ్వాసకోశ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మీ ఆహారంలో పోషకాలు ఉండేలా చూసుకోండి. మీరు ధూమపానం చేస్తుంటే వెంటనే మానేయాలి. ముఖ్యంగా కాలుష్యం ఎక్కువగా ఉండే నగరంలో నివసిస్తుంటే ఇది చాలా ముఖ్యం. సిగరెట్ తాగడం కంటే మీ ఊపిరితిత్తులకు హాని కలిగించేది మరొకటి ఉండదు. సిగరెట్లలోని హానికరమైన రసాయనాలు గాలిలోని హానికరమైన కణాలతో కలిసి మీ ఊపిరితిత్తులకు చాలా ఎక్కువ నష్టం కలిగిస్తాయి. ప్రతి రోజు శ్వాస వ్యాయామాలు చేయడం ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కడుపుతో శ్వాసించడం, పెదవులను దగ్గరగా ఉంచి శ్వాసించడం వంటి వ్యాయామాలు చేయవచ్చు. మీ ఊపిరితిత్తులను రక్షించుకోవడానికి స్పృహతో కూడిన ప్రయత్నం అవసరం. అధిక కాలుష్యం ఉన్నప్పుడు శ్రమతో కూడిన కార్యకలాపాలను నివారించడం, నీటిని పుష్కలంగా తీసుకోవడం, పోషకమైన ఆహారం తీసుకోవడం, ధూమపానం మానేయడం, శ్వాస వ్యాయామాలు చేయడం ద్వారా మీరు మీ శ్వాసకోశ ఆరోగ్యాన్ని, మొత్తం ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరచుకోవచ్చు.

### హైదరాబాద్ టు బెంగళూరు

## బుల్లెట్ రైలు.. కేవలం రెండు గంటల్లోనే



హైదరాబాద్ వాసులు బుల్లెట్ రైలు ఎక్కే రోజులు ఎంతో దూరంలో లేవు. దేశంలోని ప్రధాన నగరాలను బుల్లెట్ రైలుతో అనుసంధానించే భారీ ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. హైదరాబాద్-ముంబై మధ్య 709 కిలోమీటర్ల మేర హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని రైల్వే నిర్ణయించింది. ఈ కారిడార్‌ను బెంగళూరు వరకు విస్తరించాలని భావిస్తోంది. దీంతోపాటు మైసూరు-చెన్నై మధ్య నిర్మించ తలపెట్టిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా హైదరాబాద్ వరకు విస్తరించాలని యోచిస్తోంది. అదే జరిగితే హైదరాబాద్ నుంచి ముంబై, చెన్నై, బెంగళూరుకు మధ్య ప్రయాణ దూరం గంటల్లోకి తగ్గిపోతుంది. ప్రస్తుతం ముంబై-అహ్మదాబాద్ మధ్య జపాన్ సంస్థ సాంకేతికత, ఆర్థిక సాయంతో హైస్పీడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ మార్గంలో జపాన్ తయారీ బుల్లెట్ రైలు నడవనుంది. ఆ తర్వాతి దశలో మరిన్ని హైస్పీడ్ కారిడార్లు నిర్మించనున్నారు. వాటిలో పైన పేర్కొన్న హైదరాబాద్-ముంబై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై మార్గాలు కూడా ఉన్నాయి. వీటిలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లను ఎలివేటెడ్, భూగర్భ మార్గాల్లో నిర్మిస్తారు. హైదరాబాద్-బెంగళూరు మధ్య దూరం 618 కిలోమీటర్లు. సాధారణ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లేందుకు 11 గంటలు, వందేభారత్‌లో ఎనిమిదిన్నర గంటల సమయం పడుతోంది. అదే బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే కేవలం 2 గంటల్లోనే బెంగళూరు చేరుకునే వెసులుబాటు లభిస్తుంది. అలాగే, హైదరాబాద్-చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు కాగా, సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అయితే 15 గంటల సమయం పడుతుంది. బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే ఈ సమయం రెండున్నర గంటలకు తగ్గిపోతుంది. అయితే, ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు 10 నుంచి 13 సంవత్సరాలు పడుతుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

# మీ ప్రియమైన వారితో బెస్ట్ టూర్ ప్లాన్ చేస్తున్నారా..? అద్భుతమైన ప్రదేశాలు ఇవే



ప్రేమికుల వారం కొనసాగుతోంది.. ఇప్పుడు ప్రేమికులంతా ఫిబ్రవరి 14 అంటే వాలెంటైన్స్ డే కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో వారు ఒకరినొకరు ప్రత్యేకంగా భావించడానికి ఏ చిన్న అవకాశాన్ని కూడా వదిలిపెట్టరు. ఆ రోజు వారిద్దరూ కలిసి ప్రపంచానికి దూరంగా ప్రశాంతమైన వాతావరణంలో గడపాలని కోరుకుంటారు. అదే సమయంలో కొంతమంది ప్రేమికులు మంచి, అందమైన పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్తుంటారు. మీరు కూడా ప్రేమికుల రోజున మీ భాగస్వామితో కలిసి బయటకు వెళ్లాలనుకుంటే, ఇక్కడ మేము మీకు కొన్ని ప్రదేశాల గురించి చెబుతున్నాము. మీరు ఈ ప్రదేశాలను సందర్శించి ఒక రోజులో తిరిగి రావచ్చు. ప్రేమికుల రోజున మీ భాగస్వామితో కలిసి వెళ్లడానికి ఉత్తమమైన ప్రదేశాలను చూడండి

**బృందావనం:** చాలా మంది జంటలు తమ భాగస్వాములతో కలిసి బృందావనం వెళ్లాలని కోరుకుంటారు. ఇది ఆధ్యాత్మిక ప్రదేశం అయినప్పటికీ, మీరు ఇక్కడ ప్రశాంతమైన రోజు కోసం వెళ్ళవచ్చు. శ్రీకృష్ణుడు, రాధా రాణిలకు అంకితం చేయబడిన ఇక్కడి ఆలయాలు చాలా అందంగా ఉంటాయి.. మీరు ఢిల్లీలో ఉంటున్నట్టయితే, బృందావన్ నుండి ఒక రోజులో ఈజీగా తిరిగి రావచ్చు.

**ముర్తల్:** మీరు ప్రయాణంతో పాటు తినడం, తాగడం ఇష్టపడే వారైతే.. ఈ ప్రదేశాన్ని సందర్శించవచ్చు. ముర్తల్ ఢిల్లీ వాసులకు ఒక ఆసక్తికరమైన ప్రదేశం. వారాంతాల్లో చాలా రద్దీగా ఉంటుంది. ఇక్కడ కొన్ని ప్రసిద్ధ ధాబాలు ఉన్నాయి. ఇక్కడ లభించే పరాఠాలు చాలా ఫేమస్. ఇక్కడ మీరు ఒక రోజంతా హాయిగా గడిపేసి తిరిగి ఇంటికి వెళ్ళే ప్రయాణ ప్రదేశాలు ఇక్కడ చాలా ఉన్నాయి. రాత్రి వేళ దూడకు జన్మనిచ్చిన గేదె.. ఉదయాన్నే చూసిన యజమాని షాక్

**ఆగ్రా:** ప్రేమ పక్షులకు ఆగ్రా అత్యంత అందమైన ప్రదేశం. ఫిబ్రవరి నెలలో ఇక్కడ వాతావరణం అంత వేడిగా ఉండదు. అంత చల్లగా ఉండదు. మీ భాగస్వామితో కలిసి ఆగ్రాలోని తాజ్ మహల్‌ని సందర్శించండి. ఆపై ఇక్కడ మరికొన్ని ఇతర పర్యాటక ప్రదేశాలను కూడా చుట్టేయండి.

**మనేసర్:** ఢిల్లీ వాసులకు కొత్తగా ఇష్టమైన ప్రదేశాలలో మనేసర్ కూడా ఒకటి. ఈ ప్రదేశం ఢిల్లీ నుండి కేవలం 55 కిలోమీటర్ల దూరంలో ఉంది. మీరు ఇక్కడికి ఒక రోజు వచ్చి హోటల్ లేదా రిసార్ట్‌లో బస చేయవచ్చు. ఇది కాకుండా, ఇక్కడ సందర్శించడానికి కొన్ని ప్రదేశాలు ఉన్నాయి.

**దమ్దామా సరస్సు:** ఢిల్లీలో నివసించే వారు తమ భాగస్వామితో కలిసి గురుగ్రామ్‌లోని దమ్‌డమా సరస్సుకి కూడా వెళ్ళవచ్చు. ఇక్కడ మీరు బోటింగ్ ఆనందించవచ్చు. ఇది కాకుండా, మీరు ఇక్కడ క్యాంపింగ్ మరియు కొన్ని కార్యకలాపాలను ఆస్వాదించవచ్చు. ఈ ప్రదేశం ఒకే రోజులో సందర్శించడానికి కూడా బాగుంటుంది.

# భారతదేశంలో వేగంగా వ్యాప్తి చెందుతున్న రెండు క్యాన్సర్లు.. మహిళలకు ప్రమాదం!

ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మరణాలకు క్యాన్సర్ కూడా ఒక ప్రధాన కారణం. నేడు ప్రపంచం మొత్తం దాని గుప్పిట్లో ఉంది. కొత్త క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. భారతదేశం కూడా ఈ ప్రమాదకరమైన వ్యాధికి అతీతంగా లేదు. ఇది వేగంగా వ్యాపిస్తోంది. మనం డేటాను పరిశీలిస్తే.. 2019 లో భారతదేశంలో దాదాపు 12 లక్షల కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం 9.3 లక్షల మరణాలు సంభవించాయి. ఇది ఆసియాలో రెండవ స్థానంలో ఉంది. క్యాన్సర్ ప్రధానంగా యువత, మహిళలను లక్ష్యంగా చేసుకుంటోంది. అయితే, ఇటీవలి డేటా ప్రకారం.. రెండు రకాల క్యాన్సర్లు మహిళల్లో వేగంగా వ్యాప్తి చెంది మరణానికి కారణమవుతున్నాయి.

**మహిళలు బాధితులుగా మారుతున్నారు:** ఓలా నుంచి మరో కొత్త స్కూటర్.. ఒక్కసారి ఛార్జ్‌తో 320 కి.మీ దూరం! లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర మంత్రి జెపి నడ్డా సమాధానంగా నేషనల్ నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ (ఎన్‌సిడి) పోర్టల్‌ను ఉటంకిస్తూ, దేశంలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయని, పెద్ద సంఖ్యలో మహిళలు దీనికి బలైపోతున్నారని అన్నారు. ఈ రెండు రకాల క్యాన్సర్లకు ఇప్పటివరకు 23 కోట్లకు పైగా పరీక్షలు జరిగాయని ఆయన అన్నారు. దేశంలో ఎంత మంది మహిళలు రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు? దేశంలో 14 కోట్లకు పైగా మహిళలకు రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి. నడ్డా తెలిపారు. ఈ కాలంలో 57,184 మంది మహిళల్లో రొమ్ము క్యాన్సర్ గుర్తించారు. వారిలో 50,612 మంది మహిళలు చికిత్స పొందుతున్నారు. దీనితో పాటు, మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ ప్రమాదం కూడా వేగంగా పెరుగుతోంది. దేశంలో 9 కోట్లకు పైగా



మహిళలకు గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు నిర్వహించామని కేంద్ర మంత్రి నడ్డా తెలిపారు. ఈ వ్యాధి 96,747 మంది మహిళల్లో గుర్తించారు. దీని కింద 86,196 మంది మహిళలు చికిత్స పొందుతున్నారు. %చీూ-చీజణ% కింద నాన్-కమ్యూనికేషన్ వ్యాధుల (%చీజణ%లు) నిర్ధారణ, నిర్వహణ కోసం 2018లో కేంద్ర ప్రభుత్వం జాతీయ %చీజణ% పోర్టల్‌ను ప్రారంభించింది.

# చార్‌ధామ్ యాత్రకు వెళ్లే భక్తులకు శుభవార్త.. ఈసారి వారికి ప్రత్యేక సౌకర్యం



చార్‌ధామ్ యాత్రకు వెళ్లే భక్తులకు యాత్ర ట్రస్ట్ గొప్ప శుభవార్త ప్రకటించింది. ఈ సంవత్సరం చార్ ధామ్ యాత్ర ఏప్రిల్ 30న అక్షయ తృతీయ పండుగ నాడు ప్రారంభమవుతుంది. గంగోత్రి, యమునోత్రి ధామ్ తలుపులు తెరవడంతో యాత్ర ప్రారంభమవుతుంది. బద్రీనాథ్ ఆలయ తలుపులు మే 4న తెరుచుకుంటాయి. కేదార్‌నాథ్ ధామ్ తెరిచే తేదీని మహాశివరాత్రి పండుగ నాడు నిర్ణయిస్తారు. ఈ మేరకు గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షతన జరిగిన యాత్ర నిర్వహణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏప్రిల్‌లో ఉత్తరాఖండ్‌లో ప్రారంభమయ్యే చార్ ధామ్ యాత్ర సందర్భంగా భక్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో పాటు, ఇంటర్నెట్‌ను ఉపయోగించలేని యాత్రికులు ఎటువంటి సమస్యను ఎదుర్కోకుండా ఉండటానికి ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ కూడా చేయబడుతుంది. చార్‌ధామ్ యాత్రకు సంబంధించి యాత్ర ట్రాన్సిట్ క్యాంప్ ప్రాంగణంలో గర్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే అధ్యక్షతన జరిగిన సమావేశంలో యాత్ర పరిపాలన గత తప్పుల నుండి నేర్చుకుని, ఈసారి ప్రయాణీకుల నమోదు విధానాన్ని మార్చాలని నిర్ణయించిందని అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఈ ఇబ్బంది నుండి ఉపశమనం పొందేలా భక్తుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో పాటు 40 శాతం ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్లు కూడా చేయాలని సమావేశంలో నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ఇబ్బంది పడకుండా ఉండటానికి 40 శాతం రిజిస్ట్రేషన్లు ఆఫ్‌లైన్‌లో జరుగుతాయని పాండే చెప్పారు. గతసారి, ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ఎంపిక అందుబాటులో లేకపోవడం వల్ల యాత్రికులు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. హిమాలయ దేవాలయాలకు సాంప్రదాయ ప్రయాణ క్రమాన్ని రిజిస్ట్రేషన్ తర్వాత యాత్రికులకు ఇచ్చిన స్లాట్‌లలో జాగ్రత్తగా చూసుకోవాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. 30 రోజుల పాటు ఉదయాన్నే బార్లీ నీరు తాగండి.. మీ శరీరంలోమ్యాజిక్ లా చార్‌ధామ్ యాత్ర మార్గాల్లోని అన్ని పనులు ఏప్రిల్ 15 నాటికి పూర్తయ్యేలా చూడాలని పాండే ప్రజా పనుల శాఖను ఆదేశించారు. ఈసారి యాత్ర మార్గంలో ప్రతి పది కిలోమీటర్లకు చీతా పోలీస్ లేదా హిల్ పెట్రోలింగ్ యూనిట్ బృందాన్ని మోహరించాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గర్వాల్ డివిజన్ రాజీవ్ స్వరూప్ కూడా సమావేశానికి హాజరయ్యారు. చార్‌ధామ్ యాత్ర కోసం దాదాపు రెండు వేల బస్సులను సిద్ధం చేశారు.. అవసరమైతే, కుమావోన్ డివిజన్ నుండి మరిన్ని బస్సులను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.

## భారతదేశంలో బ్రిటిష్ పాలన లేని ఏకైక రాష్ట్రం..! తెలిస్తే షాక్ అవుతారు..!

బ్రిటిష్ వారు భారతదేశాన్ని ఎలా స్వాధీనం చేసుకుని వందల సంవత్సరాలు పాలించారో మనందరికీ తెలుసు. వారు భారతీయ ప్రజలను చాలా దోచుకున్నారు. కానీ ఈ దేశంలో ఒక రాష్ట్రంలో వారి పాలించే కల నెరవేరలేదు. వారు దానిని ఎప్పటికీ జయించలేకపోయారు. ఈ రాష్ట్రం బ్రిటిష్ వారి అణచివేత నుండి ఎలా తప్పించుకోగలిగిందో ఇప్పుడు తెలుసుకుందాం.

**గోవాజీ**

ఈ రాష్ట్రంలో సంపద లేదని లేదా అందంగా లేదని కాదు. దాని అందానికి పర్యాటకుల మొదటి ఎంపిక ఇప్పటికీ ఇదే. సముద్రం చుట్టూ ఉన్న చాలా అందమైన రాష్ట్రం గోవా గురించి మనం మాట్లాడుతున్నాం. పోర్చుగీస్ వారు ఈ రాష్ట్రాన్ని బ్రిటిష్ పాలన నుండి కాపాడారు.

**పోర్చుగీస్ రాక**

బ్రిటిష్ వారికి ముందే పోర్చుగీస్ వారు 1498 సంవత్సరంలో భారతదేశానికి చేరుకున్నారు. వాస్కోడాగామా భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుగొన్న తర్వాతనే పోర్చుగీస్ వారు ఇక్కడ వ్యాపారం చేయడం ప్రారంభించారు. ఈ సమయంలో బ్రిటిష్ వారికి పోర్చుగీస్ వారికి మధ్య అనేక యుద్ధాలు జరిగాయి. కానీ గోవా ఎప్పుడూ బ్రిటిష్ వారి ఆధీనంలో లేదు.

**బ్రిటిష్ వారి రాక**

బ్రిటిష్ వారు 1608లో భారతదేశంలోని సూరత్‌కు చేరుకున్నారు. వారు వ్యాపారం చేస్తూ భారతీయ వనరులను సంపదను తమ దేశానికి తరలించారు. క్రమంగా వారు దేశాన్ని ఆక్రమించడం కూడా ప్రారంభించారు. అయితే వారు 1947లో భారతదేశాన్ని విడిచి వెళ్లవలసి వచ్చింది.



**గోవా విముక్తి**

భారతదేశంలోని గోవా రాష్ట్రం వారి పాలనలో లేదు. దేశం మొత్తం స్వాతంత్ర్యం పొందినప్పటికీ.. గోవా పోర్చుగీస్ పాలనలోనే ఉంది. పోర్చుగీస్ వారు భారతదేశంలో దాదాపు 400 సంవత్సరాలు ఉన్నారు.

**స్వాతంత్ర్యం తర్వాత కూడా..**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా కొన్ని సంవత్సరాలు గోవా పోర్చుగీస్ వారి పాలనలో కొనసాగింది. తరువాత గోవాను 1961లో పోర్చుగీస్ వారు విడిచి వెళ్లడంతో గోవా రాష్ట్రం భారతదేశంలో పూర్తిగా కలిసిపోయింది.

# క్రెడిట్ కార్డు వాడుతున్నారా.. ఈ విషయాలు తెలుసుకోకపోతే అప్పుల్లో చిక్కుకోవడం పక్కా..




నేటి కాలంలో జేబులో డబ్బుల కంటే క్రెడిట్ కార్డులే ఎక్కువగా కనిపిస్తున్నాయి. పెరిగిన ధరలు, మారుతున్న జీవనశైలికి తోడు ఆకర్షణీయమైన ఆఫర్లు ఉండటంతో చాలా మంది ఒకటి కంటే ఎక్కువ క్రెడిట్ కార్డులను మెయింటైన్ చేస్తున్నారు. అవసరానికి ఆదుకుంటాయి కదా అని తీసుకునే ఈ కార్డులు.. సరైన పద్ధతిలో వాడకపోతే మిమ్మల్ని అప్పుల ఊబిలోకి నెట్టే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో.. జేబులో నగదు లేకపోయినా పనులు జరిగిపోతున్నాయి. కారణం..మనిషి దైనందిన జీవితంలో ఒక భాగమైపోయిన క్రెడిట్ కార్డు. పెరిగిన ధరలు, మారుతున్న జీవనశైలికి తగ్గట్టుగా అడగకముందే బ్యాంకులు ఆఫర్ చేస్తున్న ఈ మనీ ఇప్పుడు ప్రతి ఒక్కరి వాలెట్‌లోనూ కనిపిస్తోంది. అయితే అవసరానికి ఆదుకుంటాయి కదా అని ఒకటి కంటే ఎక్కువ క్రెడిట్ కార్డులను మెయింటైన్ చేస్తున్నారా? మల్టిపుల్ కార్డ్స్ ఉండటం గొప్ప విషయమే అయినా.. వాటిని మేనేజ్ చేయడంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా మీరు అప్పుల ఊబిలోకి జారిపోవడం ఖాయమని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. మీ క్రెడిట్ కార్డు మిమ్మల్ని ఆర్థికంగా ఆదుకుంటోందా లేక సైలెంట్‌గా మీ సిబిల్ స్కోర్‌ను దెబ్బతీస్తోందా..? అసలు ఒకటి కంటే ఎక్కువ కార్డులు ఉన్నవారు పాటించాల్సిన ఆ గోల్డెన్ రూల్స్ ఏంటీ అనేది అందరూ తప్పక తెలుసుకోవడం చాలా ముఖ్యం..

**ఒకటి కంటే ఎక్కువ కార్డులు ఉంటే వచ్చే చిక్కులు ఇవే**

పెనాల్టీల భారం: క్రెడిట్ కార్డు వాడటం ఎంత సులభమో, నెల నెలా బిల్లు కట్టడం అంత ముఖ్యం. ఒకటి కంటే ఎక్కువ కార్డులు ఉన్నప్పుడు వాటి డ్యూ డేట్స్ గుర్తుంచుకోవడం కష్టమవుతుంది. ఒక్క రోజు ఆలస్యమైనా భారీగా లేట్ ఫీజులు, వడ్డీలు చెల్లించాల్సి వస్తుంది. క్రెడిట్ స్కోర్‌పై దెబ్బ: బిల్లు చెల్లింపులో చిన్న పొరపాటు జరిగినా అది నేరుగా మీ సిబిల్ స్కోర్‌పై ప్రభావం చూపుతుంది. భవిష్యత్తులో మీరు హోమ్ లోన్ లేదా కార్ లోన్ తీసుకోవాలనుకున్నప్పుడు ఇది పెద్ద అడ్డంకిగా మారుతుంది అప్పుల జాబితాలోకి: సాధారణంగా క్రెడిట్ పరిమితిలో 30 శాతం లోపే ఖర్చు చేయడం మంచిది. కానీ ఎక్కువ కార్డులు ఉన్నాయి కదా అని ఇష్టానుసారం వాడేస్తే బ్యాంకులు మిమ్మల్ని అధిక అప్పులు తీసుకునే వ్యక్తిగా పరిగణిస్తాయి. ఇది మీ ఆర్థిక ప్రతిష్టను తగ్గిస్తుంది.

**సమస్యలు రాకుండా ఉండాలంటే ఇలా చేయండి..**

సకాలంలో చెల్లింపు: ఎన్ని కార్డులు ఉన్నా, వాటి బిల్లులను గడువు తేదీ కంటే ముందే చెల్లించేలా ఆటో డెబిట్ ఆప్షన్ పెట్టుకోవడం ఉత్తమం. విడివిడిగా వాడండి: అన్ని అవసరాలకు ఒకే కార్డును వాడి లిమిట్ పూర్తి చేయడం కంటే వేర్వేరు కార్డులను విడివిడిగా వాడటం వల్ల క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో బ్యాలెన్స్‌డ్‌గా ఉంటుంది. పాక్షిక వినియోగం: కార్డులో అందుబాటులో ఉన్న పూర్తి మొత్తాన్ని ఎప్పుడూ వాడకండి. అందులో కొంత భాగాన్ని మాత్రమే అత్యవసరాలకు ఉపయోగిస్తే మీ క్రెడిట్ స్కోర్ భద్రంగా ఉంటుంది.

# రూ. లక్షకు ఏకంగా రూ. 19 కోట్లా.! లాటరీ టికెట్ కాదు.. ఓ సామాన్యుడు ఈజీగా కోటీశ్వరుడిగా మారొచ్చు..



కొన్ని పెన్నీ స్టాక్స్ లక్ష రూపాయల పెట్టుబడిని ఏకంగా కోట్లుగా మార్చాయి. టైటాన్, కోటక్ మహీంద్రా బ్యాంక్, జుఅఎష్త్రవతీ మోటార్స్, బజాజ్ ఫైనాన్స్ లాంటి స్టాక్స్ ఏళ్ల పెట్టుబడికి అధిక రాబడిని అందించాయి. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఇది చూసేయండి. ఇన్వెస్టర్లను కోటీశ్వరులుగా మార్చిన కొన్ని పెన్నీ స్టాక్స్ గురించి ఇప్పుడు చూసేద్దాం. 2001-2002 సంవత్సరాల్లో కేవలం సింగిల్ డిజిట్‌లో ఉన్న కొన్ని స్టాక్స్.. లక్ష రూపాయల పెట్టుబడిని ఇప్పుడు ఏకంగా కోట్లలో రాబడిని అందించాయి. టైటాన్ ఇండస్ట్రీస్ 2001లో రూ. 1.43గా ఉంది. అదే సమయంలో కోటక్ మహీంద్రా బ్యాంక్ రూ. 1.92గా, జుఅఎష్త్రవతీ మోటార్స్ రూ. 1.97 చొప్పున ఉన్నాయి. బజాజ్ ఫైనాన్స్ 2002లో రూ. 2.97 దగ్గర ట్రేడ్ అయ్యేది. ఈ స్టాక్స్‌లో ఆ సమయంలో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే, టైటాన్‌లో రూ. 14.76 కోట్లు, ఐషర్ మోటార్స్‌లో రూ. 13.63 కోట్లు, బజాజ్ ఫైనాన్స్‌లో రూ. 19.61 కోట్లు, కోటక్ మహీంద్రా బ్యాంక్‌లో రూ. 9.93 కోట్లుగా మీ పెట్టుబడి మారేది. అయితే, అన్ని పెన్నీ స్టాక్స్ ఇలాంటి సంపాదనను సృష్టించవు. ఈ స్టాక్స్ అద్భుతమైన రాబడిని ఇవ్వడానికి ప్రధాన కారణాలు లేకపోలేదు. స్థిరమైన వ్యాపార వృద్ధి, సమయానుగుణంగా జరిగిన బిజినెస్ ట్రాన్స్ఫర్మేషన్. ఉదాహరణకు బజాజ్ ఫైనాన్స్ ఆటో ఫైనాన్స్ కంపెనీ నుంచి కన్స్యూమర్ ఫైనాన్స్ కంపెనీగా.. ఐషర్ మోటార్స్ కమర్షియల్ వెహికల్ కంపెనీ నుంచి ప్రీమియం టూ-వీలర్ కంపెనీగా మారడం లాంటి మార్పులు గణనీయమైన మార్కెట్ క్యాప్‌ను సృష్టించాయి. అయితే చాలామందికి స్టాక్ మార్కెట్ అంటే భయం ఉంటుంది. కానీ ఇలాంటి అద్భుతమైన రాబడి అందించే స్టాక్స్‌లో పెట్టుబడి పెడితే.. కచ్చితంగా మీ భవిష్యత్తుకు కావల్సినంత నిధి సమకూర్చుకున్నట్టే. అయితే స్టాక్స్ లేదా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టేముందు కచ్చితంగా మీ బిజినెస్ అడ్వైజర్‌ను సంప్రదించండి.

# ఆధార్ కార్డ్ ఉంటే చాలు.. మీకు రూ.2000 వస్తాయి! బ్యాంక్‌కు కూడా వెళ్లాల్సిన అసవరం లేదు..



ఆధార్ కార్డుతో రూ.2,000 వరకు చిన్న రుణాలు సులభంగా పొందవచ్చు. పలు లోన్ యాప్‌లు, బ్యాంకులు ఈ సౌకర్యం అందిస్తున్నాయి. =దీ× నిబంధనల ప్రకారం, నియంత్రిత సంస్థల నుండి మాత్రమే రుణం తీసుకోవాలి. దరఖాస్తు చేసేటప్పుడు ఆధార్-లింక్డ్ మొబైల్ ఌూ ప్రామాణీకరణ అవసరం. వేరే ఏ పత్రాలు అవసరాలు లేకుండా కేవలం మీ ఆధార్ కార్డును ఉపయోగించి రుణం పొందవచ్చని మీకు తెలుసా? ఆధార్ కార్డుతో మీరు రూ.2,000 వరకు లోన్ పొందవచ్చు. అది ఎలాగో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. రూ.2,000 వరకు ఉన్న చిన్న రుణాలు అందించేందుకు పలు లోన్ యాప్‌లు, బ్యాంక్ యాప్‌లు, NBFC యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటి నుంచి మీరు లోన్ తీసుకోవచ్చు. మీరు దరఖాస్తు చేసుకునే ముందు రుణదాత నియంత్రిత సంస్థ అని, సొంతంగా పనిచేసే ర్యాండమ్ ఇన్‌స్టంట్ క్యాష్ యాప్ కాదని నిర్ధారించుకోండి. డిజిటల్ లోన్ నిబంధనలు ఈ ఆలోచనపై ఆధారపడి ఉంటాయి. రుణం ఆధార్ బేస్డ్ లేబుల్ చేయబడినప్పటికీ, చాలా మంది రుణదాతలు మిమ్మల్ని గుర్తించడానికి, పంపిణీ చేయడానికి యాక్టివ్ బ్యాంక్ ఖాతా, ప్రామాణీకరణ కోసం ఆధార్‌తో లింక్ చేయబడిన పనిచేసే మొబైల్ నంబర్. ఆధార్ ఌూ-ఆధారిత వ-ఖ్జకి ప్రామాణీకరణ కోసం మీ నిర్దిష్ట సమ్మతి కోరుతాయి.

**అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోండి**

బ్యాంక్ లేదా చీబీఖ్జ అధికారిక యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి. WhatsApp, SMS లేదా సోషల్ మీడియా ద్వారా పంపబడిన లోన్ లింక్‌లపై క్లిక్ చేయకండి. =దీ×, ప్రభుత్వం అనధికార డిజిటల్ లోన్ యాప్‌లు, ఖ్జ పత్రాలను దుర్వినియోగం చేసే మోసాల గురించి ప్రజలను పదేపదే హెచ్చరించాయి. ఖ్జ సమయంలో సాధారణంగా మీ ౖాబీ కార్డ్, ఆధార్ నంబర్, మీ ఆధార్-లింక్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చిన ఌూ కోసం మిమ్మల్ని అడుగుతారు. కొంతమంది రుణదాతలు వీడియో ఖ్జని కూడా ఉపయోగించవచ్చు. రూ.2,000 లోన్ తీసుకునే ముందు వడ్డీ రేటు, ప్రాసెసింగ్ ఫీజ్, ఏదైనా ప్లాట్‌ఫామ్ ఫీజ్, లేట్ ఫీజ్, కచ్చితమైన తిరిగి చెల్లింపు తేదీని చెక్ చేయండి. డిజిటల్ లోన్ ఫ్రేమ్‌వర్క్ రుణగ్రహీతలు ఖర్చులను స్పష్టంగా చూడటానికి, రుణానికి ఎవరు బాధ్యత వహిస్తారో తెలుసుకోవడానికి వీలుగా రూపొందించబడింది. లోన్ మొత్తాన్ని మీ బ్యాంక్ ఖాతాలో జమ చేసి, వాయిదాలు వ్యక్తిగత ఖూ× ×ణ లేదా తెలియని ఖాతాకు కాకుండా రిజిస్టర్డ్ రుణదాతకు పంపడం మంచి పద్ధతి. ఒక యాప్ మిమ్మల్ని వేరే చోట చెల్లింపులు చేయమని అడిగితే, దానిని హెచ్చరికగా పరిగణించి, యాప్‌ను ఉపయోగించడం ఆపివేయండి.

# భారతదేశంలో అత్యంత ధనిక నగరం ఏదో తెలుసా? మన హైదరాబాద్ ఎక్కడ ఉందో తెలిస్తే..




ఒక దేశం ఆర్థిక బలాన్ని దాని ప్రధాన నగరాల ఆదాయం ద్వారా కొలుస్తారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిరంతరం కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. ప్రతి సంవత్సరం, కొన్ని నగరాలు వాటి పురోగతి, +ఖూ (స్థూల దేశీయోత్పత్తి) ఆధారంగా అత్యంత ధనిక జాబితాను అధిరోహిస్తున్నాయి. ఈసారి ఆర్థిక సర్వే 2024-25 నివేదికల ప్రకారం..భారతదేశంలో అత్యధిక +ఖూ ఉన్న నగరాల జాబితా ఇక్కడ ఉంది. అవేంటో పూర్తి వివరాల్లోకి వెళితే... భారతదేశ ఆర్థిక రాజధానిగా పిలువబడే ముంబై దాదాపు 27.80 లక్షల కోట్ల రూపాయల ఆర్థిక వ్యవస్థతో దేశంలో అగ్రస్థానంలో ఉంది. రిజర్వ్ బ్యాంక్, స్టాక్ మార్కెట్, ప్రధాన బ్యాంకులు, బీమా కంపెనీలు, కార్పొరేట్ కార్యాలయాలు ఇక్కడ పనిచేస్తున్నాయి. అదనంగా, బాలీవుడ్ చిత్ర పరిశ్రమ, ప్రధాన ఓడరేవు నగరంగా ఉండటం వల్ల ముంబై భారీ ఆదాయాన్ని సంపాదిస్తుంది. ఢిల్లీ రెండో స్థానంలో నిలిచింది. 24.37లక్షల కోట్లతో ఢిల్లీ సెకండ్ ప్లేస్‌లో ఉంది. మూడవ స్థానంలో కోల్‌కతా ఉంది. దాదాపు రూ.13.45 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థతో ఈ చారిత్రాత్మక ఓడరేవు నగరం ఉక్కు, ఇంజనీరింగ్, టీ వ్యాపారం, తయారీ రంగాలలో అగ్రగామిగా ఉంది. నాల్గవ స్థానంలో ఉన్న బెంగళూరును భారతదేశ సిలికాన్ వ్యాలీగా పిలుస్తారు. దాదాపు రూ.9.86 లక్షల కోట్ల జిడిపితో, ఈ నగరం ఐటి, స్టార్టప్ రంగాలలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అనేక యునికార్న్ కంపెనీలు ఇక్కడి నుండే ప్రారంభమయ్యాయి. చెన్నై ఐదవ స్థానంలో (రూ. 7.05 లక్షల కోట్లు), హైదరాబాద్ ఆరవ స్థానంలో (రూ. 6.70 లక్షల కోట్లు), పూణే ఏడవ స్థానంలో (రూ. 6.18 లక్షల కోట్లు), అహ్మదాబాద్ ఎనిమిదవ స్థానంలో (రూ. 6.09 లక్షల కోట్లు), సూరత్ తొమ్మిదవ స్థానంలో (రూ. 5.30 లక్షల కోట్లు), విశాఖపట్నం పదో స్థానంలో (రూ. 3.90 లక్షల కోట్లు) ఉన్నాయి, పారిశ్రామిక, ఐటీ, వస్త్ర, ఫార్మా, ఎగుమతి రంగాల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందిస్తున్నాయి. మొత్తం మీద, ఈ నగరాలు భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. పరిశ్రమ, సేవలు, ఐటీ, స్టార్టప్‌ల ద్వారా అవి కోట్లాది ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి. రాబోయే సంవత్సరాల్లో ఈ నగరాలు మరింత విస్తరించి, దేశ ఆర్థిక వృద్ధిలో మరింత ముఖ్యమైన పాత్ర పోషించే అవకాశం ఉంది.

# జీతాల పెంపు కోసం చూస్తున్నారా అయితే సైబర్ నేరగాళ్లు మిమ్మల్ని టార్గెట్ చేయొచ్చు! ఈ తప్పులు చేయకండి!




కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని 8వ వేతన సంఘం పేరుతో సైబర్ నేరస్థులు కొత్త మోసాలకు పాల్పడుతున్నారు. జీతం పెంపు లెక్కల కోసం వాట్సాప్‌లో వచ్చే లింకులు, ఫైళ్లు తెరవొద్దని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో ప్రస్తుతం 8వ వేతన సంఘం గురించే చర్ జరుగుతోంది. కొత్త వేతన సంఘం అమలులోకి వచ్చిన తర్వాత తమ జీతం ఎంత పెరుగుతుందో? బకాయిల లెక్కలు ఎలా ఉంటాయో తెలుసుకోవాలనే ఆసక్తి ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి సహజంగానే ఉంటుంది. అయితే సైబర్ నేరస్థులు ఇప్పుడు ఈ ఉత్సుకతను ఉపయోగించుకుంటున్నారు. ఇంటర్నెట్ మోసగాళ్ళు ప్రభుత్వ ఉద్యోగులు కష్టపడి సంపాదించిన డబ్బును దొంగిలించడానికి కొత్త, అత్యంత ప్రమాదకరమైన ఉచ్చును అల్లారు. జీతం పెంపు కోరుతూ మీకు సందేశం వచ్చి ఉంటే, జాగ్రత్త. ఇది మీ పొదుపులకు ముప్పును కలిగిస్తుంది. ఈ రోజుల్లో పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు వాట్సాప్‌లో అనుమానాస్పద మెసేజ్‌లు వస్తున్నాయి. 8వ వేతన కమిషన్ అమలు తర్వాత మీ జీతం ఎంత పెరుగుతుందో తెలుసుకోవడానికి దానితో పాటు ఉన్న ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆ మెసేజ్‌లో ఉంది. ఈ సందేశం చాలా ఆకర్షణీయంగా కనిపిస్తుంది, ఎవరైనా దాన్ని ఓపెన్ చేసేలా ఉంది. సైబర్ నేరస్థులు తరచుగా ఈ మెసేజ్‌తో పాటు (అప్లికేషన్ ఫైల్) లేదా అనుమానాస్పద ని పంపుతున్నారు. వారి ప్రాథమిక లక్ష్యం మీ వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం, మీ మొబైల్ ఫోన్‌కు రిమోట్ యాక్సెస్ పొందడం. ఈ మోసం తీవ్రతను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ కఠినమైన హెచ్చరిక జారీ చేసింది. ప్రకారం ఒక వినియోగదారుడు తన జీతాన్ని లెక్కించడానికి సెర్చ్ చేసిన తర్వాత వారి ఫోన్‌లో ఌూఖ ఫైలును ఇన్‌స్టాల్ చేసుకుంటే, వారు తెలియకుండానే హ్యాకర్లకు వారి ఫోన్‌పై పూర్తి కంట్రోల్ ఇస్తారు. ఇది సాధారణ ఫైల్ కాదు, మాల్వేర్. ఒకసారి ఇన్‌స్టాల్ చేసిన తర్వాత, యాప్ హ్యాకర్లకు మీ సందేశాలు, ఌూలు, కాంటాక్ట్‌లు, గ్యాలరీని యాక్సెస్ చేస్తుంది. నేరస్థులు మీ బ్యాంక్ ఖాతాను సులభంగా హ్యాక్ చేసి, బాధితుడికి కూడా తెలియకుండానే డబ్బును విత్‌డ్రా చేస్తారు.

**ఈ తప్పు చేయొద్దు..**

సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ తన అధికారిక “సైబర్ దోస్త్” హ్యాండిల్ ద్వారా భారత ప్రభుత్వం లేదా ఏ శాఖ కూడా వాట్సాప్ లేదా ఇమెయిల్ ద్వారా ఎలాంటి దరఖాస్తు (ఌూఖ)ను పంపదని స్పష్టం చేసింది. పే కమిషన్ లేదా పెన్షన్లకు సంబంధించిన ఏదైనా సమాచారం కోసం, అధికారిక మార్గాలను మాత్రమే ఉపయోగించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మోసాన్ని నివారించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గం తెలియని నంబర్ల నుండి ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయకుండా ఉండటమే. ముఖ్యంగా ఫైల్‌లను నివారించండి, ఎందుకంటే ఇవి మీ ఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో నేరుగా కలిసిపోతాయి.

# ఆయుష్మాన్ కార్డ్‌తో ఎన్నిసార్లు రూ.5 లక్షల వైద్యం పొందవచ్చు? రూల్స్ ఏం చెబుతున్నాయంటే..?




ఆయుష్మాన్ కార్డ్ పథకం ద్వారా ఆర్థికంగా బలహీన కుటుంబాలు ఏటా రూ.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు. చికిత్సల సంఖ్యపై పరిమితి లేదు, కానీ మొత్తం ఖర్చు వార్షిక రూ.5 లక్షల పరిమితిని మించకూడదు. కామన్ సర్వీస్ సెంటర్‌ల (జుజు) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాల కోసం కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ కార్డ్ అనే మంచి ఆరోగ్య బీమా పథకం తీసుకొచ్చింది. ఈ పథకం కింద అర్హత కలిగిన లబ్ధిదారులు ప్రతి సంవత్సరం రూ.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందుతారు. లిస్టెడ్ ప్రైవేట్ ఆసుపత్రులలో ఈ సౌకర్యం అందుబాటులో ఉంది. కానీ ఈ కార్డును సంవత్సరంలో ఎన్నిసార్లు ఉపయోగించవచ్చనే ప్రశ్న చాలా మందికి ఉంటుంది. ఒక సంవత్సరంలో రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్సను అనేకసార్లు పొందవచ్చా? అసలు రూల్స్ ఏం చెబుతున్నాయనే అంశాలను ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ పథకం కింద చికిత్సల సంఖ్యపై ఎటువంటి పరిమితి లేదు. చికిత్సలకు నిర్దిష్ట పరిమితి లేదు. లబ్ధిదారుడు ఒక సంవత్సరంలో తనకు అవసరమైనన్ని సార్లు కార్డును ఉపయోగించవచ్చు. కానీ ఈ ఖర్చుకు ఐదు లక్షల స్థిర పరిమితి ఉంది. వార్షిక ఖర్చును ఐదు లక్షల పరిమితిలోపు చేయవచ్చు. అంటే ఈ పథకం కింద ఐదు లక్షల పరిమితి వరకు అవసరమైనన్ని సార్లు చికిత్స తీసుకోవచ్చు ఆయుష్మాన్ కార్డు పొందడానికి, దరఖాస్తుదారు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ కి వెళ్లాలి. అక్కడ ఆపరేటర్ ముందుగా మీరు ఈ పథకానికి అర్హులో కాదో తనిఖీ చేస్తారు. మీరు ఈ పథకానికి అర్హులైతే, మీ పత్రాలు ధృవీకరించబడతాయి. ఆ తర్వాత దరఖాస్తు ప్రక్రియ పూర్తవుతుంది. దరఖాస్తు ఆమోదించబడిన తర్వాత లబ్ధిదారుడు కొంత సమయం లోపల తన కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ పథకం పేద, పేద కుటుంబాల కోసం ప్రత్యేకంగా రూపొందించారు. వ్యవస్థీకృత రంగంలో పనిచేసే వ్యక్తులు. క్రమం తప్పకుండా ఆదాయపు పన్ను చెల్లిస్తారు. జీతం పొందేవారు, ౖాఖీ తగ్గింపులు పొందుతారు. వారు ఈ పథకానికి అర్హులుగా పరిగణిస్తారు. జుూ×జ ప్రయోజనాలు పొందుతున్న వారికి, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారికి కూడా ఈ పథకం ప్రయోజనం లభించదు.

# 260 మందిని బలిగొన్న దుర్ఘటన మరవకముందే.. పెద్ద తప్పు చేసిన ఎయిర్ ఇండియా! భారీ జరిమానా విధించిన DGCA




ఎయిర్‌వర్థినెస్ పర్మిట్ లేకుండా ఎనిమిదిసార్లు ఎయిర్‌బస్ విమానాన్ని నడిపినందుకు ఎయిర్ ఇండియాకు రూ.1 కోటి జరిమానా విధించింది. ఈ లోపం వల్ల ప్రజల నమ్మకం తగ్గిపోయిందని, సంస్థాగత లోపాలు ఉన్నాయని ఱ+జూ పేర్కొంది. ఎయిర్ ఇండియా సంఘటనను అంగీకరిస్తూ, భద్రతా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. ఎయిర్‌బస్ విమానాన్ని ఎయిర్‌వర్థినెస్ పర్మిట్ లేకుండా ఎనిమిది సార్లు నడిపినందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఱ+జూ) ఎయిర్ ఇండియాకు 110,350 డాలర్ల (సుమారు రూ. 1 కోటి) జరిమానా విధించింది. ఈ లోపం వల్ల ఎయిర్‌లైన్‌పై ప్రజల నమ్మకం మరింతగా తగ్గిపోయిందని రహస్య ఉత్తర్వులో పేర్కొంది. నవంబర్ 24, 25 తేదీల్లో ఢిల్లీ, బెంగళూరు, ముంబై, హైదరాబాద్ మధ్య మల్టీ సెక్టార్లలో ప్రయాణికులతో నడిచిన ఎయిర్‌బస్ ూా320 కి ఈ జరిమానా విధించారు. విమానం భద్రత, సమ్మతి తనిఖీలను క్లియర్ చేసిన తర్వాత నియంత్రణ సంస్థ ద్వారాజ ఏటా జారీ అవుతుంది. 2025లో స్వచ్ఛందంగా నివేదించబడిన ఒక సంఘటనకు సంబంధించి ఆర్డర్ అందిందని ఎయిర్ ఇండియా అంగీకరిస్తోంది. అప్పటి నుండి గుర్తించిన అన్ని అంతరాలను సంతృప్తికరంగా పరిష్కరించారు, అధికార యంత్రాంగంతో పంచుకున్నారు. కార్యాచరణ సమగ్రత, భద్రత అత్యున్నత ప్రమాణాలను కొనసాగించడానికి ఎయిర్ ఇండియా తన నిబద్ధతతో ఉంది అని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. డిసెంబర్‌లో రాయిటర్స్ నివేదించిన ఈ సంఘటనపై ఎయిర్ ఇండియా అంతర్గత దర్యాప్తు వ్యవస్థాగత వైఫల్యాలను గుర్తించింది, ఎయిర్‌లైన్ సమ్మతి సంస్కృతిని బలోపేతం చేయవలసిన తక్షణ అవసరాన్ని గుర్తించింది. ఫిబ్రవరి 5న జారీ చేసిన గోప్యమైన జరిమానా ఉత్తర్వులో, భారత అధికారులు ఎయిర్ ఇండియా జజుూ కాంప్‌బెల్ విల్సన్‌కు ఈ ఎపిసోడ్ ప్రజల విశ్వాసాన్ని మరింత దెబ్బతీసిందని, సంస్థ భద్రతా సమ్మతిని ప్రతికూలంగా ప్రభావితం చేసిందని తెలిపారు. పైన పేర్కొన్న లోపాలకు ఎయిర్ ఇండియా తరపున జవాబుదారీ మేనేజర్ బాధ్యుడని అని విల్సన్‌ను ప్రస్తావిస్తూ జాయింట్ డైరెక్టర్ జనరల్ మనీష్ కుమార్ రాశారు. 30 రోజుల్లోపు రూ.1 కోటి డిపాజిట్ చేయాలని ఎయిర్‌లైన్‌ను ఆదేశించారు. గత ఏడాది జూన్‌లో అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే బోయింగ్ డ్రీమ్‌లైనర్ కూలిపోయి 260 మంది మరణించిన అత్యంత దారుణమైన విమానయాన విపత్తు తర్వాత ఎయిర్ ఇండియాపై తీవ్ర పరిశీలన జరిగిన నేపథ్యంలో నియంత్రణ సంస్థ చర్య తీసుకుంది. ఎయిర్‌బస్ సంఘటనపై ఎయిర్ ఇండియా దర్యాప్తు కూడా పైలట్లను పాక్షికంగా బాధ్యులుగా పేర్కొంది. ఎనిమిది విమానాలను నడిపిన వారు బయలుదేరే ముందు ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలను పాటించలేదని రాయిటర్స్ నివేదించింది.

# రైల్వే ప్రయాణికులకు గుడ్‌న్యూస్..! ఇక ముక్కు మూసుకోవాల్సిన పనిలేదు!




భారతీయ రైల్వే ప్రయాణీకులకు శుభవార్త. రైళ్లలోని పరిశుభ్రతపై ఉన్న ఫిర్యాదులను పరిష్కరించేందుకు, ముఖ్యంగా జనరల్ కోచ్‌లకు ప్రాధాన్యతనిస్తూ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ‘సంస్కరణ ప్రణాళిక 2026’ ప్రకటించారు. 52 వారాల సమగ్ర ప్రచారంలో భాగంగా, ప్రయాణంలో శుభ్రత,ఆధారిత పర్యవేక్షణ ద్వారా మెరుగైన పరిశుభ్రత ప్రమాణాలు అమలు చేయబడతాయి. భారతీయ రైల్వే తన లక్షలాది మంది ప్రయాణీకులకు కాస్త ఊపిరి పీల్చుకునే వార్త చెప్పింది. రైళ్లలో శుభ్రత విషయంలో చాలా మందికి కంప్లైయింట్లు ఉన్నాయి. చాలా సందర్భాల్లో ట్రైన్స్‌లో ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. కంపు భరిస్తూనే తప్పని పరిస్థితుల్లో ప్రజలు ప్రయాణం కొనసాగించాల్సి ఉంటుంది. అయితే జనరల్ బోగీల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. ఫస్ట్-క్లాస్, ూజ కోచ్‌లలో శుభ్రతతో పోల్చుకుంటే జనరల్ కంపార్ట్‌మెంట్‌లను పట్టించుకునే వారే ఉండదు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారబోతోంది. పరిశుభ్రత విషయంలో ఎటువంటి వివక్షత ఉండదని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. సామాన్యుల ప్రయాణాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేసే సంస్కరణ ప్రణాళిక 2026 కింద రైల్వేలు సిద్ధమయ్యాయి. శుభ్రత విషయంలో రైల్వేలు ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించాయి. దీని కింద వచ్చే ఏడాది లేదా 52 వారాలలో 52 ప్రధాన సంస్కరణలు అమలు చేయబడతాయి. ఈ ప్రచారం పరిశుభ్రత చొరవతో ప్రారంభమవుతుంది. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకారం రైలులోని ప్రతి కోచ్ ఇప్పుడు ప్రయాణంలో శుభ్రం చేయబడుతుంది. ముఖ్యంగా ఈ శుభ్రత డ్రైవ్‌లో జనరల్ కోచ్‌లకు ప్రాధాన్యత ఇవ్వబడింది. జనరల్ కోచ్‌లు రైలులోని మిగిలిన భాగాలకు లింక్ అయి ఉండవు. దీనివల్ల రైలు కదులుతున్నప్పుడు శుభ్రపరిచే సిబ్బంది వాటిని చేరుకోవడం కష్టమవుతుంది. ఈ సమస్యను తాజాగా పరిష్కరించారు. ఇప్పుడు స్టేషన్లలో స్టాప్‌ల సమయంలో శుభ్రపరిచే సిబ్బంది జనరల్ కోచ్‌లలోకి దిగి టాయిలెట్లు, డస్ట్‌బిన్‌లు, కోచ్‌లను పూర్తిగా శుభ్రపరిచేలా చూస్తారు. ప్రారంభంలో ప్రతి జోన్‌లో 4-5 రైళ్లను ఎంపిక చేశారు, ఆ తర్వాత క్రమంగా 80 రైళ్లలో అమలు చేయనున్నారు. శుభ్రపరిచే వ్యవస్థను మెరుగుపరచడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించబోతుంది రైల్వే శాఖ. శుభ్రపరిచిన తర్వాత కోచ్‌ల ఫోటోలు ఇప్పుడు నేరుగా కంట్రోల్ రూమ్‌కు పంపబడతాయి, అక్కడ ఆధారిత వ్యవస్థ ప్రమాణాల ప్రకారం శుభ్రపరచడం జరిగిందని ధృవీకరిస్తుంది. పరిశుభ్రతలో ఏవైనా లోపాలు కనిపిస్తే,



# జడల్ రాక ఆగస్టులో

కథానాయకుడు నాని 'ది ప్యారడైజ్' సినిమా వాయిదా పడింది. మార్చి 26న విడుదల కావాల్సిన ఈ చిత్రాన్ని.. ఆగస్టు 21న థియేటర్లలోకి తీసుకు రానున్నట్లు గురువారం అధికారికంగా ప్రకటించారు. 'దసరా' విజయం తర్వాత నాని - దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కలయిక నుంచి వస్తున్న కొత్త సినిమా ఇది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. కయాదు లోహర్ కథానాయిక. మోహన్‌బాబు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా హైదరాబాద్‌లో శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. నాని ఇందులో జడల్ అనే రా రస్టిక్ పాత్రలో మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో అలరించనున్నారు. ఇది ఎనిమిది భాషల్లో పాన్ వరల్డ్ స్థాయిలో తెరపైకి రానున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్, ఛాయాగ్రహణం: సీహెచ్ సాయి.



# ఎవర్నీ నిరుత్సాహపరచదు

"రెండు గంటల పాటు హాయిగా నవ్వించే సినిమా 'ఫంకీ'" అన్నారు హీరో విష్వక్ సేన్. ఆయన.. కయాదు లోహర్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని అనుదీప్ కేవీ తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రం ఈరోజు థియేటర్లలోకి రానున్న నేపథ్యంలో గురువారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విష్వక్ సేన్ మాట్లాడుతూ.. "స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి చూసి ఎంజాయ్ చేసే చిత్రమిది. రెండు గంటలు ఎలా గడిచిపోయాయో తెలియనంతగా మీకిది వినోదాన్ని పంచుతుంది" అన్నారు. "ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. భీమ్స్ అద్భుతమైన సంగీతమందించారు" అన్నారు దర్శకుడు అనుదీప్. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ.. "సినీ నేపథ్యంలో జరిగే కథ ఇది. దర్శకుడికి, నిర్మాత కూతురికి మధ్య జరిగే సరదా కథగా ఉంటుంది. అసలెవర్నీ నిరుత్సాహపరచదు" అన్నారు. ఓ ఇంటర్వ్యూలో తన గురించి నటుడు, దర్శకుడు అర్జున్ చెప్పిన మాటలు విన్నాక మంచిగా అనిపించిందని, ఆయన తెరకెక్కించిన 'సీతాపయనం'తో పాటు ఇతర చిత్రాలన్నీ ప్రేక్షకుల ఆదరణని సొంతం చేసుకోవాలన్నారు విష్వక్‌సేన్.

# ఆ సినిమా కోసం నన్ను సంప్రదించలేదు

## - క్లారిటీ ఇచ్చిన హృతిక్



ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'డాన్ 3'. ఈ సినిమాను ప్రకటించినప్పుడు ఇందులో హీరోగా రణ్‌వీర్ సింగ్ నటిస్తున్నట్లు అధికారికంగా తెలిపారు. అయితే, ఈ ప్రాజెక్ట్ నుంచి రణ్‌వీర్ వైదొలగి.. ఆయన స్థానంలో హృతిక్ రోషన్ నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా వీటిపై హృతిక్ ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు."ఇలాంటి రూమర్స్ ఎవరో ఒకరు సరదాగా సృష్టిస్తారు. నన్ను అసలు ఆ టీమ్ సంప్రదించలేదు. అధికారిక ప్రకటన వచ్చే వరకూ సినిమాలకు సంబంధించిన విషయాలను షేర్ చేయకండి. మీడియాకు కూడా ఇది నా విజ్ఞప్తి" అని హృతిక్ పేర్కొన్నారు. దీంతో ఈ వార్తలకు ఫుల్‌స్టాప్ పడింది. బాలీవుడ్ అగ్ర హీరోలు అమితాబ్ బచ్చన్, షారుక్‌ఖాన్‌లకు 'డాన్' సిరీస్ సినిమాలు అద్భుతమైన విజయాన్ని అందించాయి. వాళ్లని స్టార్ హీరోలుగా ఓ మెట్టు ఎక్కించాయి. దీంతో దీని సీక్వెల్‌పై ఆసక్తి నెలకొంది. ఇక 'డాన్ 3'లో రణ్‌వీర్ సింగ్‌కు జోడిగా కియారా అద్వాణీ నటిస్తున్నారు.

# ఆ విషయంలో ఓ పోరాటమే చేశా!



"ముద్దు సన్నివేశాల విషయంలో ముందు నేనూ సందేహించా. కానీ మా చిత్రబృందం ఆ సన్నివేశాల్ని ఎంతో కవితాత్మకంగా, నిజాయతీగా తెరకెక్కిస్తుందనే విషయం నాకు ముందే అర్థమైంది. దాంతో ధైర్యంగా నటించేందుకు అంగీకారం తెలిపా" అన్నారు మానస వారణాసి. అచ్చమైన ఈ తెలుగమ్మాయి మిస్ ఇండియాగా అందాల కిరీటాన్ని సొంతం చేసుకుని, ఆ తర్వాత సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. 'దేవకీ నందన వాసుదేవ' సినిమాతో పరిచయమైన ఆమె... ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంలో నటించింది. సంతోశ్ శోభన్ కథానాయకుడిగా యు.వి కాన్సెప్ట్ పతాకంపై రూపొందిన చిత్రమిది. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా కథానాయిక మానస వారణాసి గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించింది.

"తొలి సినిమా తర్వాత మనసుకు నచ్చిన కథ చేయాలని ఎదురు చూస్తూ వచ్చా. ఓ చిన్న విరామం తర్వాత ఈ సినిమా ప్రయాణం మొదలైంది. ఇందులో మిత్ర అనే యువతిగా నేను కనిపిస్తా. తను సరదా అమ్మాయి, అనుకున్నది ఏదైనా సరే వెంటనే చేసేస్తుంది. కొత్తగా ఆలోచిస్తుంది. నేటి యువతరం చాలా తెలివిగా ఆలోచిస్తున్నారు. ఏది సరైందో, ఏది కాదో ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. వాళ్ల జీవితాలకు అద్దం పట్టేలా ఉంటుంది. యువతరంతోపాటు, కుటుంబ ప్రేక్షకులకూ నచ్చేలా ఉంటుందీ చిత్రం".

"ఇదొక విభిన్నమైన ప్రేమకథ, ఇందులో రెండు ముద్దు సన్నివేశాలు ఉంటాయని దర్శకనిర్మాతలు ముందే స్పష్టంగా చెప్పారు. కథ విన్నాక అందులో వాస్తవికత, చిత్రబృందంలో నిజాయతీ నాకు బాగా నచ్చింది. సెట్‌లో సౌకర్యవంతమైన వాతావరణాన్ని సృష్టించి ఆ సన్నివేశాల్ని కవితాత్మకంగా తెరకెక్కించారు. ఎక్కడా అసౌకర్యంగా అనిపించలేదు. తెరపైనా ఆ సన్నివేశాలు అందంగా ఉంటాయే తప్ప, అసభ్యంగా అనిపించవు. ట్రైలర్ విడుదలైన తర్వాత మాత్రం చాలా అభిప్రాయాలు వినిపించాయి (నవ్వుతూ). ఇలా ఎలా చేయగలిగావ్ అంటూ ఇంట్లోవాళ్లు కొంచెం అసంతృప్తిగానే మాట్లాడారు. కానీ ఆ తర్వాత వాళ్లే ఈ రంగం గురించి అర్థం చేసుకుని ప్రోత్సహించారు. స్నేహితులు, బంధువులు ఆ విషయంలో నాకు అండగా నిలిచారు. కథానాయకుడు సంతోశ్ శోభన్‌కు సినిమా అంటే ఎంతో తపన. అది నాకూ ఎంతో ప్రోత్సాహకరంగా అనిపించింది".



"అందాల పోటీలకు సన్నద్ధమయ్యే సమయంలోనే మేకప్‌కీ, కెమెరాలకు అలవాటు పడిపోతాం. ఆ వెంటనే సినిమా రంగంవైపు ఆకర్షితులవుతాం. అయితే అందాల పోటీల్లో పాల్గొన్నవాళ్లంతా సినిమా రంగానికే రారు. బయట రకరకాల వృత్తుల్లో స్థిరపడినవాళ్లూ ఉన్నారు. మిస్ వరల్డ్ పోటీల నుంచి వచ్చాక నాకు సినిమాపై ఆసక్తి పెరిగింది. ఆ విషయం చెప్పినప్పుడు ఇంట్లోవాళ్లు భయపడ్డారు. తెలుగు కుటుంబాలే కాదు, మధ్య తరగతి కుటుంబాలన్నీ కూడా తమకు తెలియని సినీ రంగంలోకి తమ అమ్మాయి వెళుతోందంటే భయపడతారు. నా విషయంలోనూ అదే జరిగింది. కానీ ఆ విషయంలో నేను చాలా పోరాటమే చేశా. కొన్నాళ్లు ఉద్యోగం చేసి, ఆర్థికంగా నిలదొక్కుకుని, ఆ తర్వాత కుటుంబ సభ్యులకు నమ్మకం కలిగించి పరిశ్రమలోకి వచ్చా. తెలుగమ్మాయిలు మరింత ధైర్యంగా చిత్ర పరిశ్రమలోకి రావాలి. తదుపరి చిత్రాల కోసం తెలుగులో కొత్త కథలు వింటున్నా. ఇటీవలే ఓ తమిళ సినిమాలో నటించేందుకు ఒప్పుకున్నా".

# 'భలే భలే...'

## తర్వాత ఆ స్థాయి నవ్వులు

"నేను ఇదివరకు చేసిన 'భలే భలే మగాడివోయ్' తర్వాత మళ్లీ నన్ను అంతగా నవ్వించిన సినిమా ఇది. కథ వింటున్నప్పుడే ఎంతగానో ఆస్వాదించా" అన్నారు లావణ్య త్రిపాఠి. ఆమె, మలయాళ నటుడు దేవ్‌మోహన్ జంటగా నటించిన చిత్రం 'సతీ లీలావతి'. తాతినేని సత్య దర్శకత్వం వహించారు. నాగమోహన్ నిర్మాత. ఈ చిత్రం మార్చి 6న రానుంది. విడుదల తేదీ ప్రకటన కోసం ఇటీవల హైదరాబాద్‌లో చిత్రబృందం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసింది. లావణ్య మాట్లాడుతూ "ఈ సినిమా నాకు చిత్ర పరిశ్రమకు పునరాగమనంలా అనిపిస్తోంది. ఒకవైపు తల్లి బాధ్యతల్ని, మరోవైపు వృత్తి పరమైన బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నా. అంతా కొత్తగా ఉంది. ఈ సినిమా మొదలైనప్పుడు నేను గర్భవతిగా ఉన్నా. నా కెరీర్‌లో ఎక్కువ కష్టంగా, ఎక్కువ సులభంగా అనిపించిన సినిమా ఇదే. దేవ్ మోహన్, సప్తగిరి చాలా బాగా నటించారు. అందరి ఆదరణ దక్కుతుందని ఆశిస్తున్నా" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా ఇది. అయితే కమల్‌హాసన్ 'సతీ లీలావతి'తో మాత్రం నా సినిమాని పోల్చను" అన్నారు.



# మీ స్టాఫ్ అందరినీ హత్య చేస్తా: బాలీవుడ్ ప్రముఖులకు బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు



బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్, దర్శకుడు రోహిత్ శెట్టిలకు మరోసారి బెదిరింపులు రావడం కలకలం సృష్టిస్తోంది. తాను లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన హ్యారీ బాక్సర్‌గా పరిచయం చేసుకున్న ఓ వ్యక్తి వీరిద్దరికీ వాట్సప్‌లో వాయిస్ నోట్ పంపాడు. తన డిమాండ్‌లను అంగీకరించకపోతే మీ సిబ్బంది అందరినీ హత్య చేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. ప్రస్తుతం ఈ విషయం బీటౌన్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ ఆడియో బాలీవుడ్‌లోని ప్రముఖులందరినీ ఉద్దేశించి పంపుతున్నట్లు చెప్పిన ఆ వ్యక్తి రణ్‌వీర్ సింగ్ పేరును ప్రత్యేకంగా పేర్కొన్నారు. "మీరు మునుపటిలా ఉండకపోతే ఏడు తరాలు గుర్తుపెట్టుకునేలా మేం వ్యవహరించాల్సి ఉంటుంది. మీరు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశారు. భద్రత కట్టుదిట్టం చేసుకున్నారు. ఇవన్నీ మేం గమనిస్తూనే ఉన్నాం. మీ మేనేజర్ దగ్గర నుంచి మీ వద్ద పనిచేసే వ్యక్తిగత సిబ్బంది వరకూ అందరి వివరాలు మాకు తెలుసు. వారు ఎప్పుడు మీ దగ్గరకు వస్తారు.. పని పూర్తిచేసుకొని ఇంటికెప్పుడు వెళ్తారు.. వారి కుటుంబాలతో ఎక్కడ నివసిస్తున్నారు..అన్నీ మాకు తెలుసు. మా టార్గెట్ వాళ్లే. వాళ్లకు ఏం జరగకముందే మీరు మారండి" అని ఆ ఆడియోలో ఉన్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది.ఇటీవల కూడా రణ్‌వీర్‌కు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. వాట్సప్ వాయిస్ నోట్ ద్వారా ఓ దుండగుడు ఆయన్ను బెదిరించి రూ.కోట్లు డిమాండ్ చేశాడు. దీంతో రణ్‌వీర్ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆయన వ్యక్తిగత రక్షణ సిబ్బందిని కూడా పెంచారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com